## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం






JANASAMUDRAM.COM

సంపుటి:05 | సంచిక:07 | శుక్రవారం ఆగస్ట్ 14, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# మైనార్టీ రిజర్వేషన్లు కల్పించిన ఘనత కాంగ్రెస్‌దే

## కొందరు 4శాతం రిజర్వేషన్లపై కోర్టు మెట్లెక్కారు






### ఇంటింటికీ వెల్లి ఓట్ల గల్లంతును పరిశీలించండి

### మైనార్టీల ప్రతిభా సదస్సులో సిఎం రేవంత్ రెడ్డి

ముస్లిం మైనారిటీ రిజర్వేషన్లు అడ్డుకునేందుకు కొన్ని రాజకీయ పార్టీలు ప్రయత్నిస్తున్నాయని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. ముస్లింలకు కాంగ్రెస్ 4 శాతం రిజర్వేషన్లు కల్పించిందని, వీటిని అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. రిజర్వేషన్ల రద్దు కోసం అత్యున్నత న్యాయస్థానాల వరకూ వెళ్లారని ముఖ్యమంత్రి విమర్శించారు. అయినా చిత్తశుద్ధితో కాంగ్రెస్ అమలు చేసిందన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మైనారిటీల ప్రతిభా సదస్సుకు సీఎం రేవంత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు రంగాల్లో ప్రతిభ కనబరిచిన పలువురు మైనారిటీలకు అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మైనారిటీ రిజర్వేషన్లకు ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యతిరేకమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ, సోనియా గాంధీ నేతృత్వంలోనే మైనారిటీలకు సంక్షేమం అందుతోందని చెప్పారు. కాంగ్రెస్ అంటేనే సెక్యులర్ పార్టీ అని, హిందూ, ముస్లింలను రెండుకళ్లలా చూస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంపైనా ముఖ్యమంత్రి విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వం గ్రూప్-1 పరీక్షలను నిర్వహించలేకపోయిందని ఎద్దేవా చేశారు. ఓ ఆర్ఎంపీ డాక్టర్‌ను టీజీపీఎస్సీ సభ్యుడిగా నియమించారని సీఎం ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఉన్నంతకాలం దేశంలో సెక్యులర్ వర్గాలకు మనుగడ ఉంటుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హిందూ, ముస్లింలను రెండు కళ్లలా కాంగ్రెస్ చూస్తోందని చెప్పారు. నగరంలోని కొమురం భీమ్ ఆదివాసీ భవన్‌లో మైనారిటీస్ ఎక్సలెన్స్ సమ్మిట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు అజారుద్దీన్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్‌తో కలిసి సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్లను కాంగ్రెస్ ఇచ్చింది. వాటిని రద్దు చేయాలని కొందరు హైకోర్టు, సుప్రీంకోర్టును ఆశ్రయించారు. గుజరాత్‌లో మైనార్టీ రిజర్వేషన్లు రద్దు చేసి చూపాలని సవాల్ విసిరాం. లౌకిక వర్గాల కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పోరాడుతుంది. బాక్సింగ్ క్రీడాకారిణి నిఖత్ జరీన్‌కు గ్రూప్-1 ఉద్యోగం, రూ.3కోట్ల ప్రోత్సాహకం ఇచ్చాం. బీఆర్ఎస్ హయాంలో గ్రూప్-1 నియామకాల ఊసే లేదు. ఒకసారి నియామకాలు చేపట్టినా పల్లీ, బఠానీల్లా ప్రశ్నపత్రాలు అమ్మారు. మా ప్రభుత్వం వచ్చాక టీజీపీఎస్సీని ప్రక్షాళన చేశాం. అందులో విద్యావంతులను నియమించాం. టీజీపీఎస్సీ ద్వారా గ్రూప్-1 పోస్టులు భర్తీ చేశాం. గ్రూప్-1 రద్దు చేయాలని బీఆర్ఎస్ నేతలు సుప్రీంకోర్టు వరకు వెళ్లారు. అక్కడ మంచి న్యాయవాదిని పెట్టి వాదనలు వినిపించాం. తద్వారా నియామకాలు పూర్తిచేశాం. గ్రూప్ 2, 3, 4 పోస్టుల విషయంలోనూ కోర్టుల్లో పోరాడి ఉద్యోగాలు భర్తీ చేశాం'అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. యూపీఎస్సీ తరహాలో టీజీపీఎస్సీని బలోపేతం చేశామని ధీమా వ్యక్తం చేశారు. రిటైర్డ్ డీజీపీని టీజీపీఎస్సీ ఛైర్మన్‌గా నియమించామని చెప్పుకొచ్చారు. ఎంతో పారదర్శకంగా గ్రూప్-1 పరీక్షలు నిర్వహించామని తెలిపారు.

పేజి 2లో ▶

### రాజధానికి రాజమార్గం

## సీడ్ యాక్సెస్

**అమరావతి నిర్మాణంలో మొదటి మెట్టు**




- ఐదు కాన్సెప్టులతో అమరావతి అభివృద్ధి
- స్టీల్ బ్రిడ్జి, రోడ్డు ప్రారంభించిన సీఎం
- 2028 నాటికి పూర్తి స్థాయి రాజధాని
- ఏఐ, క్వాంటం కంప్యూటింగ్ వ్యాలీగా మార్పు
- 2047 నాటికి స్వర్ణాంధ్ర సాధనే లక్ష్యం
- రాయపూడిలో భవన సముదాయం పరిశీలన
- తిరంగా ర్యాలీలు నిర్వహించాలని పిలుపు

2లో..

# సదనంలో ఆరోపణల దుమారం!

## ఈవో, దేవదాయ శాఖ స్పందనపై భక్తుల ఎదురుచూపులు




- మేనేజర్ వ్యవహారంపై ఆలయ ఈవో ఎలాంటి చర్యలు తీసుకుంటారనే దాని పై సర్వత్రా ఉత్కంఠ.
- పవిత్ర పుణ్యక్షేత్రంలో ఇలాంటి అక్రమాలు జరుగుతున్నా ఈవో మౌనంపై విమర్శలు.
- దేవాదాయ శాఖ కమిషనర్ ఇప్పటికైనా స్పందించి క్షేత్రస్థాయి పరిశీలన చేయాలని భక్తుల డిమాండ్.

2లో





## దేవదాయ శాఖ స్పందించాలి.. అక్రమాలకు అడ్డుకట్ట వేయాలి!

# సంపాదకీయం

## జెన్‌జీ: కొత్త తరమా, పాత చట్రమా?

'జెన్ జీ' అన్నది ఇప్పుడు నూతన ఉత్సాహాన్ని గుర్తుకు తెచ్చే పదం. ఈ 'జెన్ జీ' తరానికి ఇప్పుడో హీరో వర్షిప్ ఏర్పడింది. ఈ తరం ముందు తరాల్లా కాదనీ; భిన్నమైన ఆలోచనలతో ప్రతిదాన్నీ ప్రశ్నించే తరమనీ అంతా చెప్పుకుంటున్నారు. ప్రతి ఉద్యమం ఏదో ఒక తాత్కాలిక లక్ష్యంతోనే మొదలవుతుంది. కానీ అది వదిలివెళ్లే పాదముద్రలు దీర్ఘకాలిక ప్రభావాన్ని చూపుతాయి. మన స్వాతంత్ర్యోద్యమం మొదలుకొని, చైనా సాంస్కృతిక విప్లవం దాకా ఎన్నో ఉద్యమాలు తాత్కాలిక విజయం కోసమే పని చేసినప్పటికీ, తదనంతరం ఆయా సమాజాల్లోని విలువలను ఎలా తలకిందులు చేశాయో చూశాం. ప్రతి ఉద్యమం తెచ్చే మార్పు ఆహ్వానించదగ్గదే. అయితే ఆ ఉద్యమం ప్రకటించిన భావనలు, విధానాలు, తీరుతెన్నులు... ప్రతి ఒక్కటీ సరైనదే అని మాత్రం చెప్పలేం. కార్పొరేట్ పరిభాషలో చెప్పాలంటే-- ప్రొడక్ట్ మంచిదే కావచ్చు, కానీ అది తయారు చేయడానికి వాడిన టెక్నాలజీ కలగజేసిన వాతావరణ కాలుష్యం, దాని పరిణామాలు కొంతకాలం తర్వాతే తెలుస్తాయి.

జెన్ జీ అన్నది నేటి యువతరానికి వాడుతున్న పర్యాయపదం. అంటే మానవ చరిత్రలో, పుట్టుకతోనే మొబైల్ ఫోన్స్, ఇంటర్నెట్, డిజిటల్ టెక్నాలజీని చూస్తూ వచ్చిన మొట్టమొదటి తరం. దీని ముందుతరం 'మిలీనియల్స్' (1981--96 మధ్యలో పుట్టినవాళ్లు). 'అనలాగ్', 'డిజిటల్' తరాన్ని ఒకేసారి చూస్తూ దానిని 'అడాప్ట్' చేసుకున్న మొదటి తరం ఈ మిలీనియల్స్. వీళ్లను సాధారణంగా 'అడాప్టబిలిటీ'కి ప్రతీకలుగా చూస్తారు. అంటే ఏ కొత్త మార్పుకైనా సులువుగా మారిపోతారు అని.

ఇంతకు ముందు కూడా యువతరాలు సమాజాన్ని ప్రశ్నించి ఉద్యమాలు చేసిన సందర్భాలెన్నో ఉన్నాయి. 'నవనిర్మాణ్ ఆందోళన్' అని గుజరాత్‌లో 1974లో హాస్టల్ మెస్ చార్జీలకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమం చివరకు అక్కడి ముఖ్యమంత్రి రాజీనామాకు దారితీసింది. తమాషాగా అదే రాజకీయ నాయకుడు చిమన్‌భాయ్ పటేల్ సొంత పార్టీని స్థాపించి (కిసాన్ మజ్దూర్ లోక్ పక్ష్) 1975 ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేశారు, ఆపై 1990లో మళ్లీ గుజరాత్ ముఖ్యమంత్రిగా తిరిగి వచ్చారు. అది వేరే సంగతి. తెలంగాణ ఉద్యమాన్ని దగ్గరుండి నడిపింది అప్పటి యువతరమైన విద్యార్థులే. రోహిత్ వేముల మరణాన్ని నిరసిస్తూ నడిచింది అప్పటి తరం విద్యార్థులే. ఇలా చరిత్ర చూస్తే, ప్రతి తరమూ తమ కాలంలో ఏవో ఉద్యమాలు చేసి సంచలనాలు సృష్టించినదే. ఆ యువత తర్వాత ఎదిగి మళ్లీ అవే సామాజిక దురాచారాలను వెంటవేసుకునే తరాల్లో కలిసిపోయింది. ఇది చరిత్ర చెప్పిన నిజం.

కాబట్టి ప్రస్తుతం 'జెన్ జీ'కి ఒక అసాధారణమైన హీరో వర్షిప్ కట్టబెట్టే ముందు ఆలోచించాల్సింది ఏమంటే-- ఈ తరం ఏ విలువలను ముందుకు తీసుకెళ్లగలుగుతుంది అన్నది. ఈ జెన్ జీ ఇంటికెళ్లాక మళ్లీ అదే 'ఎండోగమీ'లో పడిపోయి ఎవరి కులాల పిల్లలను వాళ్లు పెళ్లి చేసుకుని, తర్వాత ఆ కులాల్లోనే పిల్లల్ని కని, కంటిన్యూ చేయడమే జరుగుతుంది. ఇక్కడ సమస్య ఏమిటంటే-- 'జెన్ జీ' అనేది ఒక హోమోజీనస్ గుంపు కాదు. దీనికి ఒక ఐడెంటిటీని ఆపాదించలేం. ఇది నిర్ద్వంద్వంగా 'హెటిరోజీనస్ గ్రూప్' (విభిన్నతల సమూహం). ఈ ఉద్యమంలో సినిమా పాటలకు డాన్సులు వేస్తూ, చప్పట్లు కొడుతూ నాట్యాలు చేసే యువతను చూసినప్పుడు ఇది సమస్యపై తీవ్రంగా పోరాడే గుంపులా గాక, తమకుండే మూక బలాన్ని ఎంజాయ్ చేసే గుంపులా మాత్రమే కనిపించింది. ఆ వినోదం వాళ్లను ఒకటి చేసింది, వాళ్లంతా కలిసి ఒక సమస్యను ఎదుర్కొన్నారు. అది సంతోషదాయకమైన విషయం. కానీ ప్రతి ఉద్యమమూ ఒక దుఃఖ సన్నివేశం నుంచి పుడుతుంది. ఉద్యమ క్రమంలో ఆ భావావేశాన్ని వెనక్కు నెట్టివేయడం 'జెన్ జీ' ఏ కాదు, అది ఎవరు చేసినా అసంబద్ధమే.ఒక మూర్ఖత్వాన్ని

## ఎర్రకోట బాంబు పేలుడు

# అల్-ఖైదా పనే..!

మొదటిపేజీ తరువాయి

దేశ రాజధాని దిల్లీలోని ఎర్రకోట వద్ద గతేడాది నవంబరులో జరిగిన పేలుడుకు అల్-ఖైదా అనుబంధ సంస్థ కారణమని ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి ధ్రువీకరించింది. ఈ దాడితో 'అల్-ఖైదా ఇన్ ది ఇండియన్ సబ్‌కాంటినెంట్ 'కు సంబంధం ఉందని పేర్కొంది. ఈ మేరకు దీనిపై నివేదిక విడుదల చేసింది. ఎర్రకోట వద్ద పేలుడు ఘటనలో సుమారు 15 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే.

శిర్డీ సాయిపై దుష్ప్రచార వీడియోల వివాదం..

ఏక్యూఐఎస్ గతంలో చిన్న బృందంగా ఉండేదని.. ప్రస్తుతం ప్రాంతీయ ఉగ్రవాద సంస్థగా రూపాంతరం చెందుతోందని ఐరాస భద్రతా మండలి తన నివేదికలో తెలిపింది. అల్-ఖైదా, ఐసిస్ సంస్థలు రసాయన, జీవ ఆయుధాల తయారీపై చాలాకాలంగా ఆసక్తి చూపుతున్నాయని పేర్కొంది. భారతదేశ సరిహద్దుల్లో ఉన్న బంగ్లాదేశ్‌ను స్థావరం చేసుకొని, అక్కడ తమ ముఠాలను బలోపేతం చేయడానికి చాలా తీవ్రంగా ప్రయత్నిస్తోంది వెల్లడించింది.

## సమగ్ర ఏనుగు సంరక్షణ ప్రణాళిక

మొదటిపేజీ తరువాయి

విశాఖలో జరిగిన ప్రపంచ ఏనుగుల దినోత్సవం-2026 ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పాల్గొని ప్రసంగించారు. మానవ-ఏనుగు మధ్య ఘర్షణలు తీవ్రమైన సమస్యగా మారాయన్నారు. దీనికి తాత్కాలిక చర్యలకంటే శాస్త్రీయ పరిశోధన ఆధారిత సమగ్ర ప్రణాళిక అవసరమని తెలిపారు. ఏనుగుల సంరక్షణలో పురోగతి సాధించినప్పటికీ పంట నష్టం, ప్రాణనష్టం, అలాగే ఏనుగుల మృతి వంటి ఘటనలు పెరుగుతున్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం సమగ్ర ఏనుగు సంరక్షణ ప్రణాళికను రూపొందించిందని కేంద్ర మంత్రి వెల్లడించారు. శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞాన వినియోగాన్ని పెంపొందిస్తూ బందీ ఏనుగుల డీఎన్ఏ డేటాబేస్‌తో పాటు ఏనుగుల కదలికలను పర్యవేక్షించే 'గజ సూచన' యాప్‌ను వినియోగిస్తున్నామని తెలిపారు. ఘర్షణలను తగ్గించడంలో ఏనుగుల ప్రవర్తనపై అధ్యయనానికి ఈ యాప్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఏనుగుల మృతిని నివారించేందుకు రైల్వే శాఖతో సమన్వయంగా ప్రమాదకర ప్రాంతాల్లో అండర్‌పాస్‌లు, ఫెన్సింగ్, హెచ్చరిక వ్యవస్థలు ఏర్పాటు చేస్తున్నామని కేంద్ర మంత్రి తెలిపారు. విద్యుత్ లైన్ల కారణంగా జరిగే ప్రమాదాలను తగ్గించేందుకు కూడా అవసరమైన చర్యలు చేపడుతున్నామని అన్నారు. సిక్కిం, తమిళనాడు, ఉత్తరప్రదేశ్‌లో మూడు కొత్త ఏనుగు రిజర్వులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఘర్షణలకు ఒకే విధమైన పరిష్కారం ఉండదని, ప్రాంతాలవారీగా కారణాలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. తాత్కాలిక చర్యలకు పరిమితం కాకుండా ముందస్తు అంచనా ఆధారిత వ్యవస్థ అవసరమని చెప్పుకొచ్చారు. వైల్డ్‌లైఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా సేకరించిన డేటా ఆధారంగా ప్రమాద ప్రాంతాలను గుర్తిస్తున్నామని కేంద్ర మంత్రి అన్నారు. రాష్ట్రాల మధ్య అనుభవాలను పంచుకోవడం ద్వారా మరింత సమర్థవంతమైన పరిష్కారాలు సాధ్యమవుతాయన్నారు. ఏనుగుల సంరక్షణ, ఘర్షణల నివారణ కోసం రూ.500 కోట్ల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఈ నిధుల ద్వారా శాస్త్రీయ చర్యలను విస్తృత స్థాయిలో అమలు చేయవచ్చన్నారు. ఏనుగులు, ప్రజల ప్రాణాలు, జీవనోపాధి రక్షణ ప్రభుత్వాల బాధ్యత అని, కేంద్ర-రాష్ట్ర సమన్వయంతోనే దీర్ఘకాలిక పరిష్కారాలు సాధ్యమవుతాయని కేంద్ర పర్యావరణ సహాయక శాఖ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ పేర్కొన్నారు.

# ఉచిత కుట్టుమిషన్లు..

హైదరాబాద్: బీసీ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి స్వయం ఉపాధిని ప్రోత్సహించేందుకు ఉచిత కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమాన్ని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సచివాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజాపాలనలో బీసీ మహిళల స్వయం ఉపాధి, ఆర్థిక సాధికారతకు పెద్దపీట వేస్తున్నామని పొన్నం చెప్పారు.

బీసీ మహిళలకు 100 శాతం సబ్సిడీపై ఆటోమేటిక్ కుట్టుమిషన్లు అందిస్తామని.. వారిని కేవలం లబ్ధిదారులుగా కాకుండా స్వయం ఉపాధి పొందే మహిళా పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. రాష్ట్రంలోని 119 శాసనసభ నియోజకవర్గాల్లో ఒక్కో నియోజకవర్గానికి 1,000 చొప్పున మొత్తం 1,19,000 కుట్టు మిషన్లను పంపిణీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఒక్కో దాని విలువ రూ.12,000 కాగా, లబ్ధిదారులపై ఎలాంటి ఆర్థిక భారం లేకుండా 100 శాతం సబ్సిడీపై అందజేస్తామని చెప్పారు. ఆగస్టు 15 నుంచి సెప్టెంబర్ 15 వరకు అర్హులైన బీసీ మహిళల నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నట్లు మంత్రి వెల్లడించారు.

## తెలంగాణను దోచుకోవడంలో

# బిఆర్ఎస్‌తో పోటీ

తెలంగాణలో ప్రజల సొమ్ము దోచుకోవడంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పోటీ పడుతున్నాయని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు. బీఆర్ఎస్ పదేళ్ల అవినీతిని మించి కాంగ్రెస్ దోచుకోవాలని చూస్తోందని విమర్శించారు. ఈ రెండు పార్టీలు ఒకే నాణెలినికి ఇరువైపులా ఉన్నటువంటివని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా యూనిటీ మాల్ పేరుతో జరిగిన ఒప్పందంపై సమగ్ర విచారణ జరపాలని ఎంపీ డిమాండ్ చేశారు. కేంద్రం ఇచ్చిన రూ.202 కోట్లతో యూనిటీ మాల్ నిర్మించాలని నిర్ణయించారని ఎంపీ రఘునందర్ రావు అన్నారు. అందుకు తెలంగాణ ప్రభుత్వం ఆరు ఎకరాలకు పైగా భూమి ఇచ్చిందన్నారు. అయితే, ఈ ఒప్పందంలో అవినీతి జరిగిందన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన ఆరోపణలపై విచారణ జరగాలని ఎంపీ రఘునందన్ రావు స్పష్టం చేశారు.కాంగ్రెస్, బీఆర్ఎస్ పరస్పరం ఆరోపణలు చేసుకుంటూ ప్రజల దృష్టిని మళ్లిస్తున్నాయని రఘునందన్ రావు విమర్శించారు. వీళ్లిద్దరూ అవినీతిలో అన్నదమ్ములంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఈ సందర్భంగా తెలంగాణలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం రావాలని ప్రజలకు బీజేపీ విజ్ఞప్తి చేస్తోందన్నారు.

హైదరాబాద్‌లో

భూముల విలువ ఎకరాకు వందల కోట్లకు చేరిందని, ప్రజల ఆస్తులను విక్రయించే హక్కు ప్రభుత్వాలకు లేదని ఎంపీ తేల్చి చెప్పారు. ప్రజల ఆస్తులకు ప్రభుత్వాలు కస్టోడియన్లుగా ఉండాలని, అంతేకానీ యజమానులుగా వ్యవహరించొద్దని ఆయన పేర్కొన్నారు. కేటీఆర్ తప్పు చేస్తే విచారణ జరిగినప్పుడు, కాంగ్రెస్ తప్పు చేస్తే విచారణ ఎందుకు ఉండకూడదని ప్రశ్నించారు. 2018లో బీఆర్ఎస్ హయాంలో 10 ఎకరాల భూమిని ప్రైవేట్ సంస్థకు కేటాయించారని, దానిపైనా విచారణ జరగాలన్నారు. ఈ రెండు భూకేటాయింపు ఒప్పందాలపై సమదృష్టితో దర్యాప్తు జరపాలని రఘునందన్ డిమాండ్ చేశారు. యూనిటీ మాల్, గత బీఆర్ఎస్ భూకేటాయింపులపై కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ కోరుతూ కేంద్ర విజిలెన్స్ కమిషన్‌కు ఫిర్యాదు చేస్తున్నట్లు ఎంపీ చెప్పుకొచ్చారు. అలాగే, కాళేశ్వరం ప్రాజెక్టుపై డీపీఆర్ నుంచి చివరి చెల్లింపు వరకు సీబీఐ విచారణ జరపాలన్నారు. కేవలం మూడు బ్యారేజీలపై కాకుండా మొత్తం ప్రాజెక్టుపై దర్యాప్తు చేయాలన్నారు. కాళేశ్వరం మొత్తం ప్రాజెక్టుపై విచారణ జరిపించాలని కేంద్రానికి సీఎం రేవంత్ రెడ్డి లేఖ రాయాలని ఎంపీ సూచించారు. దానిపై కేంద్ర హోంమంత్రిని కలిసి దర్యాప్తు జరిగేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. మరోవైపు, రింగ్ రోడ్డు, ఫార్ములా-ఈ రేస్, కాళేశ్వరం అంశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం మాట మార్చిందని ఎంపీ మండిపడ్డారు.

# వివాదానికి ఇక ముగింపు పలకండి..

పరారీలో ఉన్న ప్రముఖ పారిశ్రామికవేత్త విజయ్ మాల్యా, బ్యాంకుల మధ్య ఆస్తుల వివాదానికి ఇక స్వస్తి పలకాలని బాంబే హైకోర్టు సూచించింది. దాదాపు పదేళ్లుగా కొనసాగుతున్న ఈ వ్యవహారాన్ని ఓ ముగింపునకు తీసుకురావాలని తెలిపింది. ఈ వివాదాన్ని ఇలాగే కొనసాగిస్తే దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడుతుందని పేర్కొంది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నేతృత్వంలోని బ్యాంకుల కన్సార్టియం తన ఆస్తులను వినియోగించుకునేందుకు ప్రత్యేక పీఎంఎల్ఏ కోర్టు ఇచ్చిన అనుమతిని తప్పుబడుతూ విజయ్ మాల్యా 2020లో సవాల్ చేసిన సంగతి తెలిసిందే. ఈ పిటిషన్‌ను జస్టిస్ మిలింద్ జాదవ్ విచారించారు. ఈడీ జప్తు చేసిన ఆస్తుల ప్రస్తుత పరిస్థితి, దర్యాప్తు పురోగతిపై వివరాలు ఇవ్వాలని ఆదేశించారు. ఇంకా దీనిని పట్టుకుని కూర్చోకుండా ముందుకు సాగాలని జడ్జి స్పష్టం చేశారు. ఇరుపక్షాలు కూర్చుని ఆచరణాత్మకమైన పరిష్కారం వైపు అడుగులు వేయాలని సూచించారు.

కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ కోసం పలు బ్యాంకుల నుంచి మాల్యా దాదాపు రూ.9,000 కోట్ల రుణం తీసుకున్నారు. ఆ రుణాలను చెల్లించకపోవడంతో ఆయనపై కేసులు నమోదయ్యాయి. 2016 మార్చిలో ఆయన భారత్ నుంచి విదేశాలకు పరారయ్యారు. దీంతో 2019లో ఆయన్ను "పరారైన ఆర్థిక నేరస్థుడి"(టబస్త్రఙఅజవ వఔశీఅశీఎఱఎ శీటటవఅనవతీ)గా ప్రకటించారు. చట్ట ప్రకారం మాల్యా ఆస్తులను జప్తు చేసి రుణాల రికవరీకి చర్యలు చేపట్టారు. దీంతో ఆయన హైకోర్టులో రెండు పిటిషన్లు దాఖలు చేశారు. పరారీలో ఉన్న ఆర్థిక నేరస్థుడిగా ప్రకటించడాన్ని, 2018 ఎఫ్ఈఓ చట్టం రాజ్యాంగ చెల్లుబాటును తన పిటిషన్లలో ప్రశ్నించారు. ఈ రెండు పిటిషన్లను విచారించాలంటే.. మాల్యా తొలుత భారత న్యాయవ్యవస్థ పరిధిలోకి రావాలని కోర్టు సూచించింది. అయితే, బ్రిటన్ కోర్టుల ఆంక్షల కారణంగా మాల్యా భారత్‌కు ఎప్పుడు వస్తారో చెప్పలేమని ఆయన తరపు న్యాయవాది తెలిపారు.

## సదనంలో ఆరోపణల దుమారం: ఈవో, దేవదాయ శాఖ స్పందనపై భక్తుల ఎదురుచూపులు.

మొదటిపేజీ తరువాయి

**మేనేజర్ వ్యవహారంపై ఆలయ ఈవో ఎలాంటి చర్యలు తీసుకుంటారనే దానిపై సర్వత్రా ఉత్కంఠ.**

**పవిత్ర పుణ్యక్షేత్రంలో ఇలాంటి అక్రమాలు జరుగుతున్నా ఈవో మౌనంపై విమర్శలు.**

**దేవదాయ శాఖ కమిషనర్ ఇప్పటికైనా స్పందించి క్షేత్రస్థాయి పరిశీలన చేయాలని భక్తుల డిమాండ్.**

**జన సముద్రం న్యూస్ /ఏలూరు జిల్లా ప్రతినిధి /ఆగస్టు 13 .**

ప్రముఖ క్షేత్రమైన ద్వారకాతిరుమల దేవస్థానం సదనంలో పద్మావతి కాంట్రాక్టర్ మేనేజర్ ప్రవరాఖ్యుడిపై వస్తున్న తీవ్ర ఆరోపణల ఉదంతం రోజురోజుకూ ముదురుతోంది. పవిత్రమైన దేవాలయంలో మహిళా సిబ్బంది పట్ల అనుచిత ప్రవర్తన, వ్యక్తిగత సేవల పేరుతో వేధింపులకు గురిచేస్తున్నారనే వార్తలు భక్తుల్లో తీవ్ర ఆగ్రహాన్ని తెప్పిస్తున్నాయి. ఈ నేపథ్యంలో దేవస్థాన బాధ్యులు, ఉన్నతాధికారుల స్పందనపై తీవ్ర చర్చ జరుగుతోంది.పవిత్ర దేవాలయంలో ఇటువంటి అక్రమాలు, అసాధారణ ఆటలు సాగుతున్నా ఆలయ ఈవో ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల భక్తులు తీవ్ర ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఆ మేనేజర్‌పై ఈవో ఏ విధమైన కఠిన చర్యలు తీసుకుంటారో అని సర్వత్రా వేచి చూస్తున్నారు.క్షేత్రస్థాయిలో జరుగుతున్న పరిణామాలను గమనించకుండా, అసలు ఆలయం వైపు కన్నెత్తి కూడా చూడని దేవదాయ శాఖ కమిషనర్ తీరుపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా దేవదాయ శాఖ కమిషనర్ జోక్యం చేసుకుని, ఆల్వార్ సదనం వ్యవహారాలపై పూర్తి స్థాయి విచారణకు ఆదేశించాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.పవిత్ర పుణ్యక్షేత్రం యొక్క పరువును బజారుకీడుస్తున్న ఇలాంటి ఘటనలపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, బాధ్యులపై ఎలాంటి చర్యలు తీసుకుంటారనేది వేచి చూడాల్సి ఉంది.

## రాజధానికి రాజమార్గం

# సీడ్ యాక్సెస్



మొదటిపేజీ తరువాయి

సీడ్ యాక్సెస్ రహదారి ప్రారంభంతో రాజధాని అమరావతికి రాజమార్గం ఏర్పడిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. రాష్ట్రాభివృద్ధిలో, అమరావతి నిర్మాణంలో ఇది మొదటి మెట్టు అని స్పష్టం చేశారు. ఉండవల్లి వద్ద అమరావతిని విజయవాడ, మంగళగిరి, గుంటూరులతో కలిపే ప్రధాన రహదారి సీడ్ యాక్సెస్ రోడ్డు ఈ-3తో పాటు బకింగ్ హామ్ కాలువపై నిర్మించిన స్టీల్ బ్రిడ్జిలను ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు.

**అమరావతి అభివృద్ధి ప్రణాళిక**

రాష్ట్రాభివృద్ధి విజన్‌కు అమరావతి నగర నిర్మాణం ముఖ్యాంశమని ముఖ్యమంత్రి తెలిపారు. తెలుగు జాతి గర్వపడేలా ఉమ్మడి రాష్ట్రంలో సైబరాబాద్ నిర్మాణం జరిగిందని గుర్తుచేశారు. రాజధాని నిర్మాణం కోసం ముందుకొచ్చి భూములు ఇచ్చిన రైతులందరికీ ధన్యవాదాలు తెలిపారు. రైతులది త్యాగం కాదని, అదొక స్ఫూర్తి అని పేర్కొన్నారు. రాజధానితో పాటు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలనూ సమతుల్యంగా అభివృద్ధి చేసేలా ప్రణాళికలు రూపొందించినట్లు చెప్పారు.

**ఐదు కాన్సెప్టులతో నిర్మాణం**

అమరావతి నగర నిర్మాణం నో పోల్స్, బ్లూ, గ్రీన్, గ్రీన్ ఎనర్జీ, క్వాంటం డీప్ టెక్ అనే ఐదు ముఖ్యమైన కాన్సెప్టులతో జరుగుతుందని సీఎం తెలిపారు. అమరావతిని ఏఐ, క్వాంటం కంప్యూటింగ్ వ్యాలీగా తీర్చిదిద్దుతామని, దేశంలోని టాప్ 5 నగరాల్లో ఒకటిగా నిలుపుతామని పేర్కొన్నారు. అమరావతి, మంగళగిరి-తాడేపల్లి, గుంటూరు, విజయవాడ కార్పొరేషన్లు రాజధాని పరిధిలోనే ఉంటాయని వివరించారు.

**కేంద్రానికి ధన్యవాదాలు**

190 కిలోమీటర్ల అవుటర్, 96 కిలోమీటర్ల ఇన్నర్ రింగురోడ్లను మంజూరు చేసిన కేంద్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలిపారు. 2028 నాటికి దేశం మెచ్చిన రాజధానిగా అమరావతిని ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ప్రారంభిస్తామని తెలిపారు. సింధూ నాగరికత తరహాలోనే నగరంలో సీడ్ యాక్సెస్ రహదారుల నిర్మాణం జరుగుతోందని చెప్పారు. రాజధాని ఆర్థిక రాజధానిగా ఎదగాల్సిన అవసరం ఉందన్నారు.

**స్వర్ణాంధ్ర సాధన సంకల్పం**

2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్రగా మార్చాలన్నది తమ సంకల్పమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజలంతా దేశాన్ని అగ్రస్థానంలో నిలబెట్టేలా ఆలోచనలు చేయాలని సూచించారు. ప్రతీ ఇల్లు, వాణిజ్య సంస్థ పైనా జాతీయ జెండా ఎగరాలని పిలుపునిచ్చారు. మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిల్లో తిరంగా ర్యాలీలను ప్రజా ఉద్యమంగా నిర్వహించాలని కోరారు.

**భవన సముదాయం పరిశీలన**

సభ అనంతరం రాయపూడి వద్ద నూతనంగా నిర్మించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల భవన సముదాయాన్ని మంత్రి పొంగూరు నారాయణ, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి ముఖ్యమంత్రి పరిశీలించారు. నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడానికి ప్రజలంతా తమ వంతు కృషి చేయాలని, రాజధాని నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు.

# మైనార్టీ రిజర్వేషన్లు కల్పించిన ఘనత కాంగ్రెస్‌దే

మొదటిపేజీ తరువాయి

అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన నిఖత్ జరీన్ కోసం నిబంధనలు పక్కనపెట్టి మరీ గ్రూప్-1 ఉద్యోగం ఇచ్చామని, అలాగే క్రికెటర్ సిరాజ్‌కు డీఎస్పీ ఉద్యోగం కల్పించామని సీఎం రేవంత్ గుర్తు చేశారు. మైనారిటీ యువత చదువుతో పాటు నైపుణ్యం సంపాదించాలని కోరారు. జర్మనీ, జపాన్ లాంటి దేశాల్లో ఎన్నో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు.

విద్యార్థుల్లో నైపుణ్యం పెంచేందుకు స్కిల్స్ యూనివర్సిటీ కూడా ఏర్పాటు చేశామని ఆయన పేర్కొన్నారు.

సందర్భంగా తాను అందరి సహకారంతోనే తెలంగాణ ముఖ్యమంత్రి స్థాయికి చేరుకున్నట్లు రేవంత్ చెప్పుకొచ్చారు. సర్ పేరుతో ఓట్లు తొలగించాలని కొందరు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. బెంగాల్‌లో గెలిచామని, ఇక తెలంగాణనే టార్గెట్ అని కొందరు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అక్కడ మమతా బెనర్జీ వదిలేశారేమో కానీ, ఇక్కడ కాంగ్రెస్ కార్యకర్తలు వదిలిపెట్టరని హెచ్చరించారు. 'గల్లీ గల్లీ తిరగండి, ఇంటింటికీ వెళ్లండి.. ప్రతీ ఒక్కరి ఓటును చెక్ చేయండి' అంటూ కార్యకర్తలకు సీఎం పిలుపునిచ్చారు. ప్రతీ ఒక్కరూ ఒక రేవంత్ రెడ్డిలాగా మారి ప్రజల ఓటు హక్కును కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

# వ్యవసాయ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే పోరాటాలు తప్పవు

**•బీకేఎంయూ జాతీయ కార్యవర్గ సభ్యుడు వెంకట్రాములు**

**ఎల్కతుర్తి ఆగస్టు 13(జనసముద్రం)**

శాసనసభ ఎన్నికల ముందు వ్యవసాయ కార్మికులకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ (బీకేఎంయూ) జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు డిమాండ్ చేశారు. హనుమకొండలో జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు మునిగాల బిక్షపతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద వ్యవసాయ కార్మికులు, ఉపాధి కూలీలకు సంవత్సరానికి రెండు విడతలుగా రూ.12 వేల చొప్పున వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చి 32 నెలలు గడిచినా ఇంతవరకు ఒక్క రూపాయి కూడా జమ చేయకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని వెంకట్రాములు విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత విస్మరిస్తున్నారని ఆరోపించారు.గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకంలో




కనీసం 20 రోజులు పని చేసిన కార్మికులను ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి అర్హులుగా ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 10 లక్షల మందికి పైగా వ్యవసాయ కార్మికులు దరఖాస్తులు చేసుకుని ప్రభుత్వం నుంచి సహాయం కోసం ఎదురుచూస్తున్నారని, వారికి నిరాశే మిగిలిందన్నారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఇతర బడుగు బలహీన వర్గాలకు చెందిన వ్యవసాయ కూలీలకు అన్యాయం చేయడమే ఇందిరమ్మ రాజ్యమా అని ఆయన ప్రశ్నించారు. ఆగస్టు 15 నుంచి కొత్తగా సామాజిక భద్రత పెన్షన్లు మంజూరు చేస్తామని ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని కూడా తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ప్రతి వ్యవసాయ కూలీకి 32 నెలలకు సంబంధించిన రూ.32 వేల బకాయిలను వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని కోరారు.చేయూత పెన్షన్‌ను కొంతమందికి మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకోకుండా 57 సంవత్సరాలు నిండిన అర్హులైన ప్రతి ఒక్కరికీ మంజూరు చేయాలని, పెన్షన్ మొత్తాన్ని రూ.4 వేలకు, వికలాంగుల పెన్షన్‌ను రూ.6 వేలకు పెంచి అమలు చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకుని నివసిస్తున్న గుడిసెవాసులందరికీ పట్టాలు ఇచ్చి, అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయకపోతే వ్యవసాయ కార్మికుల పోరాటాలను ఎదుర్కోవాల్సి వస్తుందని వెంకట్రాములు హెచ్చరించారు.సమావేశంలో జిల్లా అధ్యక్షుడు మునిగాల బిక్షపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రె లక్ష్మణ్, ఇల్లందుల రాములు, అలువాల రాజు, జేరిపోతుల శిరీష తదితరులు పాల్గొన్నారు.

# తిరంగా ర్యాలీలో పాల్గొన్న తల్లోజు ఆచారి.

**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.పిలుపు మేరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ఆమనగల్ మున్సిపాలిటీలోని బీజేపీ పార్టీ అధ్యక్షులు కర్నాటి విక్రమ్ రెడ్డి ఆధ్వర్యంలో చౌరస్తాలో తిరంగా ర్యాలీ నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి హాజరై తిరంగా ర్యాలీని ప్రారంభించారు. విద్యార్థులు,యువకులు, బీజేపీ నాయకులు, బీజేవైఎం నాయకులు, ఏబీవీపీ నాయకులు, ఆర్ఎస్ఎస్ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని చేతుల్లో మువ్వన్నెల జెండాలను పట్టుకుని దేశభక్తి నినాదాలతో ర్యాలీలో కదంతొక్కారు. ఈ సందర్భంగా తల్లోజు ఆచారి. మాట్లాడుతూ..

భారతదేశం ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన దేశంగా ఎదగాలనే సంకల్పంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం



త్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు.

మువ్వన్నెల జెండా మన దేశ గౌరవానికి, స్వాతంత్ర్యానికి, ఐక్యతకు ప్రతీక అని...ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తి భావాన్ని చాటాలని కోరారు.

ముఖ్యంగా యువత, విద్యార్థులు దేశ చరిత్ర, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, భారత రాజ్యాంగ విలువలను తెలుసుకుని జాతీయతా భావంతో ముందుకు సాగాలని సూచించారు.

దేశం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న సైనికులు, రైతులు, శాస్త్రవేత్తలు, యువతతో పాటు ప్రతి భారతీయుడి పాత్ర దేశ ప్రగతిలో కీలకమని అన్నారు. దేశ ఐక్యత, సమగ్రత, సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.

హర్ ఘర్ తిరంగా కార్యక్రమం కేవలం జాతీయ జెండాను ఎగురవేయడం మాత్రమే కాకుండా.. దేశం పట్ల మనకున్న గౌరవం, బాధ్యత, దేశభక్తిని వ్యక్తం చేసే గొప్ప కార్యక్రమమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఆమనగల్ మాజీ జెడ్పిటిసి కండే హరిప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోరటి నరసింహ, మాజీ చైర్మన్ రాంపాల్ నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, మాజీ కౌన్సిలర్ కృష్ణ యాదవ్, చెన్నకేశవులు, కృష్ణా నాయక్, బిజెపి పార్టీ సీనియర్ లీడర్ బండెల రామచంద్రారెడ్డి,పార్లమెంట్ బీజేవైఎం కో కన్వీనర్ రవి రాథోడ్, అసెంబ్లీ బీజేవైఎం ఇంచార్జ్ పద్మ అనిల్, మున్సిపాలిటీ బీజేవైఎం అధ్యక్షుడు గోరటి భరత్, కల్వకుర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ పద్మ ప్రశాంత్,బీసీ మోర్చా అధ్యక్షుడు బన్నె నరసింహ, ఆచరి మిత్రమండలి అధ్యక్షుడు మట్ట పరమేష్,నాటు శివ, సిరి శ్రీశైలం, లండన్ మల్లేష్, సుమన్ నాయక్, బాలు నాయక్, వెంకట్ నాయక్ .తదితరులు పాల్గొన్నారు.

# న్యూ బంజారా కాలనీలో 30 లక్షలతో సీసీ రోడ్డు పనులు

**మచ్చబొల్లారం,మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా 13 ఆగస్టు (జనసముద్రం న్యూస్):**

న్యూ బంజారా కాలనీలో రహదారుల సమస్యకు పరిష్కారం లభిస్తోంది. ఎన్నో రోజులుగా దెబ్బతిన్న రోడ్లతో ఇబ్బందులు పడుతున్న కాలనీ ప్రజల సమస్యను పరిష్కరించేందుకు 30 లక్షల విలువైన సీసీ రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి.

కాలనీలోని రోడ్ల సమస్యపై స్థానికులు మాజీ కార్పొరేటర్, డివిజన్ 190, 191 ఇన్‌చార్జ్ రాజ్ జెతేందర్ నాథ్ను కలిసి వినతిపత్రం అందించారు. స్పందించిన ఆయన కాలనీ వాసులతో కలిసి ఎంఎంసీ జోనల్ కమిషనర్‌ను కలిసి రోడ్డు పనులకు త్వరగా నిధులు మంజూరు చేయాలని కోరారు.



అధికారుల సహకారంతో ప్రస్తుతం పనులు ప్రారంభం కావడంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తాజా పనులు పూర్తయితే కాలనీలో సుమారు 80 శాతం సీసీ రోడ్డు పనులు పూర్తవుతాయని, మిగిలిన 20 శాతం పనులను కూడా త్వరలో పూర్తి చేయాల్సి ఉందని తెలిపారు.కార్యక్రమంలో న్యూ బంజారా కాలనీ ఆర్‌డబ్ల్యూఏ అధ్యక్షులు షమీమ్ ఖాన్, కార్యదర్శి జేఎస్ యాదవ్, ఉపాధ్యక్షులు సవానే, ఆర్‌డబ్ల్యూఏ సభ్యులు, కాలనీ వాసులు శ్రీకాంత్, ఆంద్రూ, కేఏ నాయర్, పార్మానిక్, జయంత్, గాయత్రి, ఆశీర్వాదం, వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.సీనియర్ కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి, లడ్డూ రెడ్డి, సర్వేష్ యాదవ్, వెంకటేష్, రామ్, నవీన్, చింటూ, సందీప్ రెడ్డి, దేవా తదితరులు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.కాలనీలో మిగిలిన రోడ్డు పనులను పూర్తి చేసి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తామని రాజ్ జెతేందర్ నాథ్ పేర్కొన్నారు.

# జీల్గుల శ్రీ శివాలయానికి నూతన ధర్మకర్తల మండలి

**•నియమ నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాలి: ఇన్‌స్పెక్టర్ నందనం కవిత**

**ఎల్కతుర్తి, ఆగస్టు 13(జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం జీల్గుల శ్రీ శివాలయం నూతనంగా ఎన్నికైన ధర్మకర్తల మండలి సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం గురువారం ఉదయం 10 గంటలకు నిర్వహించారు.దేవాదాయ, ధర్మాదాయ శాఖ వరంగల్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ శ్రీమతి నందనం కవిత ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.దేవాదాయ, ధర్మాదాయ శాఖ చట్టం 30/1987 ప్రకారం జారీ చేసిన నియమ నిబంధనలను అనుసరించి విధులు నిర్వహించాలని ఆమె నూతన ధర్మకర్తల మండలి సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.అనంతరం ధర్మకర్తల మండలి సభ్యుల



అభిప్రాయం మేరకు పదవులను ఎన్నుకున్నారు.చైర్మన్‌గా ముచ్చ బుచ్చిరెడ్డి ఎన్నికయ్యారు. ధర్మకర్తల మండలి సభ్యులుగా గూటం జోగిరెడ్డి, రావుల రమేష్, తంగెళ్ల ప్రవీణ్, లక్ష్మి, అయ్యగారు గోపిశర్మ కొనసాగనున్నారు.ఈ సందర్భంగా చైర్మన్ ముచ్చ బుచ్చిరెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు నూతన ధర్మకర్తల మండలి సమష్టిగా కృషి చేస్తుందని తెలిపారు.ఆలయ అభివృద్ధి కార్యక్రమాలకు భక్తులు, గ్రామస్తుల సహకారం తీసుకుంటామని



ప్రమాణ స్వీకారం చేపిస్తున్న ఇన్స్పెక్టర్ కవిత

పేర్కొన్నారు.ప్రమాణ స్వీకార కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఘణబోయిన సృజన రాజు యాదవ్ ఆలయ సిబ్బంది, భక్తులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, స్థానికులు పాల్గొన్నారు.

# రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయంలో శ్రావణమాస ఉత్సవాలు ప్రారంభం

**హనుమకొండ, ఆగస్టు 14(జనసముద్రం)**

చారిత్రక రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయంలో శ్రావణమాస ఉత్సవాలు శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి.గురువారం 5 గంటలకు మంగళవాయిద్య సేవతో ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. అనంతరం ఉతిష్ట గణపతికి నారికేళ జలాభిషేకం, రుద్రేశ్వర స్వామివారికి పాశుపత మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు.సిటీ పోలీస్ కమిషనర్ శ్రీమతి శ్వేత, ఐపీఎస్, ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించుకున్నారు.అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి శ్రావణమాసోత్సవ పూజలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు శ్రీమతి రావు పద్మ కూడా ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ శ్వేత మాట్లాడుతూ, ఇంత ప్రాచీనమైన చారిత్రక దేవాలయం ఈ ప్రాంతంలో ఉండటం ప్రజలకు గర్వకారణమన్నారు.శ్రావణమాసంలో అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం ఉన్నందున అన్ని దేవాలయాల వద్ద




అవసరమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు.ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డి. అనిల్ కుమార్, ప్రధానార్చకులు గంగు ఉపేంద్ర శర్మ, మణికంఠ అవధాని, ప్రణవ్, ఆలయ సిబ్బంది మధుకర్, రామకృష్ణ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

### శ్రావణమాసం విశిష్టత

శ్రావణమాసం అత్యంత పవిత్రమైన మాసంగా భక్తులు భావిస్తారు. ఈ మాసంలో వచ్చే సోమ, మంగళ, శుక్ర, శనివారాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంది. జంధ్యాల పౌర్ణమి, కృష్ణాష్టమి, పొలాల అమావాస్య, నాగ చతుర్థి, నాగపంచమి, పుత్రదా ఏకాదశి, దామోదర ద్వాదశి, వరాహ జయంతి తదితర పర్వదినాలు ఈ మాసంలో వస్తాయి.శ్రావణ సోమవారాల్లో శివభక్తులు ఉపవాస దీక్షలు చేపట్టి స్వామివారికి వివిధ రకాల అభిషేకాలు నిర్వహిస్తారు. శ్రావణ మంగళవారాల్లో మంగళగౌరీ వ్రతాన్ని మహిళలు భక్తిశ్రద్ధలతో ఆచరిస్తారు. పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.శ్రావణ పౌర్ణమి రోజున జంధ్యాల పౌర్ణమితో పాటు హయగ్రీవ జయంతిని కూడా నిర్వహిస్తారు.హయగ్రీవ స్వామిని పూజించడం ద్వారా ఏకాగ్రత, బుద్ధికుశలత, జ్ఞానం, విద్యాభివృద్ధి కలుగుతాయని భక్తుల విశ్వాసం.శ్రావణమాసంలో పూజలు, వ్రతాలు, ధర్మాచరణలను ఆచరించడం ద్వారా మనస్సుకు ప్రశాంతత చేకూరి, ఆధ్యాత్మిక చింతన పెంపొందుతుందని ఆలయ వర్గాలు పేర్కొన్నాయి.

# మాల్ లైఫ్‌స్టార్ ఆసుపత్రిలో విజయవంతంగా మోకాళ్ల శస్త్రచికిత్స



**•ఒకేసారి రెండు మోకాళ్ల మార్పిడి.. మరుసటి రోజే బాధితుడు నడక**

**చింతపల్లి, ఆగస్టు 13 (జన సముద్రం న్యూస్ ప్రతినిధి):**

చింతపల్లి మండలం గోడకొండ్ల మాల్ వెంకటేశ్వర నగర్‌లోని మాల్ లైఫ్‌స్టార్ ఆసుపత్రిలో అరుదైన మోకాళ్ల శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు. తీవ్రమైన మోకాళ్ల నొప్పులతో బాధపడుతున్న ఓ బాధితుడికి ప్రముఖ కీళ్ల మార్పిడి శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ రమేష్ ఆధ్వర్యంలోని వైద్య బృందం ఒకే విడతలో రెండు మోకాళ్ల మార్పిడి శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించింది.అత్యాధునిక వైద్య సాంకేతిక పరిజ్ఞానంతో నిర్వహించిన శస్త్రచికిత్స అనంతరం బాధితుడు వేగంగా కోలుకుని మరుసటి రోజే సొంతంగా నడవడం విశేషం. దీంతో బాధితుడి కుటుంబ సభ్యులు వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్లు పి. వినోద్ కుమార్, డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. మోకాళ్ల మార్పిడి వంటి శస్త్రచికిత్సల కోసం హైదరాబాద్‌కు వెళ్లాల్సిన అవసరం లేదని, కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను తక్కువ ఖర్చుతో మాల్ లైఫ్‌స్టార్ ఆసుపత్రిలోనే అందిస్తున్నామని తెలిపారు. పరిసర ప్రాంతాల ప్రజలు ఈ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# మేడిగడ్డ తండాలో త్రాగునీటి ఎద్దడి నివారణ కృషి

**•సర్పంచ్ రాజేశ్వరి మల్లేష్**



**జనసముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**

అమనగల్లు మండలంలోని మేడిగడ్డ తాండ గ్రామపంచాయతీలో ప్రస్తుత నీటి ఎద్దడి నివారణ కోసం కృషి చేయడం జరుగుతుందని సర్పంచ్ రాజేశ్వరి మల్లేష్, ఉప సర్పంచ్ విజయ్ రాథోడ్ లు అన్నారు. గురువారం మేడిగడ్డ తండాలో నూతనంగా బోరు డ్రిల్లింగ్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి. సహకారంతో ఎస్ డి ఎఫ్ నిధుల నుంచి రూ. 5 లక్షలతో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామన్నారు.ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చేయడమే తమ ముందున్న లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు మల్లేష్,దేవేందర్. జయందర్. కవిత మణిపాల్. సితి భాస్కర్.ప్రేమలత హన్మ. గ్రామస్తులు పరమేశ్వర్. పాండు. హరిలాల్.గంగా తదితరులు పాల్గొన్నారు

## గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాన్ని అమలు చేసే క్రమంలో జీవో నిబంధనలను సక్రమంగా పాటించకపోవడం వలన హైకోర్టు ఈరోజు స్టే విధించింది.

**జన సముద్రం న్యూస్ జగిత్యాల జిల్లా :-ఆగస్టు 13**

గత ప్రభుత్వ అసమర్థత వలన ఇలా జరగడం అత్యంత బాధాకరం...



కౌంటర్ ఫైల్ దాఖలు చేయకపోవడం వలన ఇలా జరిగిందని జీవన్ రెడ్డి విమర్శించడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్న...

హైకోర్టు అడ్వకేట్ జనరల్ తో మాట్లాడడం జరిగింది...

రాష్ట్ర కేబినెట్లో దీనిపై చర్చించి త్వరలోనే జీవో లో ఉన్న లోపాలను సవరించి ఈ పథకం అమలు అయ్యేలా చర్యలు తీసుకుంటాం....

గత ప్రభుత్వం చేసిన అప్పులకు ప్రతి నెల ఒకటో తారీఖున మేము వడ్డీలు కడుతూ కూడా గత ప్రభుత్వ పథకాలతో పాటు మేము ఇచ్చిన హామీలను అమలు చేసే ప్రతి సంక్షేమ పథకాన్ని అమలు చేస్తున్నాం...

కాంగ్రెస్ వచ్చింది కరువు వచ్చింది అని మాట్లాడడం బాధాకరం....

# జగిత్యాల కరీంనగర్ డైరీలో ఫుడ్ సేఫ్టీ తనిఖీలు

**జనసముద్రం న్యూస్ జగిత్యాల జిల్లా:-ఆగస్టు 13**



జగిత్యాల పట్టణంలోని కరీంనగర్ డైరీ లో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేయగా 600 ఐస్ క్రీములు ఏప్రిల్ మాసంలోని తేదీ తయారీ ఉండగా ఫ్రీజర్ సరిగా పనిచేయక ఐస్ క్రీములు ఫంగస్ తో పాటు మెల్ట్ కావటంతో డైరీ నిర్వాహకులను ప్రశ్నించగా వాటిని రిటర్న్ పంపుతున్నాము అని సమాధానం తెలిపారు. మళ్ళీ వాటిని ఇతర ఐస్ క్రీములతో కలిసే అవకాశం ఉన్నందున వాటిని స్వాధీనం చేయడం జరిగిందని ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష తెలిపారు.

# హుస్నాబాద్‌లో ఘనంగా తిరంగ ర్యాలీ!

**జన సముద్రం న్యూస్, కోహెడ ఆగస్టు 13:(కోహెడ ప్రసాదరావు)**

హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కమిటీ ఆధ్వర్యంలో గురువారం తిరంగా యాత్ర (త్రివర్ణ యాత్ర)నిర్వహించారు. పట్టణంలోని పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో కలిసి జాతీయ జెండా చేతపట్టుకొని హర్ ఘర్ తిరంగా యాత్రలో భాగంగా తిరంగా ర్యాలీ మున్సిపల్ ఆఫీస్ నుండి మల్లెచెట్టు చౌరస్తా వరకు దేశభక్తి గీతాలతో స్వతంత్ర పోరాట అమరవీరుల త్యాగాలను గుర్తుచేస్తూ, నినాదాలు చేస్తూ ఘనంగా నిర్వహించారు.

జాతీయ జెండాను ప్రతి ఇంటిపై ఎగురవేసి దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటాలనే సందేశంతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపుమేరకు అసెంబ్లీలోని బీజేపీ రాష్ట్ర, జిల్లా, మండల, పట్టణ నాయకులు, కార్యకర్తలు,



విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం మల్లెచెట్టు చౌరస్తాలో విద్యార్థిని, విద్యార్థులతో భారీ మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా దేశభక్తి నినాదాలతో పరిసర ప్రాంతాలు మార్మోగాయి. అనంతరం సామూహికంగా వందేమాతరం గీతాన్ని ఆలపించి, జనగణమనతో కార్యక్రమాన్ని ముగించారు.

దేశం కోసం ప్రాణత్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు, యువతలో జాతీయభావాన్ని పెంపొందించడమే తిరంగా యాత్ర ర్యాలీ ప్రధాన ఉద్దేశమని కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర, జిల్లా నాయకులు పేర్కొన్నారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసి దేశం ముందు, పార్టీ తర్వాత అనే భావనతో దేశభక్తిని ఊరూరా చాటాలని పిలుపునిచ్చారు.

జాతీయ జెండా మన గౌరవానికి ప్రతీక.. భారతీయులందరి ఐక్యతకు చిహ్నం. తిరంగా ర్యాలీ ద్వారా ప్రతి ఇంటిలో దేశభక్తి జ్యోతి వెలగాలి అని నాయకులు సందేశమిచ్చారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ అసెంబ్లీలోని బిజెపి రాష్ట్ర,జిల్లా, మండల, నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం.

**●ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ.. యూ యస్ పీ సీ**

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర ఆగస్టు 13,**

దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయ, విద్యారంగ, పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని.... సీ పీ ఎస్ విధానాన్ని రద్దు చేయడం, పీ ఆర్ సి అమలు చేయడం తదితర సమస్యల పరిష్కారం కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుఎస్పీసీ) రాష్ట్ర స్టీరింగ్ కమిటీ నాలుగు దశల పోరాట కార్యక్రమానికి పిలుపునిచ్చింది. మొదటి దశలో భాగంగా ఈనెల 7వ తేదీన అన్ని పాఠశాలల్లో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేయడం జరిగింది. రెండవ దశ పోరాట కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఎర్రుపాలెం మండల తహసిల్దార్ ద్వారా ముఖ్యమంత్రి గారికి మెమోరాండం సమర్పించడం జరిగింది.

అనంతరం యుఎస్పీసీ జిల్లా స్టీరింగ్ కమిటీ నాయకులు అను మోలు కోటేశ్వరరావు ముత్తయ్య మాట్లాడుతూ.... పిఆర్సి గడువు ముగిసి మూడు సంవత్సరాలైనా అమలు





చేయడం లేదని, గతంలో ఎన్నడూ లేనివిధంగా ఆరు డి ఎలు పెండింగ్లో ఉన్నాయని, ఉపాధ్యాయ ఉద్యోగుల, పెన్షనర్ల కోట్లాది రూపాయల బిల్లులు పెండింగ్లో ఉన్నాయని, కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపజేయడం లేదని, హెల్త్ కార్డులు సక్రమంగా అమలు చేయకపోవడం, ఆశాస్త్రీయంగా ఉన్న 25 జీవో సవరించాలని, పర్యవేక్షకు పోస్టులు భర్తీ చేయాలని, కేజీబీవీ, మోడల్, గురుకుల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని అనేకమార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడం లేదన్నారు.

ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉపాధ్యాయ ఉద్యోగ పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని, లేనియెడల ఈనెల 19వ తేదీన జిల్లా కేంద్రాల్లో ధర్నాలు, 29వ తేదీన హైదరాబాదులో మహా ధర్నా నిర్వహించనున్నామని, అప్పటికి సమస్యలు పరిష్కరించకపోతే సెప్టెంబర్ మొదటి వారంలో చలో అసెంబ్లీ కార్యక్రమం చేపడుతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో యు ఎస్ పి సి కంచర్ల శ్రీనివాసరావు నుంద్రు వెంకటేశ్వరరావు భూషణ్ రాజ్ నీలం సైదారావు టి వెంకటకృష్ణ నరాల సాంబశివరెడ్డిసుధాకర్ ఎన్ జ్యోతి ధనలక్ష్మి రత్నకుమారి నరసింహారావు ఉపేంద్ర సతీష్ రవికుమార్ సుబ్బరామరాజు బాలకృష్ణ నిరంజన్ పుల్లారావు జి శ్రీనివాస్ శంకర్ రామకృష్ణ మురళి రిటైర్ ఉపాధ్యాయులు నీలం అజయ్ కుమార్ బండారుపల్లి రాజారావు మురళి తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం, సౌకర్యాలు కల్పించాలి,

**●మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 12, 2026:**

ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు, పౌష్టికాహారం, శుద్ధమైన త్రాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య అన్నారు. గురువారం జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటుకు కేటాయించిన స్థలాన్ని సందర్శించి పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, తరగతి గదులు, భోజనశాల, వంటశాల, త్రాగునీటి వసతి, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల స్థాయికి అనుగుణంగా, వారికి సులభంగా అర్థమయ్యే రీతిలో పాఠ్యాంశాలను బోధించాలని, విద్యార్థులలో చదువుపై ఆసక్తిని పెంపొందించే విధంగా బోధనా పద్ధతులను అవలంబించాలని, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం, పోషకాహారంపై ప్రత్యేక దృష్టి సారించాలని, మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం సకాలంలో అందించాలని, విద్యార్థులకు అందించే ఆహారం విషయంలో శుభ్రత, నాణ్యత ప్రమాణాలు పాటించాలని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, పాఠశాల పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, పారిశుధ్య చర్యలను పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటులో భాగంగా బెల్లంపల్లి నియోజకవర్గానికి కేటాయించిన పాఠశాల నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. ప్రభుత్వం





ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ పాఠశాల నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టాలని తెలిపారు. మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలని, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. వివిధ ధ్రువపత్రాల కొరకు అందిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి నిర్ణీత గడువులోగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, అధికారులు విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సందర్శించి మండల పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని తెలిపారు.

అనంతరం కన్నెపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు సైకిళ్లు, కుట్టుమిషన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు మదాసి రమాదేవి బాల్య మిత్రురాలు ఎం.టి. రాజేశ్వరి సహకారంతో సుమారు 1 లక్ష 80 వేల రూపాయల విలువ గల సైకిళ్లు, కుట్టుమిషన్ విద్యార్థులకు అందించడం జరిగిందని తెలిపారు. బాలికల విద్యాభ్యాసానికి ఇటువంటి సహకారం అందించడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు, మధ్యాహ్న భోజనం నాణ్యత, పారిశుధ్య నిర్వహణ అంశాలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందిస్తూ వారి ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు. మండల తహసిల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాలను సందర్శించి ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ నిర్వహణను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

నెన్నెల మండలం నందులపల్లి గ్రామపంచాయతీని సందర్శించి గ్రామంలోని పారిశుధ్య నిర్వహణ, ఇటీవల కురిసిన వర్షాలతో ఏర్పడిన పరిస్థితులను పరిశీలించారు. గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక రూపకల్పన,గ్రామసభ అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమాలలో డివిజనల్ పంచాయతీ అధికారి సతీష్, మండల పంచాయతీ అధికారి శ్రీనివాస్, జిల్లా డి.సి.ఈ.బి. కార్యదర్శి పి.మహేశ్వరరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీరాములు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తిలో ప్రమాదకరంగా మారిన మురికి కాల్వ : ప్రాణనష్టం జరగకముందే చర్యలు తీసుకోవాలి

**●గతంలోనూ ఇదే ప్రాంతంలో ప్రమాదం.. అధికారులపై గ్రామస్థుల ఆగ్రహం**

**ఎల్కతుర్తి, ఆగస్టు 13:(జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని హైవే రోడ్డుపై గురువారం మధ్యాహ్నం ప్రమాదం తప్పింది.ఎల్కతుర్తి పోలీస్‌స్టేషన్‌కు సుమారు 200 గజాల దూరంలో వాసు మీ సేవా కేంద్రం సమీపంలోని మురికి కాల్వలోకి ఓ ద్విచక్రవాహనం అదుపుతప్పి పడిపోయింది.బైక్ అదుపుతప్పి కాల్వలో పడటంతో వాహనదారులు, స్థానికులు ఆందోళనకు గురయ్యారు.అదృష్టవశాత్తూ ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. ఇదే ప్రాంతంలో గతంలో కూడా ఓ ద్విచక్రవాహనం అదుపుతప్పి కాల్వలో పడిన ఘటన




జరిగిందని గ్రామస్థులు తెలిపారు.హైవే రోడ్డుకు ఆనుకుని ఉన్న మురికి కాల్వకు ఎలాంటి రక్షణ చర్యలు లేకపోవడంతో వాహనదారులకు ప్రమాదం పొంచి ఉందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాల్వపై అవసరమైన చోట బండలు ఏర్పాటు చేయడంతో పాటు, ప్రమాదకర ప్రాంతాల్లో కప్పులు ఏర్పాటు చేసి వాహనదారులకు రక్షణ కల్పించాలని కోరుతున్నారు.గ్రామ పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్‌తో పాటు సంబంధిత అధికారులు వెంటనే సమస్యను పరిశీలించి మురికి కాల్వకు రక్షణ ఏర్పాట్లు చేపట్టాలని ఎల్కతుర్తి గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.భవిష్యత్తులో ప్రాణనష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## 10% శాతానికి పార్సెల్ వేలం వేయబడును

**జన సముద్రం న్యూస్ సికింద్రాబాద్ 13 ఆగస్టు**

**రాణిగంజ్ డిపో నందు కార్గో పార్సిల్ సర్వీస్**



లో అన్ క్లైమ్ పార్సిల్ వాటి గడువు అప్ టు డేట్ 01.01.2026 నుండి 31.05.2026 తీసుకెళ్లని పార్సలను వేలం పాట ద్వారా వేలం వేయాలని రాణిగంజ్ డిపో మేనేజర్ రవీందర్ గారు ఒక ప్రకటనలో తెలియజేయడం అయినది తేదీ 14-08-2026 గురువారం నాడు మధ్యాహ్నం 14:00 నుండి సాయంత్రం17:00 రాణిగంజ్ డిపో ఆవరణలో వేలంపాట నిర్వహించడం జరుగుతుంది వేలంపాటలో కొన్ని వస్తువుల వివరాలు ఎలక్ట్రికల్, జర్నల్, ఆటోమొబైల్, మొదలగు వస్తువులు ఉన్నట్లు పేర్కొన్నారు కనుక ఆసక్తి ఉన్నవారు ఈ వేలంపాటలో పాల్గొని కోరడం జరిగినది

డిపో మేనేజర్.

## ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి : యూ పీ ఎస్ సి మండల కమిటీ.



**జన సముద్రం న్యూస్, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, ఆగస్టు 13.**

ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ యూ పీ ఎస్ సి పినపాక మండల కమిటీ ఆధ్వర్యంలో పినపాక మండల తహసీల్దార్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ 2023 జూలై నుండి పి ఆర్ సి ప్రకటించాలని, పెండింగ్ లో ఉన్న 6 డి ఏ లను వెంటనే విడుదల చేయాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే ఈనెల 29న నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పినపాక మండల యూ పీ ఎస్ సి నాయకులు రాంబాబు, బాబురావు, మంగతాయి , సిల్వియా, హరీష్, రామారావు, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, కోటయ్య, కృష్ణమూర్తి, రమేష్ పాల్గొన్నారు.

## పినపాకలో మండల స్థాయి వ్యాసరచన పోటీలు.

**జనసముద్రం న్యూస్, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, ఆగస్టు 13.**

పినపాకలో 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పినపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపీడీఓ, కంది చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో మండల స్థాయి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. "స్వాతంత్ర్య భారత శతాబ్దిలో నా పాత్ర, నా స్వప్నం" అనే అంశంపై



జరిగిన ఈ పోటీల్లో మండలంలోని వివిధ పాఠశాలల నుండి 8, 9, 10 తరగతుల విద్యార్థులు మొత్తం 95 మంది (తెలుగు-40, ఇంగ్లీష్-39, హిందీ-16) పాల్గొన్నారు. మూడు భాషల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేసి, ఆగస్టు 15న బహుమతులు అందజేయనున్నట్లు ప్రధానోపాధ్యాయులు డి. రామిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, న్యాయ నిర్ణేతలు పాల్గొన్నారు.

## అన్నాస్‌పల్లి, జమ్మలబాయి తండాలో అంగన్‌వాడీ కేంద్రాల పరిశీలన

**కడ్తాల్ న్యూస్ (ఆగస్ట్ 13)జనసముద్రం**

అన్మాస్‌పల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని, జమ్మలబాయి తండాలో పీఎం జన్మన్ పథకం కింద నిర్మాణంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని ఐసీడీఎస్ పీడీ శాంతిశ్రీ, సర్పంచ్ నేనావత్ శ్రీను, పంచాయతీరాజ్ ఏఈ, సీడీపీఓ శాంతిరేఖ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ హరిప్రియ, అంగన్‌వాడీ టీచర్ కాంచనమాల, గ్రామపంచాయతీ కార్యదర్శి కలిసి పరిశీలించారు.





ఈ సందర్భంగా ఐసీడీఎస్ పీడీ శాంతిశ్రీ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు నాణ్యమైన, పౌష్టికాహారం అందించాలని సూచించారు. కేంద్రాన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, చిన్నారులు కేంద్రానికి వచ్చేటప్పుడు, వెళ్లేటప్పుడు తగిన సహాయం అందించాలని తెలిపారు.వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఆహార పదార్థాలను సురక్షితంగా నిల్వ చేయాలని, వేడిగా ఉన్న ఆహార పదార్థాలను చిన్నారులకు దూరంగా ఉంచాలని అంగన్‌వాడీ టీచర్‌కు సూచించారు.అనంతరం జమ్మలబాయి తండాలో పీఎం జన్మన్ పథకం కింద మంజూరై నిర్మాణంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో తొందరగా పూర్తి చేయాలని సర్పంచ్ నేనావత్ శ్రీను, పంచాయతీరాజ్ ఏఈకి సూచించారు. అంగన్‌వాడీ కేంద్రానికి టాయిలెట్లను ప్రత్యేకంగా నిర్మించాలని తెలిపారు.

# ఎల్ నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు మళ్లాలి

- తక్కువ నీటితో సాగు చేసే ఆరుతడి పంటలు కూరగాయల సాగును ప్రోత్సహించాలి
- జిల్లా కలెక్టర్ అంకిత్
- అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇంటి లబ్ధి చేకూరేలా చర్యలు
- రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల సర్వేను వేగవంతం చేయాలి
- ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీరు అందించడమే లక్ష్యం
- విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని మెరుగుపరచాలి
- నెల రోజుల్లో తెలుగు ఇంగ్లీష్ గణితంలో స్పష్టమైన పురోగతి కనిపించాలి

**జనసముద్రం న్యూస్ ఆగస్ట్: 13 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి:**






ఉబ్బనపల్లి ప్రసాద్ సుజాతనగర్ మండలం సింగభూపాలెం వేపలగడ్డ గ్రామాల్లో జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం విస్తృతంగా పర్యటించి వివిధ అభివృద్ధి సంక్షేమ విద్యా కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు సింగభూపాలెం చెరువును సందర్శించిన కలెక్టర్ నీటి నిల్వ పరిస్థితులను పరిశీలించారు చెరువు పూర్తిస్థాయి నీటిమట్టం 19 అడుగులు కాగా ప్రస్తుతం 14.5 అడుగుల నీరు ఉన్నట్లు అధికారులు వివరించారు ఈ చెరువు ద్వారా సుమారు 2,200 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుందని తెలిపారు ఎల్ నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఉన్నందున అందుబాటులో ఉన్న నీటి వనరులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని కలెక్టర్ సూచించారు వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ ఆరుతడి పంటలను ప్రోత్సహించాలని పెసర కూరగాయల సాగు విస్తీర్ణాన్ని మరింత పెంచేలా రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు అనంతరం పాత అంజనాపురం గ్రామంలో రైతులు సాగు చేస్తున్న కూరగాయ పంటలు పెసర పత్తి పంటలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు కాకరకాయ సొరకాయ తదితర కూరగాయల సాగును పరిశీలించి రైతులతో నేరుగా మాట్లాడారు ఎల్ నినో ప్రభావం వర్షాభావ పరిస్థితులు వాటి ప్రభావం పంటల సాగుపై పడే అవకాశం తదితర అంశాలను రైతులకు వివరించారు వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వరి సాగు చేపట్టకుండా తక్కువ నీటితో సాగు చేయగల పెసర వంటి ఆరుతడి పంటలతో పాటు ఇతర ప్రత్యామ్నాయ పంటలను చేపట్టాలని సూచించారు సింగభూపాలెం గ్రామంలో సుమారు 600 ఎకరాల్లో కూరగాయలు 300 ఎకరాల్లో పెసర సాగు జరుగుతున్నట్లు అధికారులు వివరించారు ఈ సాగు విస్తీర్ణాన్ని మరింత పెంచేలా రైతులను ప్రోత్సహించాలని కలెక్టర్ ఆదేశించారు జిల్లాలో అందుబాటులో ఉన్న నీటి వనరులకు తాగునీటికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని తాగునీటి అవసరాలను కాపాడుతూ వున్న నీటిని పొదుపు చెయ్యాలన్నారు

అనంతరం సింగభూపాలెం గ్రామంలో మొదటి దశలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులతో పాటు రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం చేపడుతున్న సర్వేను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు మొదటి దశలో గ్రామానికి మొత్తం 32 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా 100 శాతం ఇండ్ల గ్రౌండింగ్ ప్రక్రియ పూర్తయిందని 11 ఇండ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని మిగిలినవి నిర్మాణ దశలో ఉన్నాయని అధికారులు తెలిపారు. నిర్మాణం పూర్తయిన లబ్ధిదారు మిరియాల అరుణ ఇంటిని పరిశీలించిన కలెక్టర్ లబ్ధిదారులతో మాట్లాడి ఇంటి నిర్మాణానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు అనంతరం రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల కోసం జరుగుతున్న సర్వేను పరిశీలించారు దరఖాస్తుదారులతో నేరుగా మాట్లాడి వారి యొక్క ఆర్థిక పరిస్థితి కుటుంబ పరిస్థితి గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు గ్రామంలో మొత్తం 220 దరఖాస్తులు అందగా ఇప్పటి వరకు 92 దరఖాస్తుల సర్వే పూర్తయిందని ఇందులో 61 పూరి గుడిసెలకు సంబంధించిన సర్వే పూర్తయిందని అధికారులు వివరించారు మొత్తం దరఖాస్తుల్లో 10 దరఖాస్తులు తిరస్కరణకు గురైనట్లు తెలిపారు. మిగిలిన దరఖాస్తుల సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు సర్వేలో పూర్తి పారదర్శకత పాటిస్తూ క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని అర్హత కలిగిన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ నిబంధనల మేరకు రెండో విడత ఇందిరమ్మ ఇంటి పథకం లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు అనంతరం సింగభూపాలెం గ్రామంలో మిషన్ భగీరథ పథకం కింద రూ 49 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సంప్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు ప్రస్తుతం గ్రామంలో సుమారు 60 శాతం మేర తాగునీటి సరఫరా జరుగుతోందని ప్రతి ఇంటికి 100 శాతం సురక్షితమైన తాగునీరు అందించేందుకు సంప్ నిర్మాణం చేపడుతున్నట్లు అధికారులు వివరించారు గ్రామంలో రోజుకు సుమారు 2 లక్షల లీటర్ల తాగునీరు అవసరమవుతుందని తెలిపారు ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీరు అందేలా అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు సంప్ నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని ప్రతి ఇంటికి తాగునీటి కనెక్షన్ అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లకు కూడా ముందస్తు ప్రణాళికతో తాగునీటి కనెక్షన్లు కల్పించాలని ఆదేశించారు అనంతరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ అంకిత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఆరో తరగతి గదిని సందర్శించి విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో అందుతున్న సదుపాయాలు బోధన తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థుల తెలుగు ఇంగ్లీష్ పఠన సామర్థ్యాలను స్వయంగా పరిశీలించారు విద్యార్థుల పఠన సామర్థ్యంపై అసంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్ విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధతో బోధన అందించాలని ఆదేశించారు తాను మరో నెల రోజుల్లో తిరిగి పాఠశాలను సందర్శిస్తానని అప్పటికి విద్యార్థులు తెలుగు ఇంగ్లీష్ గణితంలో స్పష్టమైన పురోగతి సాధించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు అనంతరం వేపలగడ్డ గ్రామంలోని మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే బాలుర పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు నిర్వహిస్తున్న క్రీడా పోటీలను పరిశీలించి విద్యార్థుల ఉత్సాహాన్ని అభినందించారు అనంతరం పాఠశాల వంటగదిని పరిశీలించి విద్యార్థులకు వడ్డించేందుకు సిద్ధంగా ఉన్న ఆహార నాణ్యతను స్వయంగా పరిశీలించారు ప్రతిరోజూ అవసరమయ్యే బియ్యం ఇతర సరుకుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన పరిశుభ్రమైన ఆహారాన్ని అందించాలని వంట సిబ్బందిని ఆదేశించారు. అనంతరం వసతి గృహ పరిసరాలు పరిశుభ్రత విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించి విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ అంకిత్ వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు ఉద్యానవన శాఖ అధికారి కిషోర్ బాబు తహసీల్దార్ కృష్ణ ప్రసాద్ వ్యవసాయ శాఖ ఏవోలు ఇరిగేషన్ శాఖ అధికారులు సంబంధిత శాఖల అధికారులు సర్వే బృందాల సిబ్బంది గ్రామస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ విద్యాసంస్థను బలోపేతం చేస్తున్నాం,

- తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 13, 2026:**







ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేస్తూ విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా అన్నారు. గురువారం హైదరాబాద్ లోని ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని ఠాగూర్ ఆడిటోరియంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి జిల్లా విద్యాధికారులు, మండల విద్యాధికారుల ఒక్కరోజు శిక్షణ కార్యక్రమానికి పాఠశాల విద్యాశాఖ సంచాలకులు నవీన్ నికోలస్, ఎస్ సి ఆర్ టి సంచాలకులు జి.రమేష్ , ఎ ఎస్ పి డి శ్రీహరి లతో పాటు విద్యార్థుల నమోదులో రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచిన మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాల గత విద్యా సంవత్సరం కంటే 10 శాతం విద్యార్థులను నమోదు చేయాలని లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందని, మంచిర్యాల జిల్లా 96.16 శాతంతో మొదటి స్థానంలో నిలిచిందని తెలిపారు. సమాజం దిశను మార్చే ప్రభావవంతమైన విద్యావ్యవస్థకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, తద్వారా క్షేత్రస్థాయి ఉపాధ్యాయుడు నుండి జిల్లా విద్యాధికారి వరకు అందరి సమన్వయంతో ప్రణాళికబద్ధంగా విద్య వ్యవస్థను పటిష్టం చేయడం జరుగుతుందని తెలిపారు.

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో విద్య వ్యవస్థ అభివృద్ధిలో అవలంబించిన విధానాలు, చేపట్టిన కార్యక్రమాలు, పాటించిన ప్రత్యేక వ్యూహాలు, నిర్వహించిన వినూత్న కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. మంచిర్యాల జిల్లాలోని ప్రజాప్రతినిధులతో విద్యా శాఖలో నిర్వహిస్తున్న కార్యక్రమాలపై ఒక రోజు అవగాహన కార్యక్రమం నిర్వహించడంతో ప్రభుత్వ విద్యా వ్యవస్థ పై విద్యార్థుల తల్లిదండ్రులలో నమ్మకం కలిగి మంచిర్యాల జిల్లాలో 4 వేల 9 మంది ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలలో చేరారని తెలిపారు. ప్రీ ప్రైమరీ పాఠశాలలు ప్రారంభించడం, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, ఆదర్శ పాఠశాలల బాలికల వసతి గృహాలలో మెరుగైన మౌలిక వసతుల కల్పనతో విద్యార్థుల చేరికలు అధికంగా జరిగాయని తెలిపారు. అంగన్వాడీ సిబ్బందితో సమన్వయం చేసుకోవడం వలన ప్రాథమిక పాఠశాలలు, ప్రీ ప్రైమరీ పాఠశాలలలో నమోదు పెరగడం, ప్రైవేట్ పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చేరిన సందర్భంలో యు - డైస్ లో విద్యార్థుల రికార్డు బదిలీ కొరకు చేపట్టిన ప్రత్యేక కార్యాచరణ, పాఠశాల, స్కూల్ కాంప్లెక్స్, మండలాల వారీగా లక్ష్యాన్ని, బాధ్యతలను కేటాయించి పర్యవేక్షించడంతో పాటు లోపాలను సరిదిద్దడం జరిగిందని తెలిపారు. ప్రాథమిక పాఠశాలలలో 5వ తరగతిలో ఉన్న విద్యార్థులను సమీప ఉన్నత పాఠశాలలను సందర్శించి అందుతున్న సౌకర్యాలు తెలుసుకునేలా ఏర్పాట్లు చేయడం జరిగిందని, ప్రతి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తన పాఠశాలలో 5వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులను స్వయంగా దగ్గరుండి సమీప ప్రాథమికోన్నత/ఉన్నత పాఠశాలలో చేర్పించేలా చర్యలు తీసుకున్నామని, ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తన పాఠశాలలో 7వ /8వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులను ఉన్నత పాఠశాలలలో చేర్పించేలా ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. 2025-26 లో అత్యధిక విద్యార్థుల నమోదు చేసిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులచే ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమంలో చర్చించడం, ప్రభుత్వ పాఠశాలలలో అమలవుతున్న కార్యక్రమాలు, అందుతున్న సౌకర్యాల పట్ల తల్లిదండ్రుల సమావేశంలో అవగాహన కల్పించడం వంటి చర్యల ద్వారా అత్యధిక విద్యార్థుల నమోదు సాధ్యమైందని వివరించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని 33 జిల్లాల జిల్లా విద్యాధికారులు, 630 మంది మండల విద్యాధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పెండింగ్ డిఎ లను వెంటనే విడుదల చేయాలి:-డిండి యూఎస్పిసి



**జనసముద్రం న్యూస్ ఆగస్టు 13: డిండి** ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యు ఎస్ పి సి) పిలుపు మేరకు నాలుగు దశల పోరాటంలో భాగంగా నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలో మండల ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో గురువారం భోజన విరామ సమయంలో స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో మెమోరండం సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఆ సంఘం మండలాధ్యక్షుడు గండమల్ల రామారావు మాట్లాడుతూ పిఆర్సి ని వెంటనే ప్రకటించి,పెండింగ్ డిఎ లను విడుదల చేసి,నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి,పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. ఉపాధ్యాయ సమస్యలన్నీ,విద్యార్థుల సమస్యల వలే కూడుకున్నవే అని గుర్తు చేశారు.తక్షణమే ఈ సమస్యలన్నీటిని పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పవన్,కోశాధికారి రాంబాబు,(ఎఫ్డబ్ల్యూఎఫ్) కన్వీనర్ ఖాజా రెహమతుల్లా,సీనియర్ నాయకులు తిరుపతయ్య,యాదయ్య, బుజ్జిరాని,షాహిన్, అనిత,పావని,తెరిసా,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరి ప్రాంతాల్లో కమిషనర్ పర్యటన

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ ఆగస్ట్ 13**



మల్కాజిగిరి: ప్రజలకు మెరుగైన పౌర సౌకర్యాలు అందించడమే లక్ష్యంగా మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ టి. వినయ్ కృష్ణారెడ్డి బుధవారం న్యూ మిర్జాల్‌గూడ, వేణాపాణి నగర్, యాదవ్ నగర్ ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు.

ఈ సందర్భంగా పారిశుద్ధ్యం, రహదారుల నిర్వహణ, చెత్త సేకరణ, రోడ్డు ఆక్రమణలు, సీ అండ్ డీ వ్యర్థాలు, మ్యాన్‌హోళ్ల పరిస్థితి, పట్టణ పచ్చదనం తదితర అంశాలను అధికారులతో కలిసి పరిశీలించారు. రోడ్లపై ఉన్న గుంతలను వెంటనే పూడ్చడంతో పాటు అవసరమైన ప్రాంతాల్లో బీటీ రోడ్డు ప్యాచ్‌వర్క్ చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

రోడ్లను ఆక్రమించి ఉన్న నిర్మాణాలు, అడ్డంకులను తొలగించాలని, సీ అండ్ డీ వ్యర్థాలు, పేరుకుపోయిన చెత్తను ఎప్పటికప్పుడు తొలగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆటో ద్వారా ఇంటింటి చెత్త సేకరణను మరింత బలోపేతం చేయాలని, మ్యాన్‌హోళ్లను రోడ్డు స్థాయికి పెంచి ప్రమాదాలు జరగకుండా చూడాలని ఆదేశించారు.

ఖాళీ ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ప్లాంటర్ బాక్స్‌లను పటిష్టంగా ఏర్పాటు చేసి, వాటి నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజలకు పరిశుభ్రమైన, సురక్షితమైన, మెరుగైన వాతావరణం కల్పించేలా అధికారులు సమన్వయంతో పనిచేసి సమస్యలను సకాలంలో పరిష్కరించాలని కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు.

ఈ పర్యటనలో ఎస్ఈ లక్ష్మణ్, డిప్యూటీ కమిషనర్ జాకియా సుల్తాన్, ఈఈ, డీఈ, ఏఈలు, ఏసీపీ శ్రీనివాస్, శానిటేషన్ సూపర్‌వైజర్ శ్రీనివాస్ తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు పుస్తకాల పంపిణీ,





**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 13:**

జైపూర్ మండలంలోని రామారావు పేట కు చెందిన నామాల వెంకన్న 14వ వర్ధంతి సందర్భంగా రామారావు పేట మాజీ సర్పంచ్ నామాల సత్యవతి-తిరుపతి, ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేశారు, ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ నామాల సత్యవతి-తిరుపతి, మాట్లాడుతూ మా తండ్రి నామాల వెంకన్న, మా నుండి దూరమై నేటికి 14 సంవత్సరాలు అవుతుందని, వారి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం ఏదో ఒక సేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు, వారు చూపిన అడుగుజాడల్లో నడిచి నలుగురికి అండగా ఉంటామని అన్నారు, ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# పాఠశాల విద్యార్థులకు యూనిఫాం పంపిణీ

**జనసముద్రం న్యూస్ కోహెడ ఆగస్టు 13: (కోహెడ ప్రసాదరావు)**



సిద్దిపేట జిల్లా కోహెడ మండలం తీగలకుంట పల్లి మండల పరిషత్ పాఠశాల విద్యార్థులకు గురువారం దుస్తులు పంపిణీ చేశారు. ఆగస్టు 15 కల్లా పాఠశాల విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ పంపిణీ చేయాలని జిల్లా అధికారుల ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ మ్యాకల స్వర్ణలత సురేందర్ రెడ్డి , పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ కె.శారద సమక్షంలో పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్స్ పంపిణీ చేశారు. విద్యార్థులకు పాఠశాల దుస్తులు పంపిణీ చేయడం పట్ల అటు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం కనబరుస్తున్నారు.

# దోమలతో విష జ్వరాలు వచ్చే అవకాశాలు ఉన్న గడ్డిని తొలగించని ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి ఖానాపూర్ నియోజకవర్గం ఇంచార్జి కండ్లే శ్రవణ్ కుమార్**









ఆగస్టు 13 మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని కవ్వాల గ్రామంలో గల రామ్ తండాలో ఉన్న ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడి నిర్లక్ష్యం వల్ల పాఠశాల మొత్తం పచ్చని గడ్డితో నిండి ఉంది దానితో విద్యార్థులు నానారకాలుగా ఇబ్బంది పడవలసి వస్తుంది అంత గడ్డి పెరిగినప్పటికీ ప్రధాన ఉపాధ్యాయుడు ఏం చేస్తున్నాడని గ్రామ ప్రజలు నిలదీస్తున్నారు ఇది వర్షాకాలం కావడంతో దోమలు కుట్టి విష జ్వరాలు వచ్చే అవకాశాలు ఉన్న అలాగే పిల్లలు పాఠశాల గ్రౌండ్లో ఆడుకునే సమయంలో పాములు తేళ్లు కుట్టి ఎవరికైనా ప్రాణ నష్టం జరిగితే దానికి బాధ్యత ఎవరు వహిస్తారని నష్టపోయేది ఎన్ని రోజులుగా పెంచుకున్న విద్యార్థుల తల్లిదండ్రులేనని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా ఉన్నతాధికారులు మంచిర్యాల జిల్లా కలెక్టర్ మరియు డీఈఓ మండల ఎంఈఓ మండల తహసిల్దార్ వెంటనే ప్రధానోపాధ్యాయుడిపై చర్యలు తీసుకొని పాఠశాలలో ఉన్న గడ్డిని తొలగించి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని గ్రామ ప్రజలు అధికారులను కోరుచున్నారు

# ఇంటింటికీ ప్రచారం కూటమి ప్రభుత్వం కు ఎంతో కీలకం:- ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, కారంపూడి, ఆగష్టు 13;**





ఇంటింటికీ తెలుగుదేశం ప్రచారం కూటమి పార్టీలకు ఎంతో కీలకమని, అందరూ ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సూచించారు. గురువారం మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథి గృహం నందు స్థానిక కూటమి పార్టీల శ్రేణులను సమావేశపరిచి, ఇంటింటికీ తెలుగుదేశం ప్రచార కార్యక్రమంపై సమీక్షించారు.ప్రతి గ్రామంలో ఇప్పటి వరకు జరిగిన ప్రచారం శైలిని అడిగి తెలుసుకున్నారు. నిర్ణిత సమయంలో ప్రచార కార్యక్రమాన్ని పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అందిస్తున్న సంక్షేమం, చేపట్టిన అభివృద్ధిని ప్రతి ఇంటికి వెళ్లి తెలియ చెప్పాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పంగులూరి అంజయ్య, ఎంపీపీ బొల్నేడి శ్రీనివాసరావు, మునుగొటి సత్యం, చప్పిడి రాము, కటికల బాలకృష్ణ, తండా మస్తాన్ జానీ, శేషగిరి రావు, కొదాటి ప్రభాకర్, పంగులూరి లక్కీ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేట గ్రామంలోని ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కుప్పకూలిన ఇల్లు పట్టించుకోని ప్రజాప్రతినిధులు అధికారులు

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 13**



ఎల్లారెడ్డిపేట మండలం
రాజన్నపేట గ్రామంలోని ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఏర్పుల నారాయణ ఇల్లు కుప్పకూలిన విషయం అందరికీ తెలిసినదే కానీ రాజన్నపేట గ్రామంలోని ప్రజా ప్రతినిధులు ఇప్పటివరకు ఇంటి వద్దకు వచ్చి చూసిన దాఖలాలు లేవు ప్రభుత్వానికి ఏర్పుల నారాయణ ఇల్లు కూలిపోయిన విషయం మరియు ఎమ్మార్వో గారికి ఇప్పటివరకు తెలవకుండా ఉండడం అనేది ఆశ్చర్యానికి గురిచేస్తుంది రాజన్నపేట గ్రామంలోని ప్రజాప్రతినిధులు గ్రామసభలు పెట్టిన సందర్భంలో ఏర్పుల నారాయణ ఎన్నో మార్లు మొరపెట్టుకున్న ఇల్లు ఇచ్చింది దాఖలాలు లేవు ఇటీవల కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటినుండి ఇప్పటివరకు ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న మరియు గ్రామ సభలో విన్నపించుకున్న ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎన్నోసార్లు మొరపెట్టుకున్న పట్టించుకోని దాగలలేవు ఉండడానికి ఇల్లు లేక గొల్లపల్లిలోని గత 18 నెలల నుండి గొల్లపల్లిలోని ఓ ఇంట్లో అద్దెకు ఉంటూ జీవనం కొనసాగిస్తున్నారు ఆయనకు ఇద్దరు కూతుర్లు ఒక కుమారుడు భార్య ఉన్నారు కానీ దొక్కాడని పరిస్థితిలో ఉన్నటువంటి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రివర్యులు రాజన్నపేట గ్రామ మరియు పాలకవర్గ సభ్యులు మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులకు చాలాసార్లు చెప్పడం జరిగింది

# హెచ్ ఐ వి/ ఎయిడ్స్ నియంత్రణలో యువత పాత్రే కీలకం

**లక్కిరెడ్డపల్లి, జనసముద్రం ఆగస్టు 13**





అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సహకారం తో ప్రజా చైతన్య సేవ సంఘం ఆధ్వర్యంలో ఏపీఎస్ ఎసిఎస్/ ఎన్ ఎ సి ఓ ఆదేశాల మేరకు లక్కిరెడ్డి పల్లె లోనీ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గురుకులం కళాశాల మరియు స్కూల్లో హెచ్ఐవి/ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ టి. విజయ గారు మాట్లాడుతూ యువత హెచ్ఐవి/ఎయిడ్స్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, హెచ్ఐవి వ్యాప్తి, నివారణ, హెచ్ఐవి పరీక్షలు మరియు చికిత్సా సేవలపై సరైన సమాచారాన్ని తెలుసుకోవాలని సూచించారు. యువతలో అవగాహన పెంచడం ద్వారా హెచ్ఐవి నియంత్రణలో గణనీయమైన ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. విద్యార్థులు ఆరోగ్యంపై బాధ్యతాయుతమైన అవగాహన కలిగి ఉండాలని, హెచ్ఐవి/ఎయిడ్స్ పై ఉన్న అపోహలను తొలగించి సమాజంలో సరైన సమాచారాన్ని వ్యాప్తి చేయడంలో యువత ముందుండాలని అన్నారు. హెచ్ఐవి/ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమాల్లో యువత చురుకుగా పాల్గొని, తమ కుటుంబాలు మరియు సమాజంలో కూడా సరైన సమాచారాన్ని చేరవేయాలని తెలిపారు.
పి సి ఎస్ ఎస్ ఔట్ రీచ్ వర్కర్ విజయలక్ష్మి గారు మాట్లాడుతూ హెచ్ఐవి కార్యక్రమంలో నిర్దేశించిన 95-95-99 లక్ష్యాల సాధనకు యువత మరియు ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని తెలిపారు.
హెచ్ఐవితో జీవిస్తున్న వారిని ముందుగా గుర్తించడం, హెచ్ఐవి నిర్ధారణ అయిన ప్రతి ఒక్కరినీ చికిత్సా సేవలకు అనుసంధానం చేయడం, చికిత్స పొందుతున్న వారిలో వైరల్ లోడ్‌ను నియంత్రణలో ఉంచడం ద్వారా 95-95-99 లక్ష్యాలను సాధించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇంటెన్సిఫైడ్ ఐ ఈ సి క్యాంపెనింగ్ 8 వారాలపాటు అనగా ఆగస్టు 12 నుంచి అక్టోబర్ 12 వరకు ఈ ప్రోగ్రాం జరుగుతుందని తెలియజేశారు
ఈ కార్యక్రమం లో ప్రజా చైతన్య సేవా సంఘం ఔట్ రీచ్ వర్కర్స్ విజయలక్ష్మి, నరసమ్మ గారు మరియు కళాశాల సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయవంతం చేసారు.

# సదనంలో ఆరోపణల దుమారం: ఈవో, దేవదాయ శాఖ స్పందనపై భక్తుల

- మేనేజర్ వ్యవహారంపై ఆలయ ఈవో ఎలాంటి చర్యలు తీసుకుంటారనే దానిపై సర్వత్రా ఉత్కంఠ.
- పవిత్ర పుణ్యక్షేత్రంలో ఇలాంటి అక్రమాలు జరుగుతున్నా ఈవో మౌనంపై విమర్శలు.
- దేవదాయ శాఖ కమిషనర్ ఇప్పటికైనా స్పందించి క్షేత్రస్థాయి పరిశీలన చేయాలని భక్తుల డిమాండ్.

**జన సముద్రం న్యూస్ /ఏలూరు జిల్లా ప్రతినిధి /ఆగస్టు 13 .**



ప్రముఖ క్షేత్రమైన ద్వారకాతిరుమల దేవస్థానం సదనంలో పద్మావతి కాంట్రాక్టర్ మేనేజర్ ప్రవరాఖ్యుడిపై వస్తున్న తీవ్ర ఆరోపణల ఉదంతం రోజురోజుకూ ముదురుతోంది. పవిత్రమైన దేవాలయంలో మహిళా సిబ్బంది పట్ల అనుచిత ప్రవర్తన, వ్యక్తిగత సేవల పేరుతో వేధింపులకు గురిచేస్తున్నారనే వార్తలు భక్తుల్లో తీవ్ర ఆగ్రహాన్ని తెప్పిస్తున్నాయి. ఈ నేపథ్యంలో దేవస్థాన బాధ్యులు, ఉన్నతాధికారుల స్పందనపై తీవ్ర చర్చ జరుగుతోంది.పవిత్ర దేవాలయంలో ఇటువంటి అక్రమాలు, అసాధారణ ఆటలు సాగుతున్నా ఆలయ ఈవో ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల భక్తులు తీవ్ర ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఆ మేనేజర్‌పై ఈవో ఏ విధమైన కఠిన చర్యలు తీసుకుంటారో అని సర్వత్రా వేచి చూస్తున్నారు.క్షేత్రస్థాయిలో జరుగుతున్న పరిణామాలను గమనించకుండా, అసలు ఆలయం వైపు కన్నెత్తి కూడా చూడని దేవదాయ శాఖ కమిషనర్ తీరుపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా దేవదాయ శాఖ కమిషనర్ జోక్యం చేసుకుని, ఆల్వార్ సదనం వ్యవహారాలపై పూర్తి స్థాయి విచారణకు ఆదేశించాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.పవిత్ర పుణ్యక్షేత్రం యొక్క పరువును బజారుకీడుస్తున్న ఇలాంటి ఘటనలపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, బాధ్యులపై ఎలాంటి చర్యలు తీసుకుంటారనేది వేచి చూడాల్సి ఉంది.

# అఖండ భారత సాధనే ప్రతి భారతీయుని లక్ష్యం కావాలి

**విశ్వహిందూ పరిషత్**

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఆగస్టు 13**



భారత దేశం వైభవం అఖండ భారతముగా ఉన్నప్పుడే జరిగింది అని గ్రామ వికాస ప్రముఖ్ వెంకటేశ్వర అన్నారు. ఈకార్యక్రమం విశ్వహిందూ పరిషత్ లక్కిరెడ్డి పల్లె మోడల్ కళాశాల లో నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమనికి ప్రిన్సిపాల్ అధ్యక్షత వహించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు దేశాన్ని కాపాడలన్నారు,దేశం బాగుంటే మనం బాగుంటామన్నారు.తర్వాత వెంకటేశ్వర మాట్లాడుతూ
భారత దేశం72లక్షల చదరపు కిలమీటర్ల విస్తీర్ణంలో వైభవంతో అలరారిందని ,కానీ మనలోని అనైక్యత,విదేశీ దురాక్రమణ వలన 31లక్షల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం కు కుంచిచక పోయిందని అన్నారు. చరకుడు, ఆర్యబట్ట,వరహి మిహూరుడు,ధన్వంతరి వంటి శాస్త్రజ్ఞులు పవిత్ర భారత దేశం ను పునీతం చేశారన్నారు ,శ్రీరాముడు,శ్రీకృష్ణుడు దేశాన్ని ఉత్తరం నుండి దక్షిణానికి,పడమర నుండి తూర్పుకు సమైక్యం చేశారన్నారు. గంగా,యమున, సింధు,బ్రహ్మపుత్ర, గోదావరి,కావేరి ,కృష్ణ నదులు దేశాన్ని సస్యశ్యామలం చేసి అమృత తుల్యమైన ఫలాలు అందిస్తున్నాయి అని అన్నారు కుంకుమ పువ్వు,కస్తూరి, ఇంగువ,హిమాలయ లవణాలు ప్రపంచంలో భారత దేశంలో మాత్రమే దొరుకుతాయని అన్నారు.
ఎస్ఎంసి ఛైర్మెన్ విశ్వనాథ మాట్లాడుతూ విద్యార్థులు అందరూ మహానుభావులను ఆదర్శంగా తీసుకుని చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు,
బీజేపీ కృష్ణయ్య మాట్లాడుతూ దేశం స్వతంత్రం గురించి,సమరయోధుల గురించి వివరించారు
పృధ్వీరాజ్ మాట్లాడుతూ దేశం అంటే యువత అని,యువత సన్మార్గంలో నడవాలన్నారు.
ఈకార్యక్రమంలో మోడల్ స్కూల్ ఛైర్మన్ యనమల విశ్వనాథ్ అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# పేదల పాలిట వరంగా సీఎం సహాయ నిధి





**మంత్రి మండి పల్లి రాయచోటిలో 48 మందికి రూ.40 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**

**రాయచోటి జనసముద్రం న్యూస్ ఆగస్టు 13**

రాయచోటి: తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి 48 మంది లబ్ధిదారులకు సుమారు రూ.40 లక్షలవిలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) చెక్కులను పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదల కష్టాలను తన కష్టాలుగా భావించి, ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తున్న లిముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సంక్షేమ పాలన కొనసాగుతోందని పేర్కొన్నారు. అనారోగ్యం, అత్యవసర వైద్య ఖర్చులతో ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి ఎంతో భరోసా కల్పిస్తోందన్నారు.

# ఘనంగా శ్రీ చౌడేశ్వరి దేవి,అమ్మవారి జయంతి వేడుకలు

**జనసముద్రం న్యూస్ అమడగూరు 13/08/2026**



విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించిన ఆలయ ధర్మకర్త పొట్ట పురుషోత్తం రెడ్డి అమడగూరు ఆగస్టు 12 ( యువతరం న్యూస్ )
మండల పరిధిలోని శ్రీ చాడేశ్వరి దేవి అమ్మవారి 820 స0 జయంతి వేడుకలు, ఘనంగా నిర్వహించారు,ఆలయ కమిటీ ధర్మకర్త పొట్టా పురుషోత్తమ రెడ్డి ఆధ్వర్యములో శ్రీ చౌడేశ్వరిదేవి,వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది ఈసందర్బంగా అమ్మవారిని ప్రత్యేకంగా వివిధ పుష్పాలతో అలంకరించి పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా అక్కడికి వచ్చినటువంటి భక్తదులకు తీర్థప్రసాదాలు అందజేశా అందులో భాగంగానే వివిధ గ్రామాల నుంచి వచ్చినటువంటి భక్తులకు గ్రామ ప్రజలకు విద్యార్థిని విద్యార్థులు అధికారులు నాయకులు కు భారీగా అన్న దానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది అమ్మ వారి కి వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు వచ్చి ముక్కులు తీర్చుకోని అనేక మంది భక్తాదులు అమ్మ వారి పూజలో పాల్గొన్నారు విచ్చేసిన భక్తాదులకు ఆలయ అర్చకులు అభిషేకాలు పంచామృత లు పంచి పెట్టారు ఈ కార్యక్రమంలో ఇండ్లూరి లక్ష్మీనారాయణ, ఆలయ కమిటీ సభ్యులు మాజీ ,సర్పంచ్ సురేందర్ రెడ్డి, డాక్టర్ సమరం వార్త రమణ వల్లి పి కిష్టప్ప ఈ రామప్ప మధు రెడ్డి రాతర రవి అక్కడికి వచ్చినటువంటి మండల వ్యాప్తంగా అమడగూరు, చీకిరేవులపల్లి, గుండువారిపల్లి,గ్రామాల నుండి మండల భక్తధులు భారీగా పాల్గొన్నారు

# లక్కవరపాడు--రాజుపేట--బోర్రంపేట రహదారి దుస్థితిపై చర్యలు తీసుకోవాలి

**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది ఆగస్టు 13**



పోలవరం జిల్లా రాజువొమ్మంగి మండలం బడదనాపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని లక్కవరపాడు నుంచి రాజుపేట మీదుగా అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం బోర్రంపేట గ్రామం వరకు ఉన్న రహదారి పూర్తిగా అధ్వానంగా మారింది. రహదారి మొత్తం గుంతలమయంగా మారడంతో కనీసం కాలినడకన వెళ్లేందుకు కూడా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.చిన్నపాటి వర్షం కురిసినా రహదారిపై గుంతల్లో నీరు చేరి ప్రయాణానికి మరింత ఆటంకంగా మారుతోందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అటవీశాఖ పరిధికి సంబంధించిన అంశాలతో ఈ రహదారి అభివృద్ధి పనులు పెండింగ్‌లో ఉన్నాయని, సమస్య పరిష్కారం కోసం పలుమార్లు అధికారులకు అర్జీలు అందించినప్పటికీ ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం లభించలేదని గ్రామపంచాయతీ ప్రజలు తెలిపారు.ఈ రహదారి ద్వారా అనేక గ్రామాల ప్రజలు రాకపోకలు సాగిస్తున్నందున, ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఐటీడీఏ పీవో, జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా స్పందించి సంబంధిత శాఖలతో సమన్వయం చేసి రహదారి నిర్మాణానికి అవసరమైన అనుమతులు, నిధులు మంజూరు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారకముందే రహదారి సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

# గౌతమ్ నగర్‌లో ఘనంగా ఫలహారాల బండి ఊరేగింపు

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ ఆగస్టు 13**



గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఫలహారాల బండి ఊరేగింపులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోతరాజుల విన్యాసాలు, డీజే మమతలు, డప్పు చప్పుళ్లు, శివసత్తుల పూనకాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.
రామాంజనేయ నగర్, జయగిరి లక్ష్మీనరసింహస్వామి నగర్ తదితర ప్రాంతాల్లో అమ్మవారి తొట్టి ఊరేగింపు వైభవంగా సాగింది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. దీంతో ఆయా ప్రాంతాల్లో పండుగ వాతావరణం నెలకొంది.

# కాంగ్రెస్‌తో సంబంధం లేనివారికి ప్రభుత్వంలో కీలక పదవులు: కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీతో సంబంధం లేని కొంతమంది నేడు ప్రభుత్వంలో కీలక పదవులు అనుభవిస్తుండటం బాధాకరమని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. తాను ప్రతిపక్షంలో ఉన్నా.. అధికారంలో ఉన్నా ప్రజల పక్షాన నిలబడతానని చెప్పారు. రవీంద్రభారతిలో కళాకారుడు ఏపూరి సోమన్న 25 ఏళ్ల పాటల ప్రస్థానంపై రూపొందించిన పుస్తకాన్ని రాజగోపాల్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు.
“గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తొలిసారిగా గళం విప్పింది నేనే. అందుకే అప్పటి సీఎం కేసీఆర్ లక్ష్యంగా చేసుకున్నారు. మునుగోడులో నన్ను ఓడించేందుకు 100 మంది ఎమ్మెల్యేలను రంగంలోకి దించారు. ఏపూరి సోమన్న లాంటి కళాకారులకు అండగా ఉంటా. నేను గెలిపించిన ఓ ఎమ్మెల్యే కులం కార్డు అడ్డుపెట్టుకుని అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారు. రాజకీయాలను మార్చే శక్తి నాకుంది.. నిజాయతీ కలిగిన వారు నా వెంట నిలిస్తే తమిళనాడు తరహాలో రాజకీయ మార్పు తీసుకురాగలం” అని కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు.

# ఏనుగుల దినోత్సవం పై విద్యార్థులు ర్యాలీ.


ఫైల్ నెంబర్1 ముత్తుకూరు

**నెల్లూరు, ఆగస్టు 13, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

నియోజకవర్గంలోని బ్రహ్మ దేవి గ్రామపంచాయతీ పరిధిలో కేఆర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు బుధవారం ప్రపంచ ఏనుగుల సంరక్షణ దినోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్కూల్ హెడ్మాస్టర్ పద్మావతి ఈ కార్యక్రమం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. పర్యావరణ సమతుల్యతకు ఏనుగులు ఎంతగానో దోహదపడుతున్నాయని హెడ్మాస్టర్ పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంరక్షణ చర్యలు తీసుకుంటున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ ఏడుకొండలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# లింగపాలెం మండలంలో జోరుగా అక్రమ మట్టి తవ్వకాలు?



**జన సముద్రం న్యూస్ చింతలపూడి వెంకట్ ఆగస్టు13**

ఏలూరు జిల్లా లింగపాలెం మండలంలో మట్టి తవ్వకాలు జోరుగా సాగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొన్నిచోట్ల నిబంధనలకు విరుద్ధంగా మట్టి తవ్వకాలు జరుగుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.మట్టి తవ్వకాలకు సంబంధిత అధికారుల అనుమతులు ఉన్నాయా?ఒకవేళ అనుమతులు ఉంటే, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగానే తవ్వకాలు జరుగుతున్నాయా?అనే ప్రశ్నలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి.జిల్లా అధికారులు మట్టి తవ్వకాలపై పరిశీలన జరిపి, అనుమతులు, నిబంధనల అమలుపై స్పష్టత ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు.

## మనుబోలులో పల్లె వీక్షణ క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారానికి కలెక్టర్ ఆదేశాలు

## శ్యామ్ స్టీల్ పరిశ్రమతో స్థానిక యువతకు ఉపాధి..

### బండేపల్లి ఆయకట్టుకు కండలేరు జలాలు మళ్లించాలి: ఎమ్మెల్యే సోమిరెడ్డి






**నెల్లూరు, ఆగస్టు 13, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**

ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు గ్రామస్థాయిలో సక్రమంగా అమలవుతున్నాయా? ప్రజలకు ప్రభుత్వ సేవలు పూర్తిస్థాయిలో అందుతున్నాయా? క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ఏమిటి? అనే అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించి, ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారం చూపే లక్ష్యంతో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆధ్వర్యంలో గురువారం మనుబోలు మండల కేంద్రంలో పల్లె వీక్షణ కార్యక్రమం నిర్వహించారు.

సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, జిల్లా అధికార యంత్రాంగం పాల్గొని గ్రామంలోని వివిధ ప్రభుత్వ సంస్థలు, అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పరిశీలించడంతో పాటు ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు గ్రామస్థాయిలోసక్రమంగా అమలవుతున్నాయో లేదో స్వయంగా పర్యవేక్షించడమే పల్లె వీక్షణ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు. ఇందులో భాగంగా పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, సబ్ సెంటర్లు, ఆర్ఎస్‌కే కేంద్రాలు, స్వర్ణ గ్రామ కార్యాలయాలను పరిశీలించి వాటి పనితీరును తనిఖీ చేసినట్లు తెలిపారు.అధికారులు సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు.

జలధారజలహారతి కార్యక్రమాన్ని 'వీబీజీ రామ్‌జీ' కార్యక్రమంతో సమన్వయం చేసుకుని ఫీడర్ ఛానల్స్, కాలువల్లో పేరుకుపోయిన పూడిక, పాచి తొలగింపు పనులు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగా మనుబోలు ట్యాంక్ పరిధిలో దాదాపు 72 వేల పనిదినాలు మంజూరు చేసినట్లు చెప్పారు. నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకునేలా అవసరమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

ఎల్‌నినో ప్రభావంతో రాబోయే రోజుల్లో నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు భూములను ఖాళీగా ఉంచకుండా ప్రత్యామ్నాయ, పాడి పంటలు సాగు చేసేలా వ్యవసాయ శాఖ ద్వారా 'ఛాంపియన్ ఫార్మర్స్'తో రైతులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో 'ట్రిపుల్ ఎస్' ( ఎస్ ఎస్ ఎస్) కార్యక్రమం కింద పాడి ఉత్పాదకతను పెంచుకునే విధానాలపై రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.

మనుబోలు ప్రాంతంలో భారీ శ్యామ్ స్టీల్ తయారీ పరిశ్రమ ఏర్పాటు కానుందని కలెక్టర్ తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రత్యేక చొరవతో పశ్చిమ బెంగాల్‌కు చెందిన ఈ సంస్థ ఇక్కడికి రావడం జరిగిందన్నారు. పరిశ్రమ ఏర్పాటుకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు జాయింట్ కలెక్టర్ ను నియమించినట్లు చెప్పారు. రైతులతో మాట్లాడి చిన్నచిన్న భూ సమస్యలను పరిష్కరిస్తూ భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేస్తామని తెలిపారు.

స్థానిక యువతకు శిక్షణ ఇచ్చి పరిశ్రమలో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు శ్యామ్ స్టీల్ యాజమాన్యంతో చర్చించినట్లు కలెక్టర్ చెప్పారు. సంస్థ నిధులతోనే స్థానికంగా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేసే ప్రతిపాదన ఉందన్నారు.

పాడుబడిన అండర్ టన్నెల్ (యూటీ) పునరుద్ధరణకు రూ.1.67 కోట్లు మంజూరు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ పనులు పూర్తయితే దాదాపు 10 వేల ఎకరాలకు, సుమారు 5 వేల మంది రైతులకు సాగునీటి ప్రయోజనచేకూరుతుందని చెప్పారు. దేవుడిగుడిబండిపల్లి కాలువకు సంబంధించి మిగిలిన పనులను కూడా త్వరలో పూర్తి చేస్తామని వెల్లడించారు.

పల్లె వీక్షణలో ప్రజల నుంచి వచ్చిన పింఛన్లు, ఇళ్ల నిర్మాణం, 'తల్లికి వందనం' తదితర వ్యక్తిగత సమస్యలను కలెక్టర్ స్వయంగా తెలుసుకున్నారు. సాంకేతిక కారణాలతో ఆగిపోయిన సమస్యలను గుర్తించి క్షేత్రస్థాయి వెంటనే పరిష్కరించేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ, సోమశిల, సంగం బ్యారేజీ నుంచి బండేపల్లి వరకు దాదాపు 120 కిలోమీటర్ల పొడవునా ఉన్న కాలువ వ్యవస్థ ద్వారా 20 వేల ఎకరాలకు పైగా సాగునీరు అందాల్సి ఉందన్నారు. అయితే మధ్యలో ఉన్న వివిధ మండలాల రైతులు నీటిని వినియోగించుకోవడం వల్ల చివరి ఆయకట్టైన బండేపల్లి రైతులకు తీవ్ర నీటి కొరత ఏర్పడుతోందన్నారు.

ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా కండలేరు రిజర్వాయర్ నుంచి నేరుగా నీటిని మళ్లించి బండేపల్లి ఆయకట్టును స్థిరీకరించవచ్చని ఎమ్మెల్యే సూచించారు. దీనివల్ల నీటి ప్రవాహ దూరం, సమయం చాలా తగ్గుతుందని తెలిపారు. గతంలో రూ.40 కోట్ల మేర భూసేకరణ, ఇతర పనులకు మంజూరు జరిగినప్పటికీప్రాజెక్టుఆలస్యమైందన్నారు. ఈ పనులను త్వరగా పునరుద్ధరించి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌తో పాటు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

శ్యామ్ స్టీల్ పరిశ్రమ పరిసర ప్రాంతాల్లోని స్థానిక రైతులకు సంబంధించిన భూములు, పట్టా సమస్యలను కూడా ఎమ్మెల్యే ప్రస్తావించారు. పరిశ్రమ యాజమాన్యం, రెవెన్యూ అధికారులు, రైతులతో కలిసి ఒక ఉమ్మడి సమావేశం ఏర్పాటు చేసి భూసేకరణ, నీటి ముంపు సమస్యలను పరిష్కరించాలని సూచించారు. రైతులకు ఇబ్బందులు లేకుండా సమస్యలను పరిష్కరించడంతో పాటు పరిశ్రమ ఏర్పాటుకు సహకరించాలని కోరారు.గత ప్రభుత్వం కేటాయించిన జగనన్న కాలనీల్లో 1.5 నుంచి 2 సెంట్ల వరకు, అంటే 9 అంకణాల మేర ఉన్న నివేశన స్థలాలు ఇల్లు, మరుగుదొడ్డి నిర్మించుకోవడానికి కూడా సరిపోవని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కేటాయించిన స్థలాల్లో దాదాపు 80 శాతం వరకు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. కొందరు వ్యక్తులు అక్రమంగా ఐదు, ఆరు పట్టాలు పొందిన కేసులు కూడా ఉన్నాయని పేర్కొన్నారు.

ఈ అంశాలపై ఎంఆర్‌ఓలు, ఆర్డీఓల ద్వారా సమగ్ర విచారణ జరిపించాలని సోమిరెడ్డి కోరారు. అర్హులైన పేదలకు న్యాయంగా స్థలాలను పునఃకేటాయించాలని, వీలైతే ఒక్కొక్కరికి 2 నుంచి 3 సెంట్ల వరకు స్థలం అందించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

గత ప్రభుత్వంలో 'ఆప్షన్3' కింద కాంట్రాక్టర్ల ద్వారా నిర్మించిన ఇళ్ల నాణ్యత చాలా పేలవంగా ఉందని ఎమ్మెల్యే ఆందోళన వ్యక్తం చేశారు. కొన్ని ఇళ్ల బేస్‌మెంట్లు కూడా బలహీనంగా ఉన్నాయని తెలిపారు. నెల్లూరు జిల్లాలో నివాస గృహాల నిర్మాణానికి సంబంధించిన అక్రమాలపై జరిగిన విజిలెన్స్ విచారణలో దాదాపు రూ.110 కోట్ల అవినీతి జరిగినట్లు తేలిందని పేర్కొన్నారు.

నిబంధనలు పాటించని కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని, బలహీనంగా ఉన్న బేస్‌మెంట్లను బలోపేతం చేసి ఎస్సీ, ఎస్టీ, పేద లబ్ధిదారులకు నాణ్యమైన ఇళ్లు అందేలా చూడాలని కోరారు.

పీజీఆర్ఎస్, పల్లె వీక్షణ వంటి కార్యక్రమాల ద్వారా ప్రజల నుంచి వచ్చే అర్జీలు, ఫిర్యాదులపై తక్షణమే స్పందిస్తూ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్న జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పనితీరును ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అభినందించారు. ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలోనే గుర్తించి పరిష్కరించేందుకు జిల్లా యంత్రాంగం చేస్తున్న కృషిని ప్రశంసించారు.

ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# డి ఎస్సి లో తప్పు లంటే చూపించండి..వైసిపి నేతలకు రాష్ట్ర టీడీపీ కార్యదర్శి, ఎమ్మెల్యే. పాశం. సునీల్ కుమార్ సవాల్






**నెల్లూరు, ఆగస్టు 13, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

గత ఎన్నికల్లో వైసీపీని నిరుద్యోగ యువత 11 సీట్లకే పరిమితం చేసిందన్న అక్కసుతోనే వారిపట్ల కక్ష పూరితంగా వ్యవహరిస్తోందని, దీనిపై రాష్ట్రవ్యాప్తంగా యువత తిరుగుబాటు చేయాలని రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ పిలుపునిచ్చారు. మెగా డీఎస్సీపై వైసీపీ చేస్తున్న ఆరోపణలను నిరసిస్తూ డీఎస్సి ఉపాధ్యాయులు సంఘీభావం ర్యాలీ గూడూరు పట్టణంలో బుధవారం ' ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో వేలాది మంది తో గూడూరు దద్దరిల్లే లా ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ లో ఉపాధ్యాయులు తో పాటు నిరుద్యోగ యువత, నాటీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ ఎత్తున తరలివచ్చి పాల్గొన్నారు.

గూడూరు టవర్ క్లాక్ వద్ద విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కటౌట్ కు ఉపాధ్యాయులు, నిరుద్యోగ యువత పాలాభిషేకం చేసి లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.టవర్ క్లాక్ నుండి ఆర్డివో కార్యాలయం వరకు జనసమూహంతో ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ముందుండి కాదంతొక్కరు. టవల్ క్లాక్ నుండి ఆర్డివో కార్యాలయం వరకు జనం తో నిండిపోయింది. నినాదాలతో గూడూరు దద్దరల్లింది. అనంతరం ఆర్డివో కు వినతి పత్రం అందజేశారు.ఈ ర్యాలీ వైసీపీ నేతల్లో గుబులు పుట్టించింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ మాట్లాడుతూ 'సీఎం చంద్రబాబు, విద్యా శాఖ మంత్రి లోకేశ్ నేతృత్వంలో అత్యంత పారదర్శకంగా నిర్వహించిన మెగా డీఎస్సీపై వైసీపీ తప్పుడు ఆరోపణలు బాధ కల్గిస్తున్నాయి. పేద కుటుంబాలనుంచి కష్టపడి ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. రాజకీయంగా కక్ష తీర్చుకోవాలంటే మాపై తలపడండి. యువత జీవితాలతో ఆడుకోవద్దు అని వైసీపీ నేతలకు ఎమ్మెల్యే సవాల్‌విసిరారు. యువగళం పాదయాత్రలో యువత కోరిక మేరకు డీఎస్సీ ద్వారా టీచర్ పోస్టులు భర్తీ చేస్తామని, జాబ్ క్యాలెండర్ ఇస్తామని యువనేత లోకేశ్ ప్రకటించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన మాట ప్రకారం మెగా డీఎస్సీ ద్వారా దాదాపు 16వేల టీచర్ ఉద్యోగాలను భర్తీ చేశారు. దీనిని అడ్డుకునేందుకు వైసీపీ నేతలు సుప్రీం కోర్టు వరకు వెళ్లి 150కి పైగా కేసులు వేయించారు. ఒక వ్యక్తి చేసిన నిరాధార ఆరోపణలు పట్టుకుని రాద్ధాంతం చేస్తున్నారు. అతనిపై ఆ రోజే కేసు నమోదు చేయడం జరిగింది. స్పోర్ట్స్ కోటా ఉద్యోగాలు అమ్ముకున్నామని నిరాధారమైన ఆరోపణలు చేస్తూ క్రీడాకారుల జీవితాలతో చెలగాట మాడుతున్నారు. స్పోర్ట్స్ కోటా సర్టిఫికెట్లు ఇచ్చేది క్రీడా సంఘాలు, సమాఖ్యలు అన్న కనీస పరిజ్ఞానం కూడా లేకుండా వైసీపీ మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు.ఎవరెవరికి ఉద్యోగాలు ఇచ్చామో వారి జాబితా బహిరంగపరిచాం. ఆధారాలుంటే నిరూపించండి. నిరుద్యోగుల రక్తపు కూడు తినే ఖర్మ కూటమి నేతలకు లేదు. దీనిపై బహిరంగ చర్చకు రావాలని' ఆయన సవాల్ విసిరారు.

ఉద్యోగం సంపాదించు కునేందుకు యువత రాత్రింబవళ్లు కష్టపడ్డారని, అలాంటి వారిపై వైసీపీ నిందలు వేయడం సరికాదని, రాష్ట్రం నుంచి జగన్‌ను యువత తరిమికొట్టడం ఖాయమని హెచ్చరించారు. జగన్ రెడ్డి అవినీతి చరిత్ర ఏమిటో, గత జీవితమేంటో ఎవరిని అడిగినా చెబుతారన్నారు. ఎన్నికల సమయంలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చంద్రబాబు, లోకేశ్ ఇచ్చిన మాటను నిలబెట్టుకునేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. సర్టిఫికెట్ల వెరిఫికేషన్ సమయంలో వివిధ కారణాలతో ఉద్యోగాలు రాని పలువురు అభ్యర్థులు వారే స్వయంగా విద్యాశాఖ అధికారుల వద్దకు వెళ్లి అనుమానాలను నివృత్తి చేసుకున్నారు . యువత ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే విధంగా వైసీపీ నాయకులు మాట్లాడటం సరైందికాదన్నారు.గత ప్రభుత్వ హయాంలో గ్రూప్-1 ఉద్యోగాల భర్తీ ఎంత అడ్డగోలుగా జరిగిందో అందరికీ తెలుసన్నారు. పారదర్శకంగా డీఎస్సీ నిర్వహించిన కూటమి ప్రభుత్వంపై ఆరోపణలు చేసే అర్హత వైసీపీకి ఉందా అని ప్రశ్నించారు.

**మమ్మల్ని బలిపశువులను చేయొద్దు :**
**వైసీపీ కి టీచర్లు హెచ్చరిక.**

అనేక వ్యయ ప్రయాసలకు ఓర్చి చదువుకుని, ఉద్యోగాలు సాధించిన తమను అవహేళన చేయడం దారుణమని ర్యాలీ లో పాల్గొన్న పలువురు ఉపాధ్యాయులు కన్నీటి పర్యంతమయ్యారు. వైసీపీ ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలు తమ కుటుంబాలలో తీవ్ర అలజడిని, ఆందోళనను రేకెత్తిస్తున్నాయన్నారు. స్వార్థ రాజకీయాల కోసం తమను బలిపశువులు చేయవద్దని ఓ మహిళా ఉపాధ్యాయరాలు ఆవేదన వ్యక్తం చేశారు.

మెగా డీఎస్సీపై దుష్ప్రచారం చేసేవారిపై క్రిమినల్ కేసులు, పరువు నష్టం నోటీసులు

మెగా డీఎస్సీ-2025 ద్వారా15,941 పోస్టుల భర్తీఅత్యంతపారదర్శకంగా జరిగింది.పేపర్ లీక్, అక్రమఎంపికల ఆరోపణలను ఖండిస్తున్నామని ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్అన్నారు.అభ్యర్థులు తప్పుడు వార్తలను నమ్మి ఆందోళన చెందవద్దని సూచనలు చేశారు.నిరాధార ఆరోపణలతో సమాజంలో గందరగోళం సృష్టిస్తున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది , పరువు నష్టం నోటీసులు జారీ చేయనున్నట్లు తీవ్రంగా హెచ్చరించింది. తప్పుడు ప్రచారం చేసిన మీడియా,సోషల్ మీడియా, పలువురు వ్యక్తులు తక్షణమే విద్యాశాఖకు బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఇది శాంపిల్ మాత్రమే.వైసీపీ కి ఎమ్మెల్యే హెచ్చరిక.మెగా డీఎస్సీ పై తప్పుడు ఆరోపణలు చేయడం, మా యువ నేత, విద్యా శాఖ మంత్రి లోకేష్ బాబు పై విమర్శలు చేస్తేఖబడ్దార్× అంటూ పాశం సునీల్ కుమార్ హెచ్చరించారు.

గూడూరు పట్టణంలో వైసీపీ నేతలు అరాచకాలు శృతి మించాయ్, సియం చంద్రబాబు, మంత్రి లోకేష్ రాజీనామా చేయాలంటూ ఫ్లెక్స్ లు ఏర్పాటు చేయడం, డబ్బులు ఇచ్చి జనాభా ను తొలి ప్రశాంతంగా ఉన్నా గూడూరు లో అలజడి రేపుతున్న వైసీపీ నాయుకులారా నోరు అదుపులో పెట్టుకోండి.ఉపాధ్యాయులు సంఘీభావం ర్యాలీ కి వచ్చిన జన సమూహం డబ్బులు ఇస్తే రాలేదు, లోకేష్ కు మద్దతుగా నిలబడ్డారు. మేము మీలాగా బరితెగిస్తే పరిస్థితి వేరే విధంగా ఉంటుంది. ఇంకోక్కసారి లోకేష్ బాబుపై విమర్శలు చేస్తే పరిస్థితులు దారుణంగా ఉంటాయి. ఇది శాంపుల్ మాత్రమే అని వైసీపీ నేతలకు ఎమ్మెల్యేపా శం హెచ్చరిక చేశారు.

ఈ ర్యాలీ లో జిల్లా టీడీపీ అధికార ప్రతినిధిశీలం కిరణ్ కుమార్, రాష్ట్ర టీడీపీ కార్యదర్శులు నెలబల్లి భాస్కర్ రెడ్డి, బిల్లు చెంచు రామయ్య, టీడీపీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు రాజు, పులిమి శ్రీనివాసులు, విజయ్ శేఖర్ రెడ్డి, పలగాటి భాస్కర్ రెడ్డి, గణపర్తి కిషోర్ నాయుడు, నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి, చిల్లకూరు దశ రథ రామిరెడ్డి,మాజీ టీడీపీ అధ్యక్షులు మద్దాలి సర్వోత్తమరెడ్డి,దువ్వూరు మధుసూదన్ రెడ్డి, షేక్ జలిల్ అహ్మద్, అబ్దుల్లా రహీమ్, మట్టం శ్రావణి గుండాల లీలావతి, శివ కుమార్, దువ్వూరు జనార్దన్ రెడ్డి, సన్నారెడ్డి విజయ్ శేఖర్ రెడ్డి, నెల్లూరు మోహన్ రెడ్డి,వాకా భాస్కర్ రెడ్డి, పల్లె మల్లు వెంకట కృష్ణా రెడ్డి, పలగాటి జితేంద్ర రెడ్డి,కొకర్ల మధు యాదవ్, దార సురేష్, మీజూరు మల్లికార్జున రావు, యల్లసిరి శ్రీనివాసులు రెడ్డి,మత్రి పోలయ్య, గుండాల భారతి,టీడీపీ, బిజెపి, జనసేన నాయుకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, నిరుద్యోగ యువత, తదితరులు పాల్గొన్నారు.

# కలరాయినిగూడెం గ్రామం హై స్కూల్‌లో విద్యార్థులకు ఎస్ఐ వెంకన్న వారి సిబ్బందితో కలిసి అవగాహన సదస్సు

**జనసముద్రం న్యూస్ చింతలపూడి వెంకట్ఆగస్టు 13**

ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ వారు జంగారెడ్డిగూడెం డీఎస్పీ వెంకటేశ్వర్లు యొక్క ఆదేశాల మేరకు, చింతలపూడి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో ధర్మాజీగూడెం ఎస్సై వెంకన్న మరియు వారి సిబ్బంది లింగపాలెం మండలం కల్రాయినిగూడెం జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

అత్యవసర టోల్ ఫ్రీ నెంబర్ల వినియోగ విద్యార్థులు ఆపద సమయంలో లేదా అత్యవసర పరిస్థితుల్లో సహాయం కోసం ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన వివిధ టోల్ ఫ్రీ నెంబర్లను సద్వినియోగం చేసుకోవాలని వివరించారు.

**డయల్ 112 అత్యవసర పోలీస్, ఫైర్ లేదా వైద్య సహాయం కొరకు. 181 మహిళల రక్షణ మరియు సహాయం కొరకు విమెన్ హెల్ప్లైన్ , 1098 బాలల సంరక్షణ మరియు సహాయం కొరకు,1930 సైబర్ మోసాలు జరిగినప్పుడు ఫిర్యాదు చేయడానికి**





రహదారి ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని తెలిపారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణం చేసేవారు ప్రాణ రక్షణ కొరకు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని విద్యార్థులకు హితవు చెప్పారు. తాము తెలుసుకున్న ఈ అంశాలను తమ ఇంట్లో ఉండే పెద్దలకు, చుట్టు పక్కల వారికి కూడా తెలియజేసి బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని కోరారు.

ఈ కార్యక్రమంలో హై స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులకు రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు అందజేసిన ఘనత కూటమి ప్రభుత్వానిది.



**-సాదా బైనామా భూములకు సైతం పట్టాలు అందిస్తాం.**
**-కోవూరులో రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు, ఇటుక బట్టీల కార్మికులకు ఇళ్ల స్థలాల పంపిణీలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.**

**దిశ కోవూరు, ఆగస్టు 13, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**

రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలను అందించడం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. కోవూరులో రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలను ఇటుకబట్టి కార్మికులకు ఇళ్ల స్థలాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డెల్టా ప్రాంతమైన కోవూరులో గత ప్రభుత్వంలో రిసర్వే లో అవకతవకలు జరిగాయని అదేవిధంగా పట్టాదారు పాసు పుస్తకాల కోసం రైతులు ఇబ్బంది పడ్డారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ల్యాండ్ యాక్ట్ ను రద్దుచేసి రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కోవూరులో950 మంది రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను అదేవిధంగా 50 మంది ఇటుక బట్టీలో పనిచేస్తున్న కార్మికులకు నివేశస్థలాల పట్టాలను పంపిణీ చేసామన్నారు. ఇప్పటివరకు కోవూరులో 5554 ఎకరాలకు రీ సర్వే చేసి పూర్తి చేసాము అందులో 3339 ఎకరాలకు గాను 950 మంది రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేశామన్నారు గత ప్రభుత్వంలో కొడవలూరు మండలంలో రిసర్వేలు తప్పిదం వల్ల 400 ఎకరాలు ప్రభుత్వ భూమిగా నమోదయిందన్నారు ఈ సమస్యను జిల్లా కలెక్టర్ల ఉన్నతాధికార దృష్టికి తీసుకెళ్లామని త్వరలో ఈ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా రానున్న రోజుల్లో డెల్టా ప్రాంతంమైన కోవూరులో నీ రైతులు ఇబ్బంది పడకుండా చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాల్ బాడ్మింటన్ అంతర జిల్లాల పోటీలకు విద్యార్థులు ఎంపిక





**తూర్పుగోదావరి/ సీతానగరం/ ఆగస్టు 13/ జనసముద్రం న్యూస్ :**

అన్నవరంలో ఇటీవల జరిగిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా స్థాయి పోటీలలో, చిన్న కొండెపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ చాటారు. పాఠశాల విద్యార్థులు బచ్చు జాహ్నవి, దొంగ గౌతమ్, అల్లు సత్యసాయి రాష్ట్ర స్థాయి బాల్ బాడ్మింటన్ ఛాంపియన్షిప్‌కు ఎంపికయ్యారు. వీరు సెప్టెంబర్ 11, 12, 13 తేదీలలో ప్రకాశం జిల్లా మార్కాపురంలో జరగబోయే పోటీలలో జిల్లా తరఫున పాల్గొననున్నారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, వ్యాయామ ఉపాధ్యాయురాలు మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**తూర్పుగోదావరి/ సీతానగరం/ ఆగస్టు 13/ జనసముద్రం న్యూస్:**




స్థానిక రఘుదేవపురం గ్రామంలో గురువారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సీతానగరం శాఖ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి కంటి వైద్య నిపుణులు డాక్టర్ రఘుపతి పాల్గొన్ని, 60 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు, కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో క్యాటరేడ్ ఆపరేషన్ నిమిత్తం ఐదుగురిని గుర్తించారు. ఈ శిబిరంలో రెడ్ క్రాస్ సభ్యులు డాక్టర్ సత్యం రమేష్ బాబు, ఎస్ సుధాకర్, బి భాస్కరరావు, ఒ ఎమ్ సురేష్ బాబు, ఎన్. సంజీవనాగశివరామ్, పుక్కా శ్రీనివాస్, సత్యం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆడాకుల గిరిజనేతరుల భూములు వెబ్ లైన్లో నమోదుపై గిరిజన సంఘాలు ఫైర్కొయ్యూరు ఎమ్మార్వో ప్రసాద్ కి ఫిర్యాదు చేసిన జేఏసీ సభ్యులు స్పందించకపోతే రెవెన్యూ ఆఫీసు ముందు నిరసన దీక్షలు



**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది ఆగస్టు 13**

అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం ఆడాకుల గిరిజనేతర్ల భూములు రెవెన్యూ అధికారులు వెబ్ లైన్లో నమోదు చేయడంపై తాసిల్దార్ ప్రసాద్ కి వినతిపత్రం అందజేస్తూ గిరిజనేతరుల వివరాలను ఫిర్యాదు ద్వారా తెలియజేశారు కొయ్యూరు మండల ఆదివాసి జెఏసి అధ్యక్ష కార్యదర్శులు అశోక్ లాల్ తిరుపతి శేఖర్ మాట్లాడుతూ తక్షణమే ఐదో షెడ్యూల్ ప్రాంతంలో ఏ హక్కు లేనటువంటి గిరిజనేతరులు భూములను వెబ్ లైన్ నుండి తొలగించాలని అలా జరగని పక్షంలో ఆదివాసీలు ఆదివాసి సభ్య సంఘాలు సంఘటితమై రెవెన్యూ ఆఫీసు ముందే వంటావార్పు కార్యక్రమాలతో శాంతియుత నిరసన దీక్షలు చేపడతామని తెలియజేశారు ఈ విషయమై ఎమ్మార్వో ప్రసాద్ స్పందిస్తూ ఫిర్యాదును పరిశీలించి వివరాలు తెలియపరుస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండల జేఏసీ సభ్యులు అశోక్ లాల్ తిరుపతి శేఖర్ త్ పుల్లయ్య రమేష్ స్వామి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ సారథి ముఖ్యమంత్రి చంద్రబాబు

**నెల్లూరు, ఆగస్టు 13, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**



రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తూ, గ్రామాభివృద్ధి తో పాటు,సంక్షేమానికి సారథిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని ఎమ్మెల్యే నెలవల. విజయ శ్రీ అన్నారు. గురువారం దొరవారి సత్రం మండల పరిధిలోని శ్రీధనమల్లి గ్రామంలో రెండేళ్ల అభివృద్ధి – ఇంటింటికి సంక్షేమం" అనే కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలో ప్రజలను పలుకరిస్తూ, బాగోగులు తెలుసుకుంటూ, ఇంటింటికి కరపత్రాలు పంచుతూ, గ్రామంలో ఉన్న సమస్యలపై గ్రామ నాయకులను అడిగి తెలుసుకుంటూ, కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామాభివృద్ధిలో కొరవడిన అభివృద్ధి పనులను రెండేళ్లలోపు పూర్తి చేస్తామని కూడా గ్రామస్తులకు భరోసా ఇచ్చారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుంది అంటే అది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సుపరిపాలన, పవన్ కళ్యాణ్ గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు, పరిశ్రమల ప్రగతికి, నిరుద్యోగ యువతకు భరోసాగా అన్ని విధాల యువ నాయకుడు, సాంకేతిక విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ముందు చూపు పాలనే నిదర్శనంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వేమసాని శ్రీనివాసులు నాయుడు. మాజీ సర్పంచ్ టిడిపి నాయకుడు పురుషోత్తం, మాజీ ఎంపీపీ ఇట్టికుంట రత్నయ్య, మాజీ ఎంపీటీసీ ఉదయ్ కుమార్, మాజీ సర్పంచి జాన్ రమేష్, మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గురజాలమాచర్ల అభివృద్ధి, శాంతి భద్రతలే లక్ష్యంగా ఎమ్మెల్యేల కీలక భేటీ



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, ఆగస్టు 13;**

గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సమావేశమై పల్నాడు ప్రాంతంలోని పలు కీలక అంశాలపై చర్చించారు. పల్నాడులో వైసీపీ చేస్తున్న హత్యా రాజకీయాలు, దాడుల సంస్కృతికి అడ్డుకట్ట వేసి శాంతియుత వాతావరణం తీసుకురావడంపై చర్చించారు. రెంటాల గ్రామానికి చెందిన చెన్నారెడ్డి హత్యను టీడీపీకి ఆపాదించేందుకు జగన్ చేసిన కుట్రలని ఖండించారు. ప్రజల జీవితాల్లో మార్పు రావాలంటే యువతకు ఉపాధి అవకాశాలు పెరగాలని, అందుకోసం గురజాలమాచర్ల ప్రాంతాలకు భారీ పరిశ్రమలు తీసుకురావాలని ఇరువురు నేతలు అభిప్రాయపడ్డారు. ఈ విషయంపై సీఎం చంద్రబాబు నాయుడు ని కలిసి కోరాలని నిర్ణయించారు.

అలాగే బుగ్గవాగు మరమ్మతులు, ఆధునీకరణ కోసం అసెంబ్లీ సమావేశాల సమయంలో సీఎంను కలిసి నిధులు కోరాలని నిర్ణయించారు. పల్నాడులో హింసకు స్వస్తిడ అభివృద్ధి, ఉపాధికి పెద్దపీట వేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఇరువురు నేతలు తెలిపారు!

## ఉచిత అన్నదానం

**తూర్పుగోదావరి/ సీతానగరం/ ఆగస్టు 13/ జనసముద్రం న్యూస్:**



స్థానిక రాజుపాలెం నాలుగు బొమ్మల సెంటర్ వద్దగల శ్రీ శిరిడి సాయి వసతి మందిరంలో గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గంట గణేశ్వరావు, రత్నం దంపతుల సహకారంతో జరిగిన ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సుమారు 150 మంది వృద్ధుల ఇళ్లకు నేరుగా వెళ్లి ఆహారాన్ని అందించారు.

## విద్యుత్ ప్రమాదంలో ఒకరు మృతి, ప్రమాద స్థాయిలో మరొకరు



**నెల్లూరు, ఆగస్టు 13, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

సూళ్లూరుపేట పట్టణంలోని బాపూజీ కాలనీలో స్లాబ్ సెంట్రింగ్ కూలీకి పనికి వెళ్లిన ఇద్దరూ విద్యుత్ ప్రమాద బారినపడి ఒకరు మృతి చెందగా, మరొకరు రెంటమల్లు.శశి పరిస్థితి విషమంగా ఉంది. వివరాల మేరకు గురువారం మండల పరిధిలోని తోటకట్ల గ్రామానికి చెందిన కత్తి. నాగరాజు, మరో వ్యక్తి సెంట్రింగ్ పని నిమిత్తం బాపూజీ కాలనీలో పనికి వెళ్లారు. ఇనుప ఆ రాడ్ లను అవసరమైన కొలతలో కట్ చేసి మిద్దె పైకి తీసుకు వెళుతుండగా సమీపంలో ఉన్న11కే. వి లైన్లకు తగలడంతో నాగరాజు ప్రమాద స్థలంలోనే మృతి చెందాడు. మరొకరు రెంట మల్లు.శశి తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన వైద్యం కోసం వైద్యశాలకు తరలించారు. ఈ సంఘటన తెలుసుకున్న ఎస్ ఐ అజయ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నారు. కూలి పనికి వెళ్లి తిరిగి ఇంటికి రాని నాగరాజు కుటుంబం కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

## మత్స్యకార సాధికారితే కూటమి ప్రభుత్వ ధ్యేయం. యువ నాయకులు గౌతమ్ జూలకంటి.

**జనసముద్రం న్యూస్**
**పల్నాడు జిల్లా ప్రతినిధి ఆగస్టు 13**





మత్స్యకార సాధికారితే కూటమి ప్రభుత్వ ధ్యేయం అని టిడిపి యువ నాయకులు గౌతమ్ జూలకంటి ఉద్ఘాటించ్చారు. గురువారం మండల పరిధిలోని బుగ్గవాగు రిజర్వాయర్ వద్ద మత్స్యశాఖ ఆధ్వర్యంలో జరిగిన హర్ ఘర్ తిరంగ్ ర్యాలీలో ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. స్థానిక మత్స్యకారులతో కలిసి జాతీయ జెండాను చేతబూని తీరంలో పడవల్లో తిరంగ్ ర్యాలీ చేపట్టారు. విజన్ – 2047 లో భాగంగా వికసిత భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యంగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఈ సందర్భంగా గౌతమ్ కోరారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ ఏడి ప్రసాద్, ఎంపీడీఓ ప్రసాదరావు, పంచాయతీ సెక్రటరీ రామకృష్ణ, ఎంపీపీ యోచురి సాయి శంకర్, గోగుల వెంకట్రామిరెడ్డి యాగంటి నరేష్, కందుల విజయ్, మాచర్ల మాధార్, ఏసోబు, మహేష్, మందా రాంబాబు, ముత్తినేని పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## కావలి మహిళ ఐశ్వర్య కు గిన్నిస్ రికార్డు
## "దేశం కోసం.. జెండా కోసం.. పర్యావరణం కోసం"






**నెల్లూరు, ఆగస్టు 13, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**

చేతితో అల్లిన జాతీయ జెండాలకు గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ ప్రకటించగా అందులో కావలి మహిళ రేవూరు ఐశ్వర్య ఉండటం విశేషం. జనతా పేట కు చెందిన విశ్రాంత యమ్.పి.డి.ఒ కళాధర్ కుమార్తె ఐశ్వర్య దేశం కోసం.. జెండా కోసం.. పర్యావరణం కోసం" ప్రధాని నరేంద్ర మోదీ హర్ ఘర్ తిరంగా స్ఫూర్తితో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.మహిళా మనోవికాస్ ఫౌండర్ మాధవి సూరిభట్ల నేతృత్వంలో, సభ్యురాలైన నెల్లూరు జిల్లా కావలికి చెందిన రేవూరు ఐశ్వర్య తో పాటు పలువురు ప్రవాస భారతీయ మహిళలు భాగస్వాములై 47,617 జాతీయ జెండాలను నూలుతో ఎంతో నైపుణ్యంతో నిర్ణయించిన సైజ్ లో తయారు చేశారు. ఇది 12.18 కిలోమీటర్ల పొడవు ఉన్నది. ఈ కార్యక్రమంలో చాలా దేశాల ప్రవాస భారతీయ మహిళలు కూడా విజయవంతగా పాల్గొనారు.. దేశభక్తి పర్యావరణ పరిరక్షణ కొరకు మహిళా సాధికారతకు ప్రతీకగా మహిళలు చేతితో తయారు చేసిన జాతీయ జెండాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

ప్లాస్టిక్ జెండాల వినియోగం వల్ల కలిగే పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించాలనే సంకల్పంతో చేతితో ఊలు జెండాలను తయారు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు చూపిన సమిష్టి కృషి, దేశభక్తి, సృజనాత్మకతకు అభినందనలు వెల్లువెత్తాయి.ఈ నెల 7 వ తేదీన గిన్నిస్ వరల్డ్ రికార్డు బృందం క్షుణ్ణంగా పరిశీలించి వరల్డ్ రికార్డు స్థానం ఇస్తున్నట్టు ప్రకటించి, సర్టిఫికెట్ ఇవ్వగా,అనేక దేశాల నుంచి పాల్గొన్న మహిళల్లో మన కావలి మహిళ రేవూరు ఐశ్వర్య పాల్గొనడం మనకు గర్వకారణం.దేశభక్తి పర్యావరణ పరిరక్షణ కొరకు మహిళా సాధికారతకు ప్రతీకగా మహిళలు చేతితో తయారు చేసిన జాతీయ జెండాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రధాని నరేంద్ర మోదీ హర్ ఘర్ తిరంగా"స్ఫూర్తితో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

## శ్రీ సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

**మొగల్తూరు ఆగస్టు 13 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**



మొగల్తూరు మండలం రామన్నపాలెం గ్రామంలో శ్రీ షిరిడి సాయిబాబా ఆలయం నందు గురువారం ఉదయం వాడపల్లి గోపాల మూర్తి బాబా వారికి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటలకు బాబా వారిలో సామూహిక హారతి కార్యక్రమాన్ని అత్యంత వైభవముగా జరిపారు. అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు. కమిటీ సభ్యులు భక్తులకు అసౌకర్యం కలగకుండా తగిన పర్యవేక్షణ ఏర్పాట్లు చేశారు.

## ఆదివాసి విద్యార్థులకు రెండు నెలలుగా కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయని రెవెన్యూ అధికారులు ఆందోళన చెందుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు

**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది ఆగస్టు 13**



అల్లూరి జిల్లా కొయ్యూరు ,చింతపల్లి, జీ కే వీది, జి. మాడుగుల ,పాడేరు, హుకుంపేట ,అరకు వ్యా లీ,అనంతగిరి,డుంబ్రి గూడ ఈ పది మండలాల్లో విద్యార్థులకులధృవీకరణ పత్రాలలో తండ్రి పేరు కరెక్షన్ ఉందని రెండు నెలలు గా 6 వ తరగతి,నుండి ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థుల వరకు మొత్తం 1670 కుల ధృవీకరణ పత్రాలు నిలిపివేయడం జరిగింది. ఇది ఉన్నత అధికారులకు బావ్యం కాదు క్లాసులు ప్రారంభం అయ్యాయి మా పిల్లలు ప్రభుత్వ బడులలో చదువుతున్నారు పరవాలేదు కానీ ప్రైవేట్ స్కూల్ లలో చదివితే ఏమిటి పరిస్థితి రెవెన్యూ అధికారులకు విద్యార్థుల తల్లిదండ్రులు అడిగితే పాడేరు సబ్ కలెక్టర్ గారి లాగిన్ లో ఉంది అవి సరిచేయవాల్సిన బాధ్యత వారిదే అని నిర్లక్ష్యపు సమాధానం చెపుతున్న అధికారులు విద్యార్దులకు జూన్ ,జులై నెలలో విద్యార్థులు పాఠశాలకు జాయినింగ్ అయ్యే రోజులు ఈ నెలలో విద్యార్థుల కులధృవీకరణ పత్రాలలో తల్లిదండ్రులు పేర్లు తప్పులున్నాయి అని ఎప్పుడూ వినలేదు 1 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు తల్లిదండ్రుల పేర్లు రిజిస్టర్ లో ఎంటర్ వేసుకొని విద్యార్థినిల జాయినింగ్ చేసుకుంటారు అలాంటిది మధ్యలో ఎలా తప్పులు వస్తాయి విద్యార్థుల తల్లిదండ్రులకు ఆందోళన కలిగించకండి విద్యార్థుల భవిష్యత్ వృష్టిలో పెట్టుకొని విద్యార్దులకు కులధృవీకరణ పత్రాలు అందజేయాలి అని కొయ్యూరు మండలం ఆదివాసి జే ఏ సి మండల అధ్యక్షులు ఎస్ అశోక్ లాల్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు

## నరసాపురంలో తాగునీరు వృథా





త్రాగునీరు అందక వినియోగదారులు ఇక్కట్లుసమస్య పరిష్కరించాలని వినియోగదారులు వేడుకోలు పట్టించుకోని అధికారులు

**నరసాపురం ఆగష్టు 13 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**

నరసాపురం పట్టణంలోని ఎడ్ల బజార్ ఆటో స్టాండ్ వద్ద గురువారం సాయంత్రం తాగునీరు వృథాగా డ్రైనేజీలోకి ప్రవహిస్తోంది. తాగునీటి పైపులైన్‌లో లీకేజీ ఏర్పడటంతో విలువైన శుద్ధి చేసిన నీరు వృథా అవుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతుంటే, మరోవైపు మంచినీరు డ్రైనేజీలోకి వృథాగా వెళ్లిపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని వినియోగదారులు విమర్శిస్తున్నారు. వెంటనే లీకేజీని అరికట్టి తాగునీరు వృథా కాకుండా చర్యలు తీసుకోవాలని స్థానిక త్రాగునీటి వినియోగదారులు కోరుతున్నారు.

## మొగల్తూరులో హై స్కూల్ విద్యార్థులు నిర్వహించిన హర్ ఘర్ తిరంగా ర్యాలీ






**మొగల్తూరుఆగస్టు 13జనసముద్రంపతినిధి ధనుంజయ్**

పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు గ్రామంలో శ్రీ పెనుమత్స రంగరాజు జిల్లా ప్రజా పరిషత్ పీఎం హై స్కూల్ విద్యార్థులు బుధవారం సాయంత్రం స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ మొగల్తూరు హై స్కూల్ నుండి గాంధీ బొమ్మ సెంటర్ వరకు భారీ ఎత్తున నిర్వహించి స్వాతంత్ర దినోత్సవ వేడుకలు యొక్క నినాదాలను చేసుకుంటూ గ్రామ ప్రజలను చైతన్యపరిచారు. ఈ ర్యాలీ సందర్భంగా మొగల్తూరు గాంధీ బొమ్మ సెంటర్లో విద్యార్థులు మానవహారం నిర్వహించి దేశ సమగ్రతకు సుస్థిరతకు,అభివృద్ధికి స్వాతంత్ర దినోత్సవ వేడుకల యొక్క ప్రగతి గుర్తు చేస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా మొగల్తూరు గ్రామ ప్రత్యేక అధికారి సిహెచ్ త్రిశూలపాణి, మొగల్తూరు మండల తహసిల్దార్ ఫరూక్ అహ్మద్, పంచాయతీ సెక్రటరీ బొండాడ పరమానందరావు, వైస్ ఎంపీపీ కైల సుబ్బారావు, మాజీ ఉపసర్పంచ్ బొన్నం నరసింహారావు, పొన్నపల్లి శివ, ఏఎంసీ బోర్డు డైరెక్టర్ డొల్లా రత్నంరాజు, ప్రధాన ఉపాధ్యాయులు వర్ధమాన రవిశంకర్ సర్కార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో అవగాహన సదస్సు





**మొగల్తూరు ఆగస్టు 13 జనసముద్రం ప్రతినిధి ధనంజయ్**

మొగల్తూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు బుధవారం పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశాల మేరకు ఎస్ ఇ ఆర్ పి డాక్టర్ సిహెచ్ రామ్మోహన్రావు, డి ఆర్ డి ఏ. అసిస్టెంట్ ప్రోగ్రాం పెన్షన్ విభాగం అధికారి మోకా శ్రీనివాస్ ప్రసాద్ ఎన్టీఆర్ బి పెన్షన్ పథకం మరియు ఐవిఆర్ఎస్ కాల్స్ పై అవగాహన సదస్సు మొగల్తూరు ఎంపీడీవో చివటం త్రిశూలపాణి అధ్యక్షతన నిర్వహించారు. సెవెన్ పర్సెంట్ నెగటివ్ ఫీడ్ బ్యాక్ పై పంచాయతీ అభివృద్ధి అధికారులకు సచివాలయ సిబ్బందికి అవగాహన కల్పించారు. అవగాహన సదస్సులో అధికారులు పలు రకాలుగా సూచనలు సలహాలు అందజేశారు. ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు తప్పనిసరిగా పనిచేయాలని వారు సూచించారు. ఈ సమావేశంలో మొగల్తూరు మండల తహసిల్దార్ అబ్దుల్ ఫరూక్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల కష్టానికి 'ఓం ప్రకాష్' సమాధానం.
## ఎంపీపీ స్కూల్లో రూ. 25 వేలతో నూతన షెడ్ ఏర్పాటు.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు13 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ద్వారకాతిరుమల సంత మార్కెట్లోని ఎంపీపీ పాఠశాలలో వర్షం వస్తే వర్షపు నీరు ఆవరణలోకి చేరి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న మండల యువ నాయకుడు మొగతడకల ఓం ప్రకాష్ తక్షణమే స్పందించారు.పిల్లల చదువుకు ఆటంకం కలగకూడదనే ఉద్దేశంతో ఆయన ఏమాత్రం ఆలోచించకుండా తన సొంత ఖర్చుతో సుమారు రూ. 25,000/- వ్యయంతో పాఠశాల షెడ్ను పూర్తిగా మార్పు చేయించారు. వర్షపు నీరు లోపలికి రాకుండా తగిన ఏర్పాట్లు చేయించడంతో పాటు, పనులన్నీ స్వయంగా దగ్గరుండి పర్యవేక్షించారు.

చిన్ననాటి చదువుకు అండగా నిలిచిన ఓం ప్రకాష్ చొరవను పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు అభినందించారు. తాము అడిగిన క్షణంలోనే స్పందించి ఆదుకున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.



ద్వారకాతిరుమల ఎంపీపీ స్కూల్లో నూతన షెడ్ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న మొగతడకల ఓం ప్రకాష్.

## గోపాలపురం నియోజకవర్గంలో ఘనంగా "ఇంటింటికీ తెలుగుదేశం" కార్యక్రమం.
## శ్రేణులను అభినందించిన ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు.బుట్టాయగూడెం నాయకులకు ఘన సన్మానం.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు 14 గోపాలపురం**

గోపాలపురం నియోజకవర్గంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "రెండేళ్ల నమ్మకం అభివృద్ధి, సంక్షేమం ఇంటింటికీ తెలుగుదేశం" కార్యక్రమాన్ని వంద శాతం పూర్తి చేసిన ద్వారకాతిరుమల మండలం బుట్టాయగూడెం గ్రామ నాయకులను నియోజకవర్గ శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా బుట్టాయగూడెం గ్రామ పార్టీ అధ్యక్షులు కేత గౌరీశ్వరరావు, గ్రామ బూత్ ఇంచార్జ్లు వంశీ, రాజులను శ్రీ వెంకటేశ్వర స్వామివారి శాలువా కప్పి, ప్రసాదం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరిస్తూ, ప్రతి ఇంటికీ చేరవేయడంలో పార్టీ శ్రేణులు చూపుతున్న చొరవ అభినందనీయమన్నారు. ప్రజలతో మమేకమై పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న నాయకులు, కార్యకర్తల శ్రమ వెలకట్టలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్, ద్వారకాతిరుమల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ, మండల జనసేన పార్టీ అధ్యక్షులు దాకారపు నరసింహమూర్తి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్, మండల ఐటీడీపీ అధ్యక్షులు ఏపూరి కిషోర్, మాజీ సర్పంచ్ కేత నాగ సుబ్రమణ్యం, మండల సాంస్కృతిక విభాగం అధ్యక్షులు కంతేటి యేసు, గ్రామ పార్టీ కార్యదర్శి ఇళ్ల బెనర్జీ, నాయకులు రెడ్డియ్య, చింతపల్లి నాగ భూషణం తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పంచాయతీరాజ్ ఎఈగా ఫణి వెంకట్.



**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం. ఆగస్టు.13.**

మండల ప్రజా పరిషత్ గుడ్లవల్లేరులో సహాయ కార్యనిర్వహణ ఇంజనీర్గా పూజిత్ ఫణి వెంకట్ పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు. గుడ్లవల్లేరు మండల ప్రజా పరిషత్లో సహాయ ఇంజనీర్గా విధులు నిర్వహించిన శ్రీ జె.నాగేశ్వరరావు ఈ నెల 31వ తేదీన పదవీ విరమణ చేస్తున్న నేపథ్యంలో పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు పూజిత్ ఫణి వెంకట్ గుడ్లవల్లేరు మండల ప్రజా పరిషత్ సహాయ కార్యనిర్వహణ ఇంజనీర్ పదవికి పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు ఆయన గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఎండి ఇమ్రాన్, సిబ్బంది ఫణి వెంకట్ ను అభినందించారు. మండలంలో చేపడుతున్న అభివృద్ధి పనులు, పంచాయతీరాజ్ శాఖకు సంబంధించిన ఇంజినీరింగ్ పనులను సమర్థవంతంగా పూర్తి చేసేందుకు అధికారులు, సిబ్బంది సహకారం అందించాలని ఆయన కోరారు.

## గుడ్లవల్లేరులో ఘనంగా 18వ శేషాద్రి రావు మెమోరియల్ అవార్డుల ప్రదానోత్సవం..

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం. ఆగస్టు.13.**



ఆంధ్రప్రదేశ్లో పాలిటెక్నిక్ ఇంజినీరింగ్ విద్యలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంతో నిర్వహిస్తున్న "వల్లూరుపల్లి వెంకట రామ శేషాద్రి రావు మెమోరియల్ అవార్డ్స్" 18వ వార్షిక ప్రదానోత్సవం గుడ్లవల్లేరులోని ఎఎఎన్ఎం అండ్ వి వి ఆర్ ఎస్ ఆర్ పాలిటెక్నిక్ కళాశాల, శేషాద్రి రావు నాలెడ్జ్ విలేజ్లో గురువారం ఘనంగా నిర్వహించబడినది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీ వి.పద్మారావు ముఖ్య అతిథిగా హాజరై అవార్డులను ప్రదానం చేసారు. 2026 సంవత్సరానికి సంబంధించి రాష్ట్రంలోని పాలిటెక్నిక్ ఇంజినీరింగ్ విద్యలో 99.60 శాతం మార్కులతో & ఏ. ఏ. ఎన్. ఎం. వి. వి. ఆర్. ఎస్. ఆర్.పాలిటెక్నిక్ విద్యార్థిని మిస్ పరిసే సిరి కుమారి (రోల్ నం. 23030-కాxవీ-095) రాష్ట్ర స్థాయి టాపర్గా ఎంపికయ్యారు. అలాగే సెల్ఫ్ ఫైనాన్సింగ్ పాలిటెక్నిక్ ఇంజినీరింగ్ విద్యలో రాష్ట్ర స్థాయి టాపర్గా కూడా 99.60 శాతం మార్కులతో పరిసే సిరి కుమారి అవార్డుకు ఎంపికయ్యారు. అదే విధంగా సెల్ఫ్ ఫైనాన్సింగ్ పాలిటెక్నిక్ ఇంజినీరింగ్ విద్యలో రాష్ట్ర స్థాయి రెండో టాపర్గా 99.50 శాతం మార్కులతో మిస్ ఉప్పులూరి లోహిత (23030-జుజ-237) శేషాద్రి రావు మెమోరియల్ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి శ్రీ వి.పద్మారావు మాట్లాడుతూ,"ఈ ప్రతిష్ఠాత్మకమైన వల్లూరుపల్లి వెంకట రామ శేషాద్రి రావు మెమోరియల్ అవార్డుల 18వ వార్షిక ప్రదానోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను అభినందించడం నాకు ఎంతో ఆనందంగా ఉంది. ముందుగా, 2026 సంవత్సరానికి రాష్ట్ర స్థాయిలో పాలిటెక్నిక్ ఇంజినీరింగ్ విద్యలో 99.60 శాతం మార్కులతో టాపర్గా నిలిచిన మిస్ పరిసే సిరి కుమారిని హృదయపూర్వకంగా అభినందించారు. అలాగే సెల్ఫ్ ఫైనాన్సింగ్ పాలిటెక్నిక్ విద్యలో టాపర్గా నిలిచినందుకు కూడా ఆమెకు అభినందనలు. 99.50 శాతం మార్కులతో రెండో టాపర్గా నిలిచిన మిస్ ఉప్పులూరి లోహితకు కూడా శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ విద్యార్థుల విజయానికి వారి తల్లిదండ్రుల ప్రోత్సాహం, అధ్యాపకుల మార్గదర్శకత్వం, కళాశాల యాజమాన్యం అందించిన సహకారం ఎంతో కీలకం. అందుకు తల్లిదండ్రులు, అధ్యాపకులు, ప్రిన్సిపాల్ శ్రీ ఎన్. రాజశేఖర్ మరియు యాజమాన్య సభ్యులను అభినందించారు.

పాలిటెక్నిక్ విద్య అనేది కేవలం ఒక డిప్లొమా సాధించడానికి మాత్రమే కాదు. సాంకేతిక నైపుణ్యాలు, సమస్య పరిష్కార సామర్థ్యం, క్రమశిక్షణ, సృజనాత్మకత, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా పనిచేసే సామర్థ్యం పెంపొందించుకోవడానికి ఇది గొప్ప వేదిక. నేటి ప్రపంచంలో ఉద్యోగ అవకాశాలు పొందడానికి విద్యతో పాటు నైపుణ్యాలు కూడా అత్యంత అవసరం. విద్యార్థులు తమ విజయాన్ని ఇక్కడితో ఆపకుండా ఉన్నత విద్య, పరిశోధన, స్టార్టప్లు, పరిశ్రమలు, ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగాల్లో మరిన్ని అవకాశాలను అందిపుచ్చుకోవాలి. 'స్కిల్, నాలెడ్జ్, డిసిప్లిన్, హార్డ్ వర్క్' అనే నాలుగు అంశాలను జీవితంలో పాటిస్తే తప్పకుండా ఉన్నత శిఖరాలను అధిరోహించగలరు. పాలిటెక్నిక్ లో అందుబాటులో వున్న లైబ్రరీ సౌకర్యాన్ని విద్యార్థులందరూ ఉపయోగించుకోవాలని, ఆంగ్ల బావ వ్యక్తీకరణ నైపుణ్యంతో ప్రపంచంలో ఎక్కడైనా సమర్థవంతంగా జీవించగలమని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.

ఈ అవార్డులు కేవలం ఒక బహుమతి కాదు. ఇవి ఇతర విద్యార్థులకు కూడా ఒక స్ఫూర్తి, ఒక లక్ష్యం, ఒక ప్రేరణ. ఈ అవార్డులను అందుకుంటున్న విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఉత్తమంగా ఎదిగి, తమ కుటుంబానికి, కళాశాలకు, రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని అలాగే ప్రతి విద్యార్థి తనకు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉద్యోగం కోరుకునే వ్యక్తిగా మాత్రమే కాకుండా, భవిష్యత్తులో ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నాను అని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ శ్రీ ఎన్. రాజశేఖర్ మాట్లాడుతూ, గుడ్లవల్లేరు పాలిటెక్నిక్ కు ఏంతో సుపరిచితులైన శ్రీ వి.పద్మారావు ఈ అవార్డ్స్ మహోత్సవానికి విచ్చేయడం ఆనందించతగ్గ విషయమని తెలియజేస్తూ, విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించి ప్రోత్సహించేందుకు శేషాద్రి రావు మెమోరియల్ అవార్డులు ఎంతో స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయని, విద్యార్థులు క్రమశిక్షణ, కృషి, సాంకేతిక పరిజ్ఞానంతో ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాక్షిస్తూ, అవార్డులు సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, అధ్యాపకులను ఆయన అభినందించారు. పాలిటెక్నిక్ యాజమాన్య సభ్యులు సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ శ్రీ వల్లూరుపల్లి సత్యనారాయణరావు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్య అందించడంతో పాటు ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి ప్రోత్సహించడం సంస్థ ప్రధాన లక్ష్యాలలో ఒకటని తెలిపారు. శేషాద్రి రావు మెమోరియల్ అవార్డుల ద్వారా విద్యార్థుల్లో పోటీతత్వం, ఆత్మవిశ్వాసం మరింత పెరుగుతాయని పేర్కొన్నారు. అవార్డు గ్రహీత కుమారి పరిసే సిరి కుమారి మాట్లాడుతూ, రాష్ట్ర స్థాయిలో టాపర్గా నిలిచి శేషాద్రి రావు మెమోరియల్ అవార్డు అందుకోవడం తనకు ఎంతో ఆనందంగా, గర్వంగా ఉందని తెలిపారు. ఈ విజయానికి తల్లిదండ్రులు, ప్రిన్సిపాల్, అధ్యాపకులు అందించిన ప్రోత్సాహం, మార్గదర్శకత్వం నిరంతర శ్రమ ప్రధాన కారణమని అన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నతంగా ఎదిగి సమాజానికి ఉపయోగపడే విధంగా తన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తానని చెప్పారు. రెండో టాపర్ కుమారి ఉప్పులూరి లోహిత మాట్లాడుతూ, రాష్ట్ర స్థాయి అవార్డు సాధించడం తనకు మరింత ప్రేరణనిచ్చిందని, ఈ గుర్తింపు తన భవిష్యత్ విద్యా మరియు వృత్తి జీవితంలో మరింత కష్టపడి పనిచేయడానికి స్ఫూర్తినిస్తుందని తెలిపారు. తమను ప్రోత్సహించిన యాజమాన్యం, ప్రిన్సిపాల్, అధ్యాపకులు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

అనంతరం ముఖ్య అతిధిని శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందించి , పుష్ప గుచ్చము తో అభినందిచారు. ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ యాజమాన్య సభ్యులు సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ శ్రీ వి.సత్యనారాయణ, కో-సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ శ్రీ వి.రామకృష్ణ, ప్రెసిడెంట్ శ్రీ వల్లభనేని సుబ్బారావు, వైస్ ప్రెసిడెంట్ శ్రీ కొడాలి కృష్ణారావు, ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డా. కరుణ కుమార్, యాజమాన్య సభ్యుల సలహాదారు శ్రీ పి.రవీంద్ర బాబు , ఫార్మసి కాలేజ్ ప్రిన్సిపాల్ డా.లక్ష్మణరావు , ఎ.ఎ.ఎన్.ఎమ్ అండ్ వి.వి.ఆర్.ఎస్.ఆర్ ఇంగ్లీష్ మీడియమ్ హై స్కూల్ డైరెక్టర్ శ్రీ ఎన్.ఎస్.ఎన్.మూర్తి , ప్రిన్సిపాల్ శ్రీ కుంజుమన్ , గుడ్లవల్లేరు గ్రామ ప్రముఖులు, ప్రిన్సిపాల్, ఎగ్జిక్యూటివ్ మెంటార్ మరియు పాలిటెక్నిక్ విభాగాదిపతులు, అద్యాపకులు మరియు అద్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు హజరై కార్యక్రమాన్ని జయప్రధం చేశారు.

## అనామలీస్ సందేహాలను నివృత్తి చేసిన ఓటర్లు...

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. ఆగస్టు.13.**



ఓటర్ల జాబితాకు సంబంధించి ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ ఆధ్వర్యంలో ఓటర్ల నుంచి అనామలీస్ సందేహాలను నివృత్తి చేశారు. అనామలీస్కు సంబంధించిన ధృవ పత్రాలను గుడ్లవల్లేరులో ఓటర్ల నుంచి గురువారం అందుకున్నారు. మండల పరిధిలో గుర్తించిన మొత్తం 3,204 అనామలీస్ను ఓటర్ల నుంచి ధృవపత్రాలను అందుకునే కార్యక్రమం మరికొన్ని రోజులు కొనసాగుతుందని చెప్పారు. బుధవారం నుంచి నోటీసులు జారీ చేసి, హియరింగ్ ప్రక్రియను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అనామలీస్కు సంబంధించి సంబంధిత వివరాలను పరిశీలించి, నిబంధనల ప్రకారం పారదర్శకంగా విచారణ ప్రక్రియను పూర్తి చేస్తామన్నారు. గుడ్లవల్లేరు వీఆర్ఓ శాయన ప్రకాష్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## జ్ఞానసాయికి ప్రత్యేక పూజలు



**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం. ఆగస్టు.13.**

మండలంలోని అంగలూరు శ్రీ జ్ఞానసాయి మందిరంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. మందిర ప్రధాన నిర్వాహకులు యలమంచిలి నాగమోహన్, లక్ష్మీకుమారి దంపతుల ఆధ్వర్యంలో గురువారం వేకువజామున స్వామివారికి విశేషాభిషేకాలను వేద పండితులు నిర్వహించారు. భక్తులు అధికసంఖ్యలో విచ్చేసి, స్వామివారిని దర్శించుకుని తీర్థ, ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం దూర ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులను అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో దుగ్గిరాల ఆంజనేయ ప్రసాద్, నాగవల్లి, తిపిర్నేని రాజా తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రామన్న చేస్తున్న అభివృద్ధితో ప్రజలకు మేలు...

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం. ఆగస్టు.13.**



గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధితో ప్రజలకు మేలు చేకూరుతుందని రాష్ర తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ కార్యదర్శి, క్లస్టర్ కన్వీనర్ కొడాలి రామరాజు అన్నారు. ఎమ్మెల్యే రాము ఆదేశాలతో క్లస్టర్ నెంబర్ 10లోని వేమవరం గ్రామంలో బూత్ నెంబర్ 221, 222లలో రెండేళ్ల నమ్మకం/అభివృద్ధి సంక్షేమాన్ని డోర్ టు డోర్ కార్యక్రమంలో ప్రచారం చేపట్టారు. కొండలమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ ఈడే మోహన్, 221 బూత్ కన్వీనర్ కాగిత శ్రీనివాసరావు, 222 బూత్ కన్వీనర్ వంకా గౌరీ శంకర్, గ్రామ పార్టీ అధ్యక్షులు బొల్లా అంకాలు, మండల యువత కార్యదర్శి మన్యం బుజ్జి, మనం వీర నాగేంద్రం, మన్నెం నరసింహారావు, అబ్దుల్ అమీన్, మన్నెం రాంబాబు, నారగాని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
శుక్రవారం ,ఆగస్టు 14,2026

# శ్రీ భీమేశ్వర్ స్వామి వారి ఉండి లెక్కింపులు.

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. ఆగస్టు.13.**

గుడివాడ పట్టణం బంటుమిల్లి రోడ్ లో వేంచేసియున్న శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానం నందు భక్తులచే సమర్పించబడిన కానుకలు మొక్కుబడుల ను ది 13 8 26 అనగా గురువారం ఉదయం 11 గంటలకు శ్రీయుత గుడివాడ



తనిఖీదారు సమక్షంలో మరియు ధర్మకర్తలు పారాయణ భక్తబృందం కార్యనిర్వహణ అధికారి సమక్షంలో తెరిచి లెక్కించగా 4 నెలల 17 రోజులకు గాను రూ 2.59.452/-రూ వచ్చినదని ఆలయ కార్య నిర్వహణ అధికారి కందుల వేణుగోపాలరావు మరియు ధర్మకర్తలు ఒక ప్రకటనలో తెలిపియున్నారు

# మన ప్రభుత్వం చేసిన మంచిని చెప్పండిలి

# కొయ్యూరులో కేడర్ సమావేశంలో టిడిపి పాడేరు ఇంచార్జ్ శ్రీమతి గిడ్డి ఈశ్వరి

**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది ఆగస్టు 13**

అల్లూరి జిల్లా కొయ్యురు పాడేరు నియోజకవర్గ ఇంఛార్జి మాజీ ఎమ్మెల్యే శ్రీమతి గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ -కొమ్మిక నుంచి గంగవరం వరకు నాలుగు కిలోమీటర్ల -నాలుగు కోట్ల 16 లక్షలు. చెల్లాయి నుంచి దద్దుగుల వరకు 5.6 కిలోమీటరు ఐదు కోట్ల 13 లక్షలు. తుమ్మల బంద నుంచి పైడిపనుకుల వరకు కిలోమీటర్ కోటి 41 లక్షలు. కొండసంత నుంచి పోర్లబంద వరకు రెండు కిలోమీటర్లు రెండు కోట్ల రూపాయలు. కొండసంత నుంచి పోర్లు బంద వరకు రెండు కిలోమీటర్ల రోడ్డు రెండు కోట్ల రూపాయలు. వచ్చింత నుంచి ముల్లు మెట్ట వరకు కిలోమీటర్ రోడ్డు కోటి రూపాయలు. పోకల పాలెం నుంచి పోతవరం వరకు రెండు కిలోమీటర్ల రోడ్డు రెండు కోట్ల 70 లక్షలు రూపాయలు తో బీటీ రోడ్లు మంజూరు అయ్యాయని ఆమె అన్నారు

ఇంటింటికి వెళ్లాలని ఈ రెండేళ్ల కాలంలో కూటమి





ప్రభుత్వం చేసిన మంచిని ప్రతి ఇంట్లోనూ చెప్పాలని తెలుగుదేశం పార్టీ పాడేరు నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే లిశ్రీమతి గిడ్డి ఈశ్వరి పేర్కొన్నారు. కొయ్యూరులోని తెలుగుదేశం పార్టీ మండల కేడర్ తో గురువారం ఆమె ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. దీనికి ముందు ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ రెండు కార్యక్రమాలను ఉద్దేశించి క్యాడర్ సమావేశంలో లిఈశ్వరి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నడూ లేని విధంగా గిరిజన ప్రజలకు మేలు చేసిన విషయాన్ని తెలియజేయాలని చెప్పారు. ప్రతి ఇంట్లోనూ సంక్షేమ పథకాలు రూపంలో ఎంత సాయం అందిందో అవగాహన కల్పించాలన్నారు. ప్రతి గ్రామానికి రోడ్లు, మంచినీరు, సిసి రోడ్లు , డ్రైనేజీల నిర్మాణం ద్వారా ఎంత లబ్ధి చేకూరిందో వివరించాలన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయడం ద్వారా స్థానిక ఎన్నికల్లో బలంగా మన అభ్యర్థులు విజయానికి ఉపయోగపడుతుందని తెలిపారు. కాకూరి చంద్రావు. తోట దొరబాబు. గాం రమాదేవి. బోనంగి సత్యవతి. సుమర్ల సాంబశివ. బండారు సా మూర్తి. అది దారకొండ నారాయణమూర్తి కె వరలక్ష్మి. రొంగల శ్రీను. గాలి చిన్నారావు అల్లు బాలరాజు సుంకర బాలకృష్ణ.

# మాచర్లలో నేడు జరుగనున్న 'హర్ ఘర్ తిరంగ్' ర్యాలీ

# ముఖ్య అతిథిగా పాల్గొననున్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**జనసముద్రంన్యూస్, మాచర్ల టౌన్, ఆగష్టు 13 :**

మాచర్ల పట్టణంలో నేడు అనగా శుక్రవారం 'హర్ ఘర్ తిరంగ్' ర్యాలీలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొంటారని గురువారం శాసన సభ్యులు వారి కార్యాలయం ఓ ప్రకటనలో వెల్లడించింది. ఉదయం 10 గంటలకు రింగ్ రోడ్డు నుంచి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ కొనసాగుతుందని, ప్రజలు, యువత, విద్యార్థులు, కూటమి శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరింది.




# డా.ధనుంజయరావుకు పీహెచ్‌డీ పట్టా.

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. ఆగస్టు.13.**

స్టార్టప్‌ల పర్యావరణ వ్యవస్థపై పరిశోధనకు డాక్టరేట్–గుడివాడలోని వీకేఆర్ అండ్ వీఎన్‌బీ ఇంజినీరింగ్ కళాశాలలో శిక్షణ, ఉద్యోగ నియామక అధికారిగా పనిచేస్తున్న డా. ధనుంజయరావు నూనెకు శ్రీకాకుళంలోని డా. బి.ఆర్. అంబేద్కర్ విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్‌డీ పట్టా లభించింది. విశ్వవిద్యాలయం కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగంలో "డైనమిక్స్ ఆఫ్ స్టార్టప్స్ ఎకోసిస్టమ్ ఎ స్టడీ విత్ రిఫరెన్స్ టు ఆంధ్రప్రదేశ్ స్టేట్" అంశంపై ఆయన సమర్పించిన పరిశోధనా ప్రబంధానికి డాక్టరేట్ లభించింది.

ప్రొఫెసర్ జి. తులసీరావు మార్గదర్శకత్వంలో పరిశోధన పూర్తి చేసిన డా. ధనుంజయరావుకు జూలై 23న వైవా–వోస్ నిర్వహించారు. అనంతరం ఆగస్టు 11న విశ్వవిద్యాలయం జారీ చేసిన అధికారిక ప్రకటనలో



ఆయన పీహెచ్‌డీ పట్టాకు అర్హత సాధించినట్లు వెల్లడించింది.

విద్యార్థుల శిక్షణ, ఉద్యోగ నియామకాలు, కెరీర్ అభివృద్ధి కార్యక్రమాల్లో డా. ధనుంజయరావు కీలకంగా పనిచేస్తున్నారని కళాశాల యాజమాన్యం తెలిపింది. ఆయన విద్యా, పరిశోధనా రంగాల్లో సాధించిన విజయంపై హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా కళాశాల కార్యదర్శి వి. కోదండరామయ్య, డైరెక్టర్ బి. కళ్యాణ్‌కుమార్, ప్రిన్సిపాల్ డా. ఎస్.హెచ్.వి. ప్రసాదరావు, విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులుడా.ధనుంజయరావును అభినందించారు.

# గిరిజన ప్రాంత అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

# సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ చొరవతో మన్యానికి భారీగా నిధులు

**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్.తేది ఆగస్టు 13**

అల్లూరి సీతారామరాజు జిల్లా తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి కొయ్యూరు మండలం చీడిపాలెం పంచాయతీలో 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలను కలుసుకుని కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. గిరిజన ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు గిరిజన ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక చొరవ ఉందని గిడ్డి ఈశ్వరి అన్నారు. మారుమూల మన్యంలో మౌలిక వసతులను మెరుగుపరిచి గిరిజన ప్రజలను అభివృద్ధి పథంలో ముందుకు నడిపించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం అత్యధికంగా నిధులు కేటాయిస్తోందని తెలిపారు. స్థానికంగా ఉన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, మంజూరైన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా తన వంతు సహకారం అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

గిరిజన ప్రాంతాల్లో ప్రధాన సమస్యగా ఉన్న



రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఆమె తెలిపారు. కొమ్మిక నుంచి గంగవరం వరకు 4 కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి రూ.4.16 కోట్లు, చల్లాయి నుంచి దదుగుల మీదుగా సరమండ వరకు 5.6 కిలోమీటర్ల రహదారికి రూ.5.13 కోట్లు మంజూరైనట్లు వెల్లడించారు. తుమ్మలబంధ నుంచి పైడిపనుకుల వరకు 1.8 కిలోమీటర్ల రహదారికి రూ.1.41 కోట్లు, కొండసంత నుంచి పొర్లుబంధ వరకు 2.2 కిలోమీటర్ల రహదారికి రూ.2 కోట్లు కేటాయించినట్లు చెప్పారు.

అలాగే బదిచింత నుంచి ముల్లమెట్ట వరకు ఒక కిలోమీటర్ రహదారి నిర్మాణానికి రూ.కోటి, పోకలపాలెం నుంచి పోతవరం వరకు 2.7 కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి రూ.2.70 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. ఈ పనులతో మారుమూల గిరిజన గ్రామాలకు రవాణా సౌకర్యం మెరుగుపడటంతో పాటు విద్య, వైద్యం, వ్యవసాయం, ఉపాధి అవకాశాలకు మరింత చేరువ కలుగుతుందని అన్నారు.చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని గిడ్డి ఈశ్వరి పేర్కొన్నారు. మన్యం అభివృద్ధికి ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకుని ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించడమే లక్ష్యమన్నారు. గిరిజన ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషికి ప్రజలు సహకరించాలని ఆమె కోరారు.

# ముటుకూరు జడ్పీ హైస్కూల్ పదో తరగతి విద్యార్థులకు

# నోట్ బుక్స్ అందజేయనున్న శివారెడ్డి



నవులూరి శివారెడ్డి, అమరావతి పార్టీ మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి.

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, దుర్గి మండలం, ఆగష్టు 13;**

ఈనెల ఆగష్టు15వ తేదీ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గి మండలంలోని ముటుకూరు గ్రామంలోని జడ్పీ హైస్కూల్ లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు అమరావతి పార్టీ మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి, రమణ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు నవులూరి శివారెడ్డి నోట్ బుక్స్ అందజేయనున్నారు.

# ఇంటింటికీ టిడిపి ప్రచారాన్ని వేగవంతం చేయాలి ..!

# ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి..!

**జనసముద్రంన్యూస్, దుర్గి, ఆగష్టు 13 :**

ఇంటింటికి తెలుగుదేశం ప్రచారాన్ని ప్రతి గ్రామంలో వేగవంతం చేయాలని మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కోరారు. గురువారం దుర్గి లోని వ్యవసాయ మార్కెట్ నందు కూటమి పార్టీల శ్రేణులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వంలో అందించిన సంక్షేమం,చేస్తున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత మనందరిపై ఉందని, గడువులోపు ప్రతి ఇంటికి తిరిగి ప్రచారాన్ని ముమ్మరం చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ ఛైర్మన్ లింగ బ్రహ్మయ్య, వైస్ చైర్మన్ మునుగోటి సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు జానకిరామయ్య పార్టీ నాయకులు సింగు నాగేశ్వరావు, గరిణే రమేష్, యాగంటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.





# కూటమి ప్రభుత్వం అందిస్తున్న మంచిని ప్రతి ఇంటికీ ప్రచారం చేయాలి ..!

# ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి .





**జనసముద్రంన్యూస్, రెంటచింతల, ఆగష్టు 13;**

కూటమి ప్రభుత్వ అందిస్తున్న మంచిని ప్రతి ఇంటికి ప్రచారం చేయాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కూటమి పార్టీల శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. గురువారం రెంటచింతల లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఇంటింటికీ తెలుగుదేశం ప్రచార కార్యక్రమంపై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వంలో ప్రజారంజక పాలన అందుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో అన్ని ప్రాంతాల అభివృద్ధి,అన్ని వర్గాలకు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని చెప్పారు. ఈ ప్రభుత్వంలో జరుగుతున్న మంచిని ప్రతి ఇంటికి చేర్చే బాధ్యతను అందరూ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చపారపు అప్పిరెడ్డి, సీనియర్ నాయకులు గొంటు సుమంత్ రెడ్డి, గోగుల వెంకటరామిరెడ్డి, శోంఠిరెడ్డి నర్సిరెడ్డి, మందలపు హనిమిరెడ్డి, ప్రభురాజు, అల్లం బ్రహ్మరెడ్డి, పొట్ల సైదారావు తదితరులు పాల్గొన్నారు.

# ఆండాళ్ అమ్మవారి త్రి నక్షత్రం సందర్భంగా ఊరేగింపు జరుగును.

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం.ఆగస్టు.13.**

గుడివాడ పట్టణం పాటిమీద జగన్నాధపురం లో వేంచేసి ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం యందు ది.14.08.26 శుక్రవారం శ్రీ ఆండాళ్ అమ్మవారి త్రి నక్షత్రం సందర్భంగా ఉదయం 9 గంటల నుంచి రైల్వే స్టేషన్ వద్ద గల శ్రీ చలసాని ఇందిరా రమణారావు గారి స్వగృహం వద్ద నుండి మేళతాళముతో గోవింద నామస్మరణతో గొప్ప ఊరేగింపుగా మహిళా భక్తులచే శ్రావణ మాస పట్టి ( అమ్మవారికి సారే ) తీసుకుని శ్రీ స్వామివారి దేవస్థానానికి విచ్చేసి తదనంతరం శ్రీ ఆండాళ్ అమ్మవారికి వేదమంత్రాల ద్వారా పంచామృత అభిషేక కార్యక్రమం నిర్వహించి సదరు శ్రావణమాస పట్టిని శ్రీ అమ్మవారికి సమర్పించి రథంపై తిరువీధోత్సవం నిర్వహించి తదనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు కార్యక్రమములు అష్టోత్తర శతనామార్చ పూజా నిర్వహించబడునని ఈ కార్యక్రమంలో గుడివాడ



పట్టణ మరియు పరిసర ప్రాంత భక్తులు ప్రజలు అందరు విధిగా పాల్గొనవలసినదిగా ఆలయ కార్యనిర్వాహణాధికారి కందుల వేణుగోపాలరావు మరియు ధర్మకర్తల మండలి చైర్మన్ లింగం శివరామ ప్రసాద్ ఆలయ అర్చక స్వామి వేదాంతం అప్పలాచార్యులు తెలియజేసియున్నారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండల సభ్యులు చందు శ్రీనివాసరావు పి రాజేశ్వరరావు జోగి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకార సాధికారితే కూటమి ప్రభుత్వ ధ్యేయం..!

# యువ నాయకులు గౌతమ్ జూలకంటి..!





**జనసముద్రంన్యూస్, మాచర్ల నియోజకవర్గం, దుర్గి, ఆగష్టు 13 :**

మత్స్యకార సాధికారితే కూటమి ప్రభుత్వ ధ్యేయం అని టిడిపి యువ నాయకులు జూలకంటి గౌతమ్ రెడ్డి ఉద్ఘాటించ్చారు. గురువారం దుర్గి మండల పరిధిలోని బుగ్గవాగు రిజర్వాయర్ వద్ద మత్స్యశాఖ ఆధ్వర్యంలో జరిగిన హర్ ఘర్ తిరంగా ర్యాలీలో ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. స్థానిక మత్స్యకారులతో కలిసి జాతీయ జెండాను చేతబూని తీరంలో పడవల్లో తిరంగ్ ర్యాలీ చేపట్టారు. విజన్ - 2047 లో భాగంగా వికసిత భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యంగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఈ సందర్భంగా గౌతమ్ కోరారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ ఏడి ప్రసాద్, ఎంపీడీఓ ప్రసాదరావు, పంచాయతీ సెక్రటరీ రామకృష్ణ, ఎంపీపీ యోచురి సాయి శంకర్, గోగుల వెంకట్రామిరెడ్డి యాగంటి నరేష్, కందుల విజయ్, మాచర్ల మాధార్, ఏసోబు, మహేష్, మందా రాంబాబు, ముత్తినేని పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram

# దేవాలయాల విలువైన ఆభరణాలకు భద్రత కరువు!

**-సురక్షిత ప్రదేశాల్లో భద్రపరచాలి.**
**-కుందుర్పి ఎస్సై మహేష్ సూచన.**



కుందుర్పి ఆగస్టు 13, జనసముద్రం న్యూస్ :
మండల పరిధిలోని గ్రామాల్లో దేవాలయాల్లో భద్రపరిచిన విలువైన బంగారు, వెండి ఆభరణాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని కుందుర్పి ఎస్సై జి. మహేష్ సూచించారు. విలువైన ఆభరణాలను దేవాలయాల్లో ఉంచకుండా సురక్షిత ప్రదేశాల్లో భద్రపరచాలని తెలిపారు.
దేవాలయాల్లోని ఆభరణాలు, ఇతర విలువైన వస్తువుల భద్రతపై దేవాలయ కమిటీ సభ్యులు, పూజారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఆలయాల వద్ద సీసీ కెమెరాలు పనిచేస్తున్నాయా లేదా పరిశీలించడంతో పాటు రాత్రివేళల్లో భద్రతా చర్యలు పటిష్ఠం చేయాలని సూచించారు.
అనుమానితులపై నిఘా గ్రామాల్లో, దేవాలయాల పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై కోరారు. విలువైన వస్తువుల భద్రత విషయంలో నిర్లక్ష్యం వహించరాదన్నారు. దేవాలయ కమిటీలు, గ్రామస్థులు పోలీసులకు సహకరిస్తే చోరీలను అరికట్టేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.

# కిసాన్ మేళఉత్తమ రైతులకు సన్మానం చేసిన మంత్రి మండిపల్లిలి



గాలివీడు జనసముద్రం న్యూస్ ఆగస్టు 13
మండల కేంద్రంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అధ్యక్షతన అత్యంత ఘనంగా నిర్వహించిన కిసాన్ మేళ 2026 కార్యక్రమానికి లక్కిరెడ్డిపల్లి మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ డాక్టర్ ఎస్.ఎండి. షఫీ నాయక్ పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో వ్యవసాయ రంగంలో నూతన సాంకేతికతలు, ప్రకృతి వ్యవసాయ విధానాల ప్రాముఖ్యతపై రైతులకు అవగాహన కల్పించారు. రసాయన ఎరువులకు స్వస్తి పలికి, ప్రకృతి వ్యవసాయం ద్వారా అధిక దిగుబడులు సాధిస్తూ తోటి రైతులకు ఆదర్శంగా నిలుస్తున్న ఉత్తమ రైతులను ఘనంగా సన్మానించారు.
ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.. ప్రభుత్వ సహకారంతో రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించి ఆర్థికంగా బలపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# నవులూరి చెన్నారెడ్డి హత్య కేసులో కీలక పురోగతి



జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, ఆగష్టు 13;
మాచర్ల నియోజకవర్గం లోని రెంటచింతల మండలం రెంటాల గ్రామంకు చెందిన వైసీపీ యువజన విభాగం జాయింట్ సెక్రటరీ నవులూరి చెన్నారెడ్డి హత్య కేసులో కీలక పురోగతి లభించింది. హత్య అనంతరం హైదరాబాద్ మీదుగా గోవాకు పారిపోయినట్లు గుర్తించిన నిందితుల కోసం పల్నాడు పోలీసులు ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించారు. ప్రధాన అనుమానితుడు అశోక్ రెడ్డి సహా మరో ముగ్గురిని గోవాలో అదుపులోకి తీసుకుని ఆంధ్రప్రదేశ్‌కు తరలించినట్లు సమాచారం. గ్రామ స్థాయి ఆధిపత్య పోరు, వ్యక్తిగత విభేదాలు లేదా ఇతర కారణాలు హత్యకు దారితీశాయా అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. చెన్నారెడ్డి ని కారుతో ఢీకొట్టి, కళ్లలో కారం చల్లి అనంతరం హత్య చేసినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది..

# హెడ్డింగ్; కమ్యూనిటీ పోలీస్ లో భాగంగా బిర్యాని సెంటర్ను ప్రారంభోత్సవం చేసిన సి ఐ యాదగిరి...



టి నరసాపురం ఆగస్ట్ 13 (విశ్వ విజేత విలేఖరి)
అన్ని వేళలా ప్రజలకు అందుబాటులో ఉండటమే పోలీసుల బాధ్యత అని జీలుగుమిల్లి సి ఐ యాదగిరి అన్నారు.కమ్యూనిటీ పోలీస్ లో భాగంగా టి నరసాపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన హైదరాబాద్ బిర్యాని సెంటర్ను ఎస్ ఐ జయబాబు ఆధ్వర్యంలో గురువారం ఆయన ప్రారంభోత్సవం చేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాయితీగా ప్రజలు చేసే ప్రతి వ్యాపారాలకు తాము అండగా ఉంటామని తెలిపారు.
బిర్యాని సెంటర్ యాజమాన్యానికి పలు సూచనలు అందచేశారు . సి సి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని,ముఖ్యంగా ప్రయాణికులకు ,ట్రాపిక్ కు ఎటువంటి అంతరాయం లేకుండా వ్యాపారాభివృద్ధి చెందాలని ఆశీర్వదించారు.




# విద్యార్థిని లకు గుక్కెడు నీరు ఇవ్వలేని కూట మి ప్రభుత్వం.

**- డిప్యూటీ ఎంపిడివో చక్రవర్తికి వినతపత్రం అందజేస్తున్న వైసిపీ నాయకులు.**
**- మండల పరిషత్ నిధులతో ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేయాలని వైసిపీ నేతల డిమాండ్.**



జన సముద్రం న్యూస్ ఆగస్టు 13,పుల్లల చెరువు .
మండల కేంద్రమైన పుల్లల చెరువు లోని కస్తూరిబా గాంది బాలికల విద్యాలయం (కేజీబివి )లో నెలకొన్న తీవ్ర నీటి సమస్య పై వైసిపీ నాయకులు స్పందించారు. గత నాలుగు రోజులు గా విద్యార్థినులు నీటీ కొసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పటికి సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం దారుణమని వైసిపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలలో చదువుతున్న బాలికలకు కనీసం తాగు నీరు, నిత్యావ సరా లకు అవసరమైన తాగునీరు కూడా అందుబాటులో లేకపోవడంతో విద్యార్థినులు ఖాళీ బకెట్లతో రోడ్డెక్కాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు అన్నారు. ఈ నేపథ్యంలో వైసిపీ నాయకులు పుల్లల చెరువు మండల పరిషత్ కార్యాలయంలో డిప్యూటీ ఎంపిడివో చక్రవర్తికి వినతి పత్రం అందజేశారు. కేజీబివి లో నెలకొన్న నీటీ సమస్యను తక్షణమే పరిష్కరించాలని, శాశ్వత పరిష్కారం లభించే వరకు మండల పరిషత్ నిధులతో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసి విద్యార్థినుల ఇబ్బందులను తొలగించాలని వారు కోరారు. ఈ సందర్భంగా వైసిపీ నాయకులు మాట్లాడుతూ, కేజీబివి లో వందలాదిమంది విద్యనభ్య శిస్తున్నారని వారికి కనీస వసతులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు. నాలుగు రోజులుగా నీటీ సమస్య కొనసాగుతున్నా అధికారులు స్పందించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యనికి నిదర్శనమని విమర్శించారు. మండల పరిషత్ నిధులను కూటమి నాయకులు తమ స్వప్రయోజనాలకు ఉపయోగించకుండా విద్యార్థిని ల కోసం ఖర్చుచేయాలని అన్నారు. కేజీబివి బాలికలకు వెంటనే ట్యాంకర్ల ద్వారా నీరు అందించాలని వారు డిమాండ్ చేశారు. విద్యార్థినిలు ఖాళీ బిందెలతో రోడ్డుపైకి వచ్చే పరిస్థితి రావడం ప్రభుత్వ పాలన లోని వైఫల్యానికి అద్దంపడుతోందని వారు అన్నారు. బాలికల విద్య సంక్షేమం గురించి గొప్పలు చెప్పుకొనే కూటమి ప్రభుత్వం, ఒక పాఠశాలకు కనీసం నీటీ సౌకర్యం కల్పించలేకపోవడం ఏమిటని వారు ప్రశ్నించారు. ఇదేనా కూట మి ప్రభుత్వం విద్యార్థినిలపై చూపు తున్న ప్రేమ అంటూ తీవ్రస్థాయిలో విమర్శించారు. విద్యార్థినుల సమస్యను రాజకీయ కోణం లో కాకుండా మానవతాదృక్పదంతో చూడాలని సూచించారు. తక్షణమే ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసి బాలికలకు ఇబ్బంది లేకుండా చూడాలని భవిష్యత్తులో నీటీ సమస్య పునరావృతంకాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని వారు డిమాండ్ చేశారు. కేజీబివి విద్యార్థినుల నీటీ సమస్య పై అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోకపోతే ఆందోళనను ఉధృతం చేస్తామని వైసిపీ నాయకులు హెచ్చ రించారు. ఈరోజు కార్యక్రమంలో వైసిపీ మండల కన్వీనర్ దోమకాల. వెంకటేశ్వర్లు వైసిపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగంగుంట్ల. రాములు, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కోర్లకుంట. జానకి రఘు, మండల యూత్ అధ్యక్షులు కంచర్ల. దినేష్, వైసిపీ నాయకులు కంచర్ల. ఏడుకొండలు, నక్కా. గంగరాజు పాల్గొన్నారు.

# లక్కిరెడ్డిపల్లి మానవత నూతన కార్యవర్గం ఎన్నిక

**- నూతన అధ్యక్షుడు చిన్మయానంద (లల్లు యాదవ్)**
**- ముఖ్యఅతిథిగా ఎంపీపీ సుదర్శన్ రెడ్డి**







లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఆగష్టు 13
లక్కిరెడ్డిపల్లి మానవతా స్వచ్ఛంద సంస్థ నూతన కార్యవర్గాన్ని స్థానిక నలంద హై స్కూల్ నందు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు
ముఖ్యఅతిథిగా అన్నమయ్య జిల్లా ఎంపీపీ ల సంఘం అధ్యక్షుడు మద్దిలేవుల సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ నిరుపేదలను గుర్తించి వారికి చేయూతను అన్ని విధాలా అందించడమే మానవతా ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు లక్కిరెడ్డి పల్లె మండలం మొత్తం బాడీ ప్రిజర్లు గాని, నిరుపేద విద్యార్థులకు ఫీజు కట్టడం గాని, మానవతా సంస్థ తరపున సభ్యులు అన్ని విధాల సహకరిస్తున్నారని ప్రజల చేత మన్నలలను సంస్థ పొందుతుందని ఆయన తెలియజేశారు నూతనంగా ఎన్నికైనటువంటి కార్యవర్గానికి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశాడు గత సంవత్సరం టీం లాగా ఈ సంవత్సరం ఎన్నికైన టీం ఇంకా మెరుగ్గా పనిచేయాలని ఆయన సూచించాడు గత సంవత్సర కార్యవర్గాన్ని అభినందించాడు హాజరైన జిల్లా కమిటీ సభ్యులు మాట్లాడుతూ రామచంద్రారెడ్డి స్థాపించిన ఈ మానవతా సంస్థ అతి తక్కువ మందితో ప్రారంభమై ఇప్పుడు షాకోప శాఖలుగా మారి రాష్ట్రం మొత్తం అన్ని జిల్లాలలో అన్ని మండలాలలో అన్ని ఊర్లలో మానవతా సేవలు కొనసాగుతున్నాయని గత సంవత్సరం లక్కిరెడ్డిపల్లి మానవతా కార్యవర్గం చాలా బాగా పనిచేశారని సభ్యత్వాలు బాగా చేయించారని తెలియజేశారు ఈ సంవత్సరం ఎన్నికైనటువంటి కార్యవర్గం మొత్తానికి శుభాకాంక్షలు తెలియజేశారు మానవతా నూతన కమిటీ అధ్యక్షుడు చిన్మయానంద ( లల్లు యాదవ్ ) కార్యదర్శి సయ్యద్ ముక్తార్ అహ్మద్ కోశాధికారి జి సి మనోహర్ రెడ్డి ఉపాధ్యక్షుడు ఎం రవీంద్రారెడ్డి సంయుక్త కార్యదర్శి వై విశ్వనాథ్ ఈసీ అవేర్నెస్ చంద్ర (విశాలాంధ్ర రిపోర్టర్ ) ఈసీ ఎడ్యుకేషన్ స్వామి కొండ ఈసీ హెల్త్ డాక్టర్ రెడ్డయ్య పిసి ఎమర్జెన్సీ వి గంగయ్య ఆత్మీయ సహకార చైర్మన్ కే పకీరయ్య ఆత్మీయ సహకార కో చైర్మన్ పి రవిశంకర్ లను ఎన్నుకున్నారు తదనంతరం పూర్వ కమిటీకి వీడ్కోలు చెబుతూ పూలదండలు వేసి శాలువాలు కప్పి మానవతా మెమెంటోళ్ళతో సత్కరించారు అలాగే నూతన కమిటీని కూడా దుశ్యాలువాలు కప్పి మానవతాం మెంటోలు స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి మానవతా చైర్మన్ నలంద హై స్కూల్ కరస్పాండెంట్ ఏఎన్ బాలసుబ్రమణ్యం మాజీ ఎంపీపీ మాజీ మానవతా అధ్యక్షుడు ఉమాపతి రెడ్డి కో చైర్మన్ శివశంకర్ రెడ్డి జిల్లా సెక్రెటరీ ప్రసాద్ యాదవ్ ప్రతిభ కాలేజీ కరస్పాండెంట్ శివ గంగిరెడ్డి నరసింహారెడ్డి మానవతా సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నగదు బహుమతి, నూతన యూనిఫామ్, నోట్ పుస్తకాలు, పెన్నులు

**- దాతలు,ముక్కా,వరలక్ష్మి రెడ్డి,**
**- పాణ్యం.సుబ్రమణ్య స్వామి,**
**- రొంపిచర్ల.సుబ్బ నరసయ్య,**
**- అడ్వకేట్ అలసాని. శ్రీనివాసులు**






రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ ఆగస్టు 13
రైల్వే కోడూరు నియోజకవర్గ న్యూస్ ఇంచార్జ్ . ఆంధ్ర ప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం పెద్ద ఊరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె 02 హెచ్ డబ్ల్యు హరిజనవాడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఆగస్టు 15 న స్వతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాలలో జెండా ఎగురవేసిన అనంతరం పాఠశాలలోని పేద విద్యార్థులకు కాబోయే టిడిపి గవర్నర్ కోట ఎమ్మెల్సీ ముక్కా వరలక్ష్మి రెడ్డి పదివేల రూపాయలు అందించి ప్రభుత్వం అందించిన యూనిఫామ్ బట్టల స్టిచ్చింగ్ చార్జి చెల్లించి 18 జతల యూనిఫామ్ విద్యార్థులకు అందజేయుటకు దాతలుగా నిలిచారు తల్లికి వందనం అందని పేద విద్యార్థులకు ఒక్కొక్కరికి 500 రూపాయలు చొప్పున నగదు బహుమతిని రెండవ నెల చైర్మన్ సుబ్రహ్మణ్యం స్వామి అందించుటకు దాతలుగా నిలుస్తున్నారు ప్రతినెల పేద విద్యార్థులకు కొన్ని కారణాలవల్ల తల్లికి వందనం అందని పేద విద్యార్థులకు ప్రతినెల ఒక్కొక్కరికి 500 రూపాయలు నగదు బహుమతిని అందిస్తున్నారు విద్యార్థులు ఉత్సాహముతో సంతోషముతో ఇష్టముతో పాఠశాలకు ప్రతిరోజు హాజరవుటకు తల్లికి వందనం అందని విద్యార్థులందరికీ ఒక్కొక్కరికి 500 నోటు స్వాతంత్ర దినోత్సవం రోజున అందిస్తున్నారు ఇలాగే ప్రతి నెల 15వ తారీఖున పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయుల చేతుల మీదుగా అందించబోతారని గత నెలలో జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం ప్రాంగణంలో అందించారని తెలిపారుపాఠశాలలోని విద్యార్థులు అందరికీ ఎన్ జి ఓ జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం తరపున ప్రభుత్వ ఉద్యోగులు రొంపిచర్ల సుబ్బ నరసయ్య విద్యార్థుల అందరికీ నోట్ పుస్తకాలు అందించుటకు దాతలుగా నోటు పుస్తకాలను జీవనజ్యోతి ఆనంద నిలయం నందు అప్పచెప్పారు అడ్వకేట్ అలసాని శ్రీనివాసులు విద్యార్థులు అందరికీ పెన్నులు దాతలుగా ఎన్జీవో జీవనజ్యోతి ఆనంద నిలయం చైర్మన్ వారికి పెన్నులను అందించి అప్పజెప్పారు
టిడిపి రాష్ట్ర మహిళా నాయకురాలు కాబోయే గవర్నర్ కోట ఎమ్మెల్సీ ముక్కా వరలక్ష్మి రెడ్డి 18 జతల యూనిఫామ్ పేద విద్యార్థులకు స్టిచ్చింగ్ చార్జి అందించి జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం ఎన్జీవో ద్వారా పాఠశాలలో విద్యార్థులకు అందించుటకు చైర్మన్ సుబ్రహ్మణ్యం స్వామి వారికి అప్ప చెప్పారు పాఠశాలలో విద్యార్థుల నమోదుకు అహర్నిశలు కృషి చేస్తూ పాఠశాల విద్యార్థుల శాతం పెరుగుదలకు ఎంతో కాలంగా 2004 సంవత్సరం ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తూ 2011 నుండి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూ జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం స్థాపించి ఎంతోమంది పేద విద్యార్థులకు అండగా నిలుస్తున్న చైర్మన్ సుబ్రహ్మణ్యం స్వామి ఆహ్వానం మేరకు మహిళా శక్తి ఆర్గనైజేషన్ చైర్మన్ అరుణ రెడ్డి ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నారు అని ప్రభుత్వ పాఠశాల ప్రధాన డోనర్, ఎన్జీవో జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం చైర్మన్ మరియు ప్రభుత్వ పాఠశాల వైస్ చైర్మన్ మరియు జె డి యు ఎస్ జాతీయ అధ్యక్షులు ఏపీ పిటిడి డిఈఏ రాష్ట్ర అధ్యక్షులు పాణ్యం సుబ్రమణ్య స్వామి ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల అందరికీ, జెండా వందనం తిలకించుటకు వచ్చిన వారందరికీ లడ్డూలు, కారాలు పొట్లాలు, ఎన్జీవో జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం ద్వారా ప్రత్యేకంగా అందిస్తారని జీవనజ్యోతి ఆనంద నిలయం వర్కింగ్ మేనేజర్ రఘురామయ్య ఒక ప్రకటనలో తెలిపారు




Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram